ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

13-2-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 12 పేజీలు: 10+4 వెల: 6.50



ఇంగ్లండ్‌తో వన్డేసిరీస్‌లో టీమిండియా క్లీన్‌స్వీప్

2లో



## ఎన్నికల్లో 'ఉచితాలు' అనుచితం: సుప్రీం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు వీటిని ప్రకటించే పద్ధతి మంచిది కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. ఉచిత పథకాలు మంచివికావు. దురదృష్టవశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా? ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైంది కాదు అని జస్టిస్ బిఆర్ గవై, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్ర >>2



## అవినీతిమయ దేశాల్లో భారత్ 96వ స్థానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ప్రపంచంలోనే అత్యంత అవినీతి ఉన్న దేశాల జాబితాను కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్ పేరిట ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదలచేసింది. మొత్తం 180 దేశాలకు సంబంధించిన అవినీతిసూచీలో భారత్ 96వ స్థానంలో నిలిచింది. ఈ సూచీలో 100 స్కోరు సాధించిందంటే అవినీతి రహితమైన దేశంగా పరిగణిస్తారు. వీటిలో డెన్మార్క్ మొదటిస్థానంలో 90 పాయింట్లతో నిలిచింది. డెన్మార్క్ తర్వాత 88 పాయింట్లతో ఫిన్లాండ్ రెండోస్థానంలోను, 84 పాయింట్లతో సింగపూర్ మూడోస్థానంలోను, 83 పాయింట్లతోన్యూజిలాండ్ నాలుగోస్థానంలోను 81 పాయింట్లతో లక్సెంబర్గ్ ఐదోస్థానంలోను నిలిచాయి. కాగా ఈ జాబితాలో భారత్ 38 పాయింట్లతో 96వ స్థానంలోనిలిచింది. గతంతోపోలిస్తే భారత్ మరోమూడుస్థానాలు పడిపోయింది. 2023లో 39 పాయింట్లతో 93వ స్థానంలో ఉన్న భారత్ ఈసారి మరింత దిగజారింది. 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో >>2



బుధవారం అగస్త్య మహర్షి ఆలయంలో డిప్యూటీ సిఎం పవన్ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### మొక్కులు తీర్చడానికే

# ఆలయ సందర్శనం

**కేరళ చొట్టనిక్కరలోని అగస్త్య మహర్షి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సిఎం పవన్**

**మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి ఆలయాలను కూడా సందర్శించనున్న పవన్**

**ఆయన వెంట కుమారుడు అకిరా నందన్, టిటిడి సభ్యుడు ఆనంద్ సాయి**

**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి పవన్ కల్యాణ్ వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దక్షిణ భారతదేశ ఆలయాల పర్యటనకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. బుధవారం ఉదయం కేరళ రాష్ట్రంలోని కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా చొట్టనిక్కరలోని అగస్త్య మహర్షి ఆలయానికి చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ పాటు ఆయన తనయుడుఅకిరా నందన్, టిటిడి బోర్డు సభ్యుడుఆనంద్ సాయి ఉన్నారు. అగస్త్య ఆలయం ట్రస్ట్ బోర్డు >>2

# సంపద సృష్టించే కొత్త బడ్జెట్

**'సూపర్ సిక్స్'కు తగినట్లుగా ప్రత్యేక తరహాలో బడ్జెట్ రూపకల్పన**

**కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా కేటాయింపులు**

**సంక్షేమం, అభివృద్ధి మధ్య సమన్వయంతో పద్దులు: సిఎం చంద్రబాబు**

**ఆర్థిక మంత్రి పయ్యావుల, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష**



బుధవారం బడ్జెట్ రూపకల్పనపై సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ, సంపద సృష్టికి అవకాశం కల్పించే రీతిలో ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన సూపర్ సిక్స్ కార్యక్రమాలు ఈ ఏడాదే అమలు చేద్దామన్నారు. ఈ విషయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుందామన్నారు. ఎపి అసెంబ్లీ సమావేశాల్లో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

ఈనెల 28వ తేదీన శాసనసభలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెడతారు. బడ్జెట్‌పై ఆర్థిక శాఖలో సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో నిర్వహించిన సమీక్షలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు. బడ్జెట్ రూపకల్పనపై సిఎం చంద్రబాబుతో మంత్రి పయ్యావుల, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. బడ్జెట్ రూపకల్పన చేపడుతోన్న విధానాన్ని సిఎం చంద్రబాబుకు మంత్రి పయ్యావుల వివరించారు. ఇప్పటికే వివిధ శాఖల మంత్రులతో ప్రీబడ్జెటరీ సమావేశాలు నిర్వహిస్తోన్నామని మంత్రి కేశవ్ తెలిపారు. ఇరిగేషన్, ఎక్సైజ్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో ప్రీబడ్జెటరీ సమావేశాలు ముగిసినట్టు సిఎంకు చెప్పిన ఆర్థిక మంత్రి. కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా పథకాలకు బడ్జెట్ కేటాయింపులు జరిపేలా కసరత్తు చేస్తోన్నట్టు వివరించిన పయ్యావుల. ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలకు బడ్జెట్ కేటాయింపుల్లో లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోన్నట్టు సమావేశంలో పయ్యావుల వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక పూర్తి స్థాయిలో ప్రవేశపెడుతోన్న తొలి బడ్జెట్ కావడంతో కూటమి ఇమేజ్ పెంచేలా బడ్జెట్ రూపకల్పన చేస్తోన్నట్లు ఎపి ఆర్థిక శాఖ అధికారులు సిఎంకు వివరించారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించి >>2

# నదుల అనుసంధానమే లక్ష్యం

**ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలన్నీ నెరవేరుస్తున్నాం**

**5 స్కిల్‌సెంటర్ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం**

**మహిళలకు వర్క్‌ఫ్రం హోం విధానం ప్రారంభించేందుకు చర్యలు: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆర్థికేతర హామీలు అన్నింటిని త్వరితగతిన పూర్తిచేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. పోలవరం నుంచి బనకచర్ల నదుల అనుసంధానం తమ ప్రభుత్వం యొక్క తొలి ప్రాధాన్యత అని అన్నారు పోలవరం నుంచి బనకచర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండన్నారు. నాలుగు నెలల్లో ఈ ప్రాజెక్టు ప్రారంభించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెంటనే ఆమోదం తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. హంద్రీనీవ, వెలుగొండతో పాటు అన్ని ప్రాజెక్టు మెయింటెనెన్స్ చెక్ చేసుకోవాలని వచ్చే ఏడాదికి రిజర్వాయర్లు అన్ని నింపాలని దానికై ఇప్పటి నుంచి ప్లాన్ చేయాలి అన్నారు. వచ్చే ఏడాది నాటికి మొత్తం రిజర్వాయర్లు వంద శాతం నీళ్లు నింపాలి అన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్షలను నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వివరాలను సమాచార. పౌర సంబంధాల శాఖ వెల్లడించి. ఆయా శాఖల్లో నిర్దేశిత పనుల నిర్వహణకు నిధులు లేవని పనులు ఆపవద్దని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఉగాది రోజున పీ4 విధానాన్ని ప్రారంభిస్తామని సిఎం తెలిపారు. జగన్ పాలనా విధ్వంసంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం రూ.22,507 కోట్ల రూపాయల పాత బకాయిలను చెల్లించిందని వివరించారు. క్రమశిక్షణతో బకాయిలు తీర్చేలా ఆర్థికశాఖ పని చేయడాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఇన్ని ఇబ్బందుల్లోనూ ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని చంద్రబాబు చెప్పారు. ఆరోగ్య సూచీలో ఎపి దేశంలో ఏ స్థానంలో ఉందో చూడాలి. అల్టిమేట్‌గా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత మనది. డిజిటల్ హెల్త్ కార్డులను వాట్సాప్‌లో లింక్ చేయాలి. మెడికల్ కాలేజీలు టైం బౌండ్ పెట్టుకొని పూర్తి చేయాలి. మెడికల్ ఇన్సురెన్స్‌ను వీలైనంత త్వరగా చేపట్టాల్సి ఉంది. టాటా మోడల్ చిత్తూరులో విజయవంతం అయితే బిల్ గేట్స్ కూడా మనతో కలిసి పని చేసేందుకు ముందకు వస్తామన్నారు. ప్రజలు అనారోగ్య బారిన పడి చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడటానికి వీల్లేదు. ప్రభుత్వ అసుపత్రులు సైతం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.

గ్రామ స్థాయిలో సైతం గర్భిణీలకు ఇబ్బందులు రాకుండా టెలీ కన్సల్టేషన్ ఏర్పాటు చేశాం. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా 11.45 లక్షల మంది చికిత్స పొందారు. అన్ని ఆసుపత్రుల్లో ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డ్ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నాం. నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా కేంద్రం రూ.1,416.94 కోట్లు రాష్ట్రానికి రానున్నాయి. 5 స్కిల్ సెంటర్లు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. 9 క్యాన్సర్ కేర్ ఆసుపత్రులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. మెడిసిటీ ద్వారా మెడికల్ టూరిజానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకు 200 ఎకరాలు కావాల్సి ఉంది.

పీఎంజేవైలో భాగంగా కేంద్రం నుంచి రూ.520 కోట్లు రావాల్సి ఉంది. ప్రతి కుటుంబానికి 25 లక్షలు భీమా ఇవ్వాలని ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది. ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వనున్నాం. గుండెకు భరోసా పేరుతో గుండె జబ్బులు ఉన్న వారిని ఆదుకుంటున్నాం. గ్రామాల్లో రహదారుల మరమ్మతులు, నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు >>2

### ఆ మహిళ కుటుంబానికి

## రూ. 9 కోట్లు పరిహారం

**సుప్రీం సంచలన తీర్పు**

**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 జూన్ 13న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మృతి చెందిన ఓ మహిళ కుటుంబానికి మొత్తం రూ.9,64,52,220 పరిహారాన్ని ఆ మహిళ కుటుంబానికి ఎపిఎస్ఆర్టీసీ చెల్లించాలని సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. లక్ష్మి నాగళ్ల అనే మహిళ అప్పట్లో తన ఇద్దరు కూతుళ్లతో కారులో అన్నవరం నుంచి బయలుదేరి రాజమహేంద్రవరానికి వెళ్తున్న సమయంలో వారిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో లక్ష్మి ప్రాణాలు కోల్పోగా ఆమె భర్త శ్యాంప్రసాద్ కేసు వేశారు. తన భార్య అమెరికాలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో మాస్టర్స్ చేశారని, అంతేగాక, యూఎస్ శాశ్వత నివాసిగా ఉన్నారని చెప్పారు. ఆమె అమెరికాలో నెలకు తన భార్య మృతికి కారణమైన ఆర్టీసీ నుంచి రూ.9 కోట్ల పరిహారం ఇప్పించాలని చెప్పారు. సికింద్రాబాద్ మోటార్ యాక్సిడెంట్స్ ట్రైబ్యునల్లో మొదట విచారణ జరిగింది. ఆ ట్రైబ్యునల్ వాదనలు విన్న తర్వాత లక్ష్మి కుటుంబానికి రూ.8.05 కోట్ల పరిహారం చెల్లించాలని ఆర్టీసీని ఆదేశించింది. 2014లో ట్రైబ్యునల్ ఆదేశాలు రాగా, ఈ తీర్పును ఆర్టీసీ సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. దీంతో తెలంగాణ హైకోర్టు విచారణజరిపి రూ.5.75 కోట్లు చెల్లించాలని తీర్పునుఇచ్చింది. తెలంగాణ >>2

## బర్డ్‌ఫ్లూతో 5 లక్షల కోళ్లు మృతి

**పరిస్థితి అదుపులోకి వచ్చేదాకా కోళ్ల రవాణాపై నిషేధం: మంచి అచ్చెన్నాయుడు**



**విజయవాడ,ఫిబ్రవరి12.,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్థక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఏపీలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో బుధవారం సీఎం చంద్రబాబు అత్యావసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ వివరాలను మీడియాకు అచ్చెన్ననాయుడు తెలిపారు. రాష్ట్రంలో చనిపోయిన కోళ్లను.. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపగా.. అవి బర్డ్ ఫ్లూ వల్లే చనిపోయినట్లు నివేదికలో స్పష్టమైందని చెప్పారు. ఈ వ్యాధి వల్ల ఏలూరు జిల్లా బాదంపూడిలో 2 లక్షల కోళ్లు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెంలో 7 వేల కోళ్లు చనిపోయినట్టు సమాచారం ఉందన్నారు. బుధవారం రాత్రి మంత్రి అచ్చెన్నాయుడు మీడియా మాట్లాడుతూ. పౌల్ట్రీలలో ఉన్న గుడ్లను కూడా పూడ్చి వేయించామని చెప్పారు. ఈ బర్డ్ ఫ్లూ కారణంగా దాదాపు 5 లక్షల కోళ్లు చనిపోయినట్లు సమాచారం ఉందని.. కానీ 40 లక్షల కోళ్లు చనిపోయినట్లు ప్రచారం అయితే జరుగుతోందన్నారు. స్వల్ప ఉష్ణోగ్రతలో ఇలాంటి పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ బర్డ్ ఫ్లూ ప్రబలిన ప్రాంతాల్లో 10 కిలోమీటర్ల పరిధిలోని షాపులను మూసి వేశామన్నారు. ఇక బర్డ్ ఫ్లూ వల్ల ఆందోళన చెందాల్సిన పని లేదని స్పష్టం చేశారు. ఉష్ణోగ్రతలు ఎంత వేగంగా పెరిగితే అంతే వేగంగా ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. పౌల్ట్రీలలో శానిటేషన్ సరిగ్గా లేకపోవడం వల్ల ఈ వ్యాధి వచ్చిందన్నారు. రాష్ట్రంలో 10 కోట్లకు పైగా కోళ్లు ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. >>2

## తొక్కిసలాటపై సిబిఐ విచారణకు హైకోర్టు 'నో'

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి టికెట్ల జారీకి ముందు జరిగిన తొక్కిసలాట ఘటనపై సిబిఐ విచారణకు ఆదేశించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఎపి హైకోర్టు బుధవారం కొట్టివేసింది. ఈ సంఘటనపై ఇప్పటికే ఎపి ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించిందని కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది తెలియజేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంతో.. వేరే విచారణ అవసరం లేదని హైకోర్టు బుధవారం స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో సిబిఐ విచారణ జరపాలంటూ దాఖలైన పిల్‌ను కొట్టివేసింది. ఇక ఇదే అంశంపై ఈ రోజు మరో పిల్ దాఖలు చేసింది. దీనిని సైతం హైకోర్టు కొట్టివేసింది. టికెట్ల కోసం జరిగిన తొక్కిసలాటపై సిబిఐ విచారణ జరపాలంటూ.. కర్నూలుకు చెందిన ప్రభాకర్ రెడ్డి ఎపి హైకోర్టులో గతంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. 2025, జనవరి 10వ తేదీ ముక్కోటి ఏకాదశి. ఈ నేపథ్యంలో తిరుమలలో 10 రోజుల పాటు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కల్పించాలని టిటిడి నిర్ణయించింది. ఆ క్రమంలో జనవరి 9వ తేదీ తెల్లవారుజాము నుంచి టోకెన్లు జారీ చేయనున్నట్లు టిటిడి ప్రకటించింది.

అందుకోసం తిరుపతిలోని ఎనిమిది ప్రాంతాల్లో 94 టోకెన్ జారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందుకోసం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో సహా భారీగా తిరుపతికి వచ్చి చేరుకున్నారు. అయితే బైరాగి పట్టెడ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో సిబ్బంది ఒకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో అతడిని ఆస్పత్రికి తరలించేందుకు క్యూ లైన్ గేట్‌ను తెరిచారు. దాంతో టోకెన్లు జారీచేసేందుకు క్యూలైన్లు తెరిచారని భావించిన భక్తులు ఒక్కసారిగా >>2

# ఆదాయవనరుగా సముద్రతీరం



**ముఖ్య ఓడరేవుల సమీపంలో అదనపు పోర్ట్ టర్మినళ్లు**

**కొత్త పోర్ట్ నగరాలకు రూపకల్పన**

**పారిశ్రామిక క్లస్టర్‌ల అభివృద్ధికి ప్రణాళికలు**

**రూ. 5,155 కోట్ల వ్యయంతో మచిలీపట్నం పోర్టు అభివృద్ధి**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** అప్పుల కుప్పగా మారిన ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ఇందుకు అనువైన మార్గాలను కూడా అన్వేషిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఈ రాష్ట్రాన్ని పాలించిన నాయకులకు రాని ఆలోచన ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వచ్చింది. రాష్ట్రంలో సుమారు 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్రతీరాన్ని వినియోగించుకొని తద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పోర్టులను అభివృద్ధి చేసి తద్వారా ఆదాయాన్ని రాబట్టుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనికి సంబంధించిన >>2



బుధవారం గుంటూరులో కిమ్స్ శిఖర ఆసుపత్రిని ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

## గుంటూరులో కిమ్స్ శిఖర హాస్పిటల్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** గుంటూరు మంగళగిరి రోడ్డులోని కిమ్స్ శిఖర హాస్పటల్‌ను బుధవారం సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) ఆస్పత్రి ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో 5వేల పడకలతో సేవలందిస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 2000 ఏడాదిలో ఈ ఆస్పత్రిని తానే ప్రారంభించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తుందన్నారు.రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు.హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి.భాస్కరరావు తయారవుతారని ఆయన స్పష్టంచేశారు.క్రమశిక్షణతోనే ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు.సంస్థ బాగుండాలంటే అందులో పనిచేసే వాళ్లు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు.1995లో తాను ఐటీ గురించి చెప్పానన్నారు. ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతీయులు అద్భుతాలు సృష్టించనున్నారని సిఎం తెలిపారు. జెనెటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు.అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్‌భవలో భాగస్వాములమవుతామన్నారు.నేచురల్ ఫుడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తున్నామని చెప్పారు.దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3ఏపిలో చేయబోతున్నామన్నారు.ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు.ఇక వాట్సప్‌లోనే అన్ని సర్టిఫికెట్లు పొందవచ్చన్నారు.2019లో తెలుగుదేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సిఎం ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే...ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్లు ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గంలో 300పడకలతో స్పెషాలిటి హాస్పటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు.పేదలకు అందుబాటులో మెరుగైనపాలన ఇచ్చేలా తాము ముందుకు వెళుతున్నా మని తెలిపారు.15శాతం ఆర్థిక వృద్ధినే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు.

## ఫ్రాన్స్‌లో అమరవీరులకు ప్రధానిమోడీ నివాళి

**పారిస్, ఫిబ్రవరి 12:** ఫ్రాన్స్‌లోనిమార్సె యిల్లేలో భారత కొత్త కాన్సులేట్ కార్యాలయాన్ని ప్రధానిమోడీ ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌లు సంయుక్తంగా ప్రారంభించారు. అంతకుముందుమేక్రాన్‌తోకలిసి భారత అమరవీరులకు మోడీ నివాళులర్పించారు.మొదటిప్రపంచ యుద్ధంలో ప్రాణాలుక ఓల్పోయిన భారత సైనికుల త్యాగాలకు గుర్తుగా గతంలో ఫ్రాన్స్ ప్రభుత్వం మార్సె యిల్లే ప్రాంతంలోయుద్ధ స్మారకం నిర్మించింది. కామన్‌వెల్త్‌వార్‌గ్రేవ్స్ కమిషన్ ఈ నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. ఈక్రమంలో ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక చర్చలుజరిగినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ద్వైపాక్షిక సంబం దాలు అంతర్జాతీయ ప్రాంతీయ సమస్యలపై చర్చలుజరిపినట్లుపేర్కొంది. సాంకేతికత రక్షణ, పౌర అణుఇందనం అంతరిక్షం తదితర రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. ఫ్రాన్స్ పర్యటనలోమోడీ కృత్రిమమేధ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి సహ అధ్యక్షుడుగా ఉన్నారు. పలుదేశాల అధినేతలు, టెక్‌రంగ నిపుణులనుద్దేశించి ప్రసంగించారు. సాయంత్రం అమెరికాకు చేరుకుంటారు. అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో భేటీ అవుతారు. ట్రంప్‌రెండోసారి అమెరికా బాధ్యతలుచేపట్టిన అనంతరం తొలిసారి భేటీకానున్న ప్రధానిమోడీ పలు అంశాలపై చర్చిస్తారని సమాచారం.

# సంపద సృష్టించే కొత్త బడ్జెట్

>> నందున బడ్జెట్‌లో అందుకు తగ్గ నిధుల కేటాయింపులుండాలని సమావేశంలో సిఎం చంద్రబాబు సూచించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు వంటి పథకాలను ఈ ఏడాది నుంచి అమలు చేసేందుకు వీలుగా నిధుల కేటాయింపు జరగాలన్నారు.. అటు పథకాలు, ఇటు అభివృద్ది కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసారు.. గత వైఎస్సార్సీ ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఆర్థిక ఆరోగ్యసూచిలో రాష్ట్రం అట్టడుగున ఉందనే అంశమూ ప్రస్తావన సందర్భంలో జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో భవిష్యత్ ఆదాయాలను కూడా వాడేయడం వల్లే ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయనే అభిప్రాయానికి వచ్చారు.
కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉచిత ఇసుక వంటి పాలసీతో ప్రభుత్వం ఆదాయం వదులుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే పింఛన్ల పెంచడంతోపాటు నెలకు రూ.2,720 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందనే విషయం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులకు కేంద్ర సాయంతో కొంత ఊరట లభించిందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా ప్రత్యేక సాయం అధించాలని 16వ ఆర్థిక సంఘాన్ని సిఎం ఇప్పటికే కోరామన్నారు. సంక్షేమం ఇస్తూ అభివృద్ది పనులను కొనసాగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నందున అందుకుతగ్గట్లుగా బడ్జెట్ కూర్పు సాగుతోంది. నీటి ప్రాజెక్టులకు రూ.32 వేల కోట్లు కేటాయించాలని జల వనరుల శాఖ ప్రతిపాదించిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సిఎం చంద్రబాబుకు వివరించారు. అంత పెద్దమొత్తంలో కేటాయింపులు అసాధ్యమని, ఈ ఏడాదికి రూ.21 వేల కోట్లతో సర్దుకోవాలని ఆ శాఖా మంత్రి నిమ్మల రామానాయుడికి పయ్యావుల సూచించినట్లు వివరించారు, ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, గాలేరునగరి, హంద్రీనీవాకు చెరో రూ.4,500 కోట్లు, వెలిగొండకు రూ.1,800 కోట్లు ఇస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రికి సిఎం చంద్రబాబు సూచించారు. సమావేశంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని, ఇప్పటి వరకు ఈ పద్దు కింద రూ.85,445 కోట్లు చెల్లించామని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ఎన్టీఆర్ భరోసా, దీపం 2.0 పథకాలకు ఇప్పటి వరకు రూ.31,613 కోట్లు ఖర్చు చేశామన్నారు. స్థానిక సంస్థల బలోపేతం కొరకు పంచాయతీలకు రూ.2,488 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. మొత్తం 95 సెంట్రల్ స్పాన్సర్డ్ పథకాల్లో 74 పథకాలను రివైవ్ చేశామని వెల్లడించారు.ఈ దశలో సిఎం చంద్రబాబు కలుగచేసుకుని గత పాలకుల నిర్వాకం వల్ల ఇంకా చెల్లించాల్సి పాత బకాయిలు చాలా ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన పనికి ఆ ఇబ్బందులు ఇప్పటికీ మనల్ని వెంటాడుతున్నాయి, అయినప్పటికీ మనం ఇంకా మన పనితీరు పెంచుకుని వాటిని అధిగమించాలన్నారు. ఇన్ని ఇబ్బందుల్లోనూ మనం ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులోనూ ఎన్ని కష్టాలున్నా సరే, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి 'స్వర్ణ ఆంధ్ర 2047' విజన్‌ను అనుసరించి 15 వృద్ధి రేటును సాధించడానికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే దిశగా ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథోమథనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే సంకల్పంతో 2025- 26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలని సూచించారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని, కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. జిఎస్‌డిపి టార్గెట్‌ను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరమనే విషయాన్ని బడ్జెట్ రూప కల్పన సందర్భంగా దృష్టిలో ఉంచుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయిలో విజన్ మానిటరింగ్ యూనిట్ ను ఏర్పాటు చేసి జిల్లాల ద్వారా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని, జిఎస్‌డిపి వృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను గుర్తించి, వాటిని ప్రత్యేక పోర్టల్ ద్వారా ట్రాక్ చేసే విధంగా ఆలోచన చేయాలన్నారు.

## రంజి ట్రోఫీలో రెండవ సారి సెమీ ఫైనల్‌లో కేరళ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** దేశవాళి క్రికెట్‌లో మొదటి ప్రాధాన్యం కలిగిన రంజి ట్రోఫిలో దక్షిణాది జట్టు కేరళ చరిత్ర సృష్టించింది. రంజి చరిత్రలో రెండవసారి సెమీ ఫైనల్‌లో ప్రవేశించింది. పూణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్స్‌లో జమ్మూ కాశ్మీర్‌తో బుధవారం ముగిసిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో లభించిన ఒక రన్ ఆధికత్యతతో కేరళ సెమీస్‌కు దూసుకు వెళ్లింది. వాస్తవానికి కేరళ, జమ్మూ కాశ్మీర్ మ్యాచ్ మొదటి నుంచి హోరా హోరీగా సాగిం ది. మొదట బ్యాటింగ్ చేసిన జమ్మూ కాశ్మీర్ 280 పరుగులు చేయగా దీనికి బదులుగా కేరళ 281 పరుగులకు ఆలవుట్ అయ్యింది. రెండవ ఇన్నింగ్స్‌లో జమ్మూ కాశ్మీర్ జట్టు 399 పరుగులకు తొమ్మిది వికెట్లు కోల్పోయిన తరువాత డిక్లేర్ చేసింది. దీంతో కేరళకు గెలిచేందుకు 399 పరుగుల టార్గెట్‌ను జమ్మూ కాశ్మీర్ విధించింది. భారీ టార్గెట్‌ను చేధించేందుకు రంగంలో దిగిన కేరళ చివరి రోజైన బుధవారం నాడు ఆరు వికెట్లకు 295 పరుగులు చేసింది. ఆరవ వికెట్‌కు అజరుద్దీన్, నైజర్‌లు వం ద రన్‌ల భాగస్వామ్యం నెలకొల్పడంతో పాటు మ్యాచ్‌ను చివరి వరకు తీసుకువెళ్లారు. కేరళ జట్టును అవుట్ చేసేందుకు జమ్మూ కాశ్మీర్ జట్టు ఎనిమిది మంది బౌలర్లను రంగంలో దించినా ప్రయోజనం లేకుండా పోయింది.


బుధవారం ఫ్రాన్స్‌లో మార్స్‌ఇల్లేలో ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# బర్డ్‌ఫ్లూతో 5 లక్షల కోళ్లు మృతి

>> ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. బర్డ్ ఫ్లూ కారణంగా లక్షల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నానే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. మన రాష్ట్రంలో ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ఈ వైరస్ ఎఫెక్ట్ మరింత ఎక్కువగా ఉంది. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం అనుమ్మోలంకలోని ఓ పౌల్ట్రీ ఫామ్ లో మూడు రోజుల్లో 11 వేల కోళ్లు మృతి చెందాయి. ఈ క్రమంలో బర్డ్ ఫ్లూ నేపథ్యంలో వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పశుసంవర్ధక శాఖ ఉన్నతాధి కారులు, జిల్లా అధికారులతో ఈరోజు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వెటర్నరీ వైద్యులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. చనిపోయిన కోళ్లను పరిశీలించి శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అచ్చెన్నాయుడు చెప్పారు. పౌల్ట్రీల వద్ద బయో సెక్యూరిటీ మెజర్స్ అమలు చేయాలని అన్నారు. పౌల్ట్రీల వద్ద రవాణా వాహనాలు సంచరించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిస్థితి అదుపులోకి వచ్చేంత వరకు సంబంధిత ప్రాంతాల నుంచి కోళ్ల రవాణా నిషేధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పశు సంవర్ధక శాఖాధికారులతో సమీక్ష నిర్వహించి, పశువైద్యులను అప్రమత్తం చేసారని మంత్రి అచ్చెన్ననాయుడు తెలిపారు.

# భారత్ 96వ స్థానం

>> నిలిచింది. తాజాగా 96వ స్థానంలో నిలవడం గమనార్హం. భారత్‌పొరుగుదేశాలయిన పాకిస్థాన్ 27 పాయింట్లతో 135వ ర్యాంకు, శ్రీలంక 32 పాయింట్లతో 121వ ర్యాంకు, బంగ్లాదేశ్‌లు 149వ ర్యాంకులో నిలిచాయి. తాలిబన్‌పాలనలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ 17 స్కోరుతో 165వ స్థానంలో ఉంది. ఇక ఈ జాబితాలోచైనా 76వ స్థానంలో ఉంది. ఈ జాబితాలో అత్యంత అవినీతిమయమైన దేశంగా సౌత్ సూడాన్ నిలిచింది. ఈ జాబితాలో సౌత్ సూడాన్ 180వ ర్యాంక్‌తో 08 స్కోరు సాధించింది. ఆ తర్వాత సోమాలియా 9 స్కోరుతోను, వెనిజులా పదిస్కోరుతోను, సిరియా 12, యెమెన్ 13, లిబియా 13, ఈక్వటోరియల్ గునియా 13, నికాగ్వా 15తోఅత్యంత అవినీతిమయ దేశాలుగా నిలిచాయి.

## హైకోర్టు 'నో'

>> తోసుకురావడంతో ఈ తొక్కిసలాట ఘటన జరిగింది. ఈ తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయ పడ్డారు. ఈ ఘటనపై టిటిడి చైర్మన్ సైతం క్షమా ణలు చెప్పారు. మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటిం చారు. క్షతగాత్రులకుసైతం నష్ట పరిహారం అందిం చారు. ఈ నేపథ్యంలో ఈ తొక్కిసలాట ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ ఇద్దరు వ్యక్తులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే ఈ ఘటనపై న్యాయ విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తు అవసరం లేదని హైకోర్టు అభిప్రాయపడింది.

## అనుచితం

>> ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈ సందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

## పరిహారం

>> హైకోర్టు ఇచ్చిన తీర్పును శ్యాంప్రసాద్ సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సుప్రీంకోర్టు లక్ష్మీ కుటుంబానికి రూ.9,64,52,220 చెల్లించాలని ఏపీఎస్‌ఆర్టీసీని ఆదేశించింది.

# మొక్కులు తీర్చడానికే ఆలయ సందర్శనం

>> అధ్యక్షులు డాక్టర్ యోగిదాస్, ఇతర సభ్యులు పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికారు. కేరళ సంప్రదాయంతో ఆలయ పండితులు పవన్ కళ్యాణ్ పూర్ణకుంభ స్వాగతం పలికారు. తర్వాత ఆయన ఆలయ సంప్రదాయాలను అనుసరించి ప్రదక్షిణ చేశారు. అనంతరం అగస్త్య మహర్షికి పవన్ కళ్యాణ్ సంప్రదాయబద్ధంగా మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న ఇతర మహా ఋషుల ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయ ఆకృతిని, కట్టడాలను ఆసక్తిగా పరికించారు. ఆశ్రమ వివరాలను ఆసక్తిగా తెలుసుకున్నారు.
అనంతరం అగస్త్య ఆశ్రమంలో ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే మూలికలు, మొక్కల గురించి ఆశ్రమ వైద్యులు విష్ణు యోగి, మణి యోగి వివరించారు. అగస్త్య మహర్షి పురాణాల్లో, వేదాల్లో చెప్పినట్లుగా కీలకమైన మర్మ చికిత్సకు మూలికలు ఎలా ఉపయోగపడతాయి అన్నది కూడా అడిగి తెలుసుకున్నారు. కలరిపయట్టు యుద్ధకళ గొప్పదనం గురించి, ఆశ్రమం ఆవరణలోనే ఉన్న శివలింగం ప్రాసస్త్యాన్ని కూడా పవన్ కళ్యాణ్ తెలుసుకున్నారు. లింగ శక్తి, శ్రీ శక్తి గురించి వివరించే పటాలను, చిత్రాలను పరికించారు. శివలింగం చెంతనే ఉన్న అఖండ జ్యోతికి నమస్కరించారు. ఆశ్రమంలోనే ఉన్న గోశాలకు వెళ్లారు. ఆయుర్వేద చికిత్సలో గోవుల గొప్పతనాన్ని కూడా ఆశ్రమ నిర్వాహకులు పవన్ కళ్యాణ్ వివరించారు.
ఆయుర్వేద వైద్యం గురించి అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్ సుదీర్ఘంగా పవన్ కళ్యాణ్ బాధపెడుతున్న నడుము నొప్పి, స్పాండిలైటిస్ సమస్యకు ఆయుర్వేదంలో అవలంబించే చికిత్స విధానాలను పవన్ కళ్యాణ్ ఆశ్రమ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అగస్త్య మహర్షి దర్శనం అనంతరం ఆశ్రమంలో ప్రత్యేకంగా అందించే చికిత్సాలయాన్ని సందర్శించారు. అగస్త్య ఆశ్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స నిమిత్తం ప్రతి రోజు 200 మందికి పైగా వస్తుంటారు. సుమారుగా 100 పడకల ప్రత్యేక వైద్యశాల వీరికి ఉంది. దీనికోసం 12 మంది వైద్యులతోపాటు సిబ్బంది ఇక్కడ పని చేస్తుంటారు. వివిధ దీర్ఘకాలిక నొప్పులు అలాగే ఎముకలకు సంబంధించిన ఇబ్బందులు ఉన్నవారికి వీరు ప్రత్యేకంగా ఆయుర్వేదంతోపాటు మర్మ చికిత్సను చేస్తారు. ఆయుర్వేదం మనిషిపై ప్రభావం చూపడానికి కాస్త సమయం తీసుకుంటుందిగాని, కచ్చితంగా దీర్ఘకాలంలో ఆరోగ్యానికి మంచిదని వైద్యులు పవన్ కళ్యాణ్‌కు చెప్పారు. దీంతోపాటు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయుర్వేదంలో ఉన్న చికిత్స పద్ధతులను వివరించారు. అగస్త్యమహర్షి వేదాల్లో వివరించిన చికిత్స పద్ధతులు, సంప్రదాయాల గురించి ఆశ్రమ వైద్యులు పవన్ కళ్యాణ్‌కు వివరించారు. ఈ రోజు సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామస్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దక్షిణాది రాష్ట్రాల పర్యటన కొనసాగుతోంది. ఆయన అక్కడ ప్రముఖ ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించ నున్నారు. వైరల్ జ్వరం నుంచి కోలుకున్న పవన్ సనాతన ధర్మపరిరక్షణలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు. మూడు రోజులపాటు కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని దేవాలయాలను సందర్శిస్తారు.

**ఇది నా వ్యక్తిగత పర్యటన**

అగస్త్య మహర్షి ఆలయంలో పవన్ ప్రత్యేక పూజల అనంతరం మీడియాతో మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా నా వ్యక్తిగత అంశమన్నారు.. రాజకీయాలకు సంబంధం లేదు. సుమారు నాలుగున్నర సంవత్సరాల క్రితం చెల్లించుకోవలసిన మొక్కుల నిమిత్తం నా ఆరోగ్యం సైతం అంతగా సహకరించకున్నా రావాల్సి వచ్చిందన్నారు. కేరళతో పాటు తమిళనాడులో ఉన్న ఆలయాలను దర్శించుకుంటున్నాను. ఎర్ర చంద నాన్ని అక్రమ రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు స్వాధీనం చేసుకుం టున్నారు. ఎర్రచందనం అమ్మకం విషయంలో దేశం మొత్తానికి నూతన విధానం తీసుకురావాలని కేంద్రాన్ని కోరాము' అని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ వ్యవహారంపై ఏర్పాటు అయిన ప్రత్యేక దర్యాప్తు బృందం - ఈ వ్యవహారంలో పాత్ర ఉన్న వాళ్లని అరెస్టు చేయడం కేసు దర్యాప్తులో భాగం. సంతోషించదగిన విషయం. భవిష్యత్తులో కూడా తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో జాగ్రత్తలు పాటించాలి. వెంకటేశ్వర స్వామి ప్రసాదాల్లో కానీ, ఇతర వ్యవహారాల్లో తగు జాగ్రత్తలు పాటించాలి.

## ఇంగ్లండ్‌తో వన్డేసిరీస్‌లో టీమిండియా క్లీన్‌స్వీప్
### 142 పరుగుల తేడాతో భారత్ విజయం

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 12:** ఇంగ్లండ్‌తోజరిగిన మూడే వన్డేలో టీమిండియా 142పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి మూడువన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్‌చేసింది. కీలక బ్యాటర్లంతా రాణిం చడంతో తొలుత భారత్ 50 ఓవర్లలో 356 పరుగులుచేసి ఆలౌట్ అయింది. శుభ్‌మన్‌గిల్ 102 బంతుల్లో 14ఫోర్లు, మూడు సిక్స్‌లతో 112 పరుగులుచేసాడు. భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు బోణీ దక్కినా తర్వాత చతికిలపడింది. ఆ జట్టు 34.2 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. టామ్ బాంటన్38, ఆట్కిన్సన్ 38 పరుగులుచేసి వీరుమాత్రమే టాప్‌స్కోరర్లుగా నిలిచారు. ఓపెనర్లు ఫిల్‌సాల్ట్ 23, బెన్‌డకెట్ 34పరుగులుచేసారు. జోరూట్ 24, హ్యారీబ్రూక్ 19, బట్లర్ ఆరు, లివింగ్‌స్టన్ తొమ్మిది పరుగులేచేసి నిరాశపరిచారు. చివరిలో ఆట్కిన్సన్ పోరాటంతో ఇంగ్లండ్ తన స్కోరును 200కిపైగాచేయగలిగింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్, హర్షిత్‌రాణా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా వాషింగ్టన్ సుందర్, కుల్దీప్‌యాదవ్‌కు తలోవికెట్ దక్కింది. భారత్ బ్యాటర్లలో గిల్ సెంచరీతోపాటు శ్రేయస్ అయ్యర్ 78 పరుగులుచేసాడు. 64 బంతుల్లో ఎనిమిది ఫోర్లు,రెండుసిక్స్‌లుసాధించాడు. విరాట్‌కోహ్లీకూడా 55 బంతుల్లో ఏడుఫోర్లు ఒకసిక్స్‌తో 52పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చాడు. రోహిత్‌శర్మ ఒకే ఒక్కపరుగుచేసి నిరాశకు గురిచేసాడు. కెఎల్‌రాహుల్ 20 బంతుల్లో మూడు ఫోర్లు ఒకసిక్స్‌తో 40 పరుగులతోరాణించాడు. హార్ధిక్ పాండ్య తొమ్మిది బంతుల్లో రెండుసిక్స్‌లుబాది 17 పరుగులుచేసినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్‌నాలుగు, మార్క్‌వుడ్ రెండు, సకిబ్ ఆట్కిన్సన్,జోరూట్ ఒక్కో వికెట్ తీసారు. ఈ సిరీస్‌లో చెలరేగిన శుభ్‌మన్‌గిల్‌ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. గిల్ తొలివన్డేలో 87, రెండో వన్డేలో 60 పరుగులుచేసాడు. ఇక మూడో వన్డేలో సెంచరీచేయడంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకూడా అందుకున్నాడు.

# నదుల అనుసంధానమే లక్ష్యం

>> నాయుడు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ఒక సవాల్ వంటిదన్నారు. పంచాయతీరాజ్ శాఖ ప్రజంటేషన్‌పైన ఆయన స్పందిస్తూ నరేగా నిధులు సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ఈ నెల, వచ్చే నెల ఎంతమేర పనులు చేస్తారో ఆ మేరకు పూర్తి చేయాలన్నారు. వచ్చే సంవత్సరం టార్గెట్స్‌ను మరింత పెంచుకుని పనిచేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల నిస్తేజంగా మారాయని తెలిపారు. మూడు దశాబ్దాల చరిత్ర మన డ్వాక్రా సంఘాలకుందని వివరించారు. ఒకప్పుడు మన డ్వాక్రా సంఘాల మహిళలు హిందీ భాష రాకపోయినా ఇతర రాష్ట్రాలకు వెళ్లి డ్వాక్రా ఫిలాసఫీ బోధించి వచ్చిన సందర్భాలున్నాయన్నారు., అయితే ఇప్పుడు ఆ స్ఫూర్తి సంఘాల్లో లోపించిందన్నారు. డ్వాక్రా సంఘాలు తీసుకుంటున్న రుణాలు ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. వివిధ పథకాల కింద డ్వాక్రా సంఘాలకు రూ.50 వేల కోట్ల లింకేజీ పెడుతున్నామని, అలాంటప్పుడు ఈ సంఘాల పనితీరు మెరుగుపరిచేలా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఆయా డ్వాక్రా సంఘాల్లో ఏఏ నైపుణ్యాలున్నాయి, వారు చేసే వ్యాపారం ఎలా ఉంది తదితర అంశాలన్నీ బేరీజు వేసి వారిలో మళ్లీ చైతన్యం తీసుకొచ్చి సత్ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు అభివృద్ధి చెందాలన్నారు. టూరిజంలో పాలసీ తెచ్చామని ఇంప్లిమెంటేషన్ వేగవంతం చేయాలని సీఎం అన్నారు.ఏటికొప్పాక బొమ్మల కాన్సెప్ట్ తో తయారు చేసిన శకటానికి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ స్థాయిలో మూడవస్థానం వచ్చిందని అలాంటి వాటికి మరింత ప్రచారం కల్పించాలి అన్నారు. పాలసీ ఇచ్చాం. కానీ దానికి అనుగుణంగా పెట్టుబడులు రావాలి.మనం సైట్లు ఇవ్వడానికి అనుకూలం అంత మూమెంట్ లేదు. చాలా మంది రూమ్స్ కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి చాలా అవకాశాలున్నాయి. క్రియేటివ్, ప్లానింగ్ ప్రకారం అధికారులు వెళ్లాలి. అన్ని గ్రూపులు ఏపీకి రావాలని సిద్ధంగా ఉన్నాయి. రీసోర్సెస్ బిల్డ్ చేసుకోవాలి. పర్యాటక అంటే మనీ కాదు క్రియేటివిటీ కావాలి. సెంట్రలైజడ్జ్ ప్రాజెక్టులకు కేంద్ర మందుకు వస్తున్నాయి. హోటల్స్ను పిపిపి పద్ధతిలో నడపించాలి.. పర్యాటకాభివృద్ధికి క్రియేటివిటీతో ముందుకు వెళ్లాలి. టూరిజం మంత్రి పరిశ్రమల హోదా ఇవ్వడంతో చాల మందికి ముందుకు వస్తున్నారని తెలిపారు. లక్ష ఇళ్లను ఒకేసారి ప్రారంభిద్దాం. ఆర్బన్, రూరల్ హౌసింగ్ శాఖలు కలిసి ఐదేళ్లల్లో మొత్తం ఇళ్లు పూర్తి చేయాలి.
ఇళ్లు లేనివారికి అర్బన్లో రెండు సెంట్లు, రూరల్లో 3 సెంట్లు కచ్చితంగా ఇవ్వాలని సిఎం అన్నారు. స్వంత స్థలం ఇవ్వడంతో పాటు ఇళ్లు కట్టుకోవడానికి డబ్బులు కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇళ్ల విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచన ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్లు కట్టారు. కానీ ఎవ్వరూ వెళ్లడం లేదు. అవ్వన్నీ అగ్గిపెట్టేలా ఉన్నాయి. కాబట్టి మొత్తం డేటా తీసుకోవాలని ఆదేశించారు. వ్యక్తిగత ఇళ్లను జియోట్యాగింగ్ చేయాలని సూచించారు.

# ఆదాయవనరుగా సముద్రతీరం

>> పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఓడరేవుల సమీపంలో అదనపు పోర్ట్ టెర్మినల్స్, పారిశ్రామిక క్లస్టర్‌లను అభివృద్ధి చేయడం ద్వారా, రెండు దశాబ్దాలలోపు దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం కార్గోలో హ్యాండ్లింగ్ 20 శాతం నిర్వహణను ఆంధ్రప్రదేశ్ నుంచి జరగాలన్న లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా ఎపిలో పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి సిద్ధమైంది. రాష్ట్రంలో మచిలీపట్నం, మూలపేట, రామాయపట్నం ఓడరేవుల పనులు వేగవంతం చేయడంతో పాటు, కొత్త పోర్ట్‌నగరాలను సృష్టించడానికి, పారిశ్రామిక క్లస్టర్‌లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇవి 23 సంవత్సరాలలో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఈ పోర్టులలో 16,000 కోట్లకు పైగా పెట్టుబడులు ఉన్నాయి. ఇందులో దేశంలోనే తలమానికంగా ఉన్న విశాఖపట్నం పోర్టు నిర్వహణ బాధ్యతను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ తీసుకుంది. రాష్ట్రంలో 974 కి.మీ తీరప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తు న్నారు. రాష్ట్ర స్థాయి డ్రైవ్‌లో భాగంగా విశాఖపట్నం పోర్టు ప్రధాన అప్‌గ్రేడే షన్‌కు సిద్ధమవుతోంది . ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, పరిశ్రమలు, పెట్టుబడులు (ఓడరేవులు) శాఖతో కలిసి, 2030 నాటికి 75 శాతం పోస్టులను వినియోగంలోకి తీసుకురావాలని ఎపి ప్రభుత్వం భావిస్తోంది. 2028 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఒక మ్యారీటైం యూనివర్సిటీ, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా 5,000 మంది నిపుణులకు శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన కూడా ప్రభుత్వం ముందు ఉన్నట్టు తెలుస్తోంది. పోర్టు టెర్మినల్స్, పారిశ్రామిక క్లస్టర్‌లను స్థానిక ప్రయోజనాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తారు. అదెలాఅంటే మచిలీపట్నం ఓడరేవు పొగాకు, గ్రానైట్ ఇతర సహజ రాళ్ళు, ఫార్మా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతికి అనుగుణంగా మార్గాలను సుగమం చేయనున్నారు.
రూ .5,155 కోట్ల వ్యయంతో మచిలీపట్నం పోర్టును అభివృద్ధి చేస్తున్నారు. దీని ద్వారా 35 మిలియన్ టన్నుల సామర్థ్యంతో నాలుగు బెర్త్‌లు (సాధారణ వస్తువులకు మూడు, బొగ్గు కోసం ఒకటి) నిర్మించనున్నారు.ప్రకాశం జిల్లాలోని వాడరేవు పోర్టు, గుంటూరు జిల్లాలోని నిజాంపట్నం ఓడరేవును ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్య విధానంలో బి.వో.ఓ.టి ప్రాతిపదికన నిర్మించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ ముందు ఉంది.
ఆంధ్రప్రదేశ్ కొత్త మారీటైం విధానం, పెద్ద టెర్మినల్స్ ద్వారా ఓడరేవు సామర్థ్యాన్నిపెంచడం, ఓడరేవులలో నౌకానిర్మాణంలో పెట్టుబ డులను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా ఓడరేవు ఆధారిత ఆర్థిక అభివృద్ధికి త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తుంది. ఇతర మార్గాల కంటే జల రవాణా చౌకగాఉందనే వాస్తవాన్ని దృష్టిలోఉంచుకుని, పారిశ్రామిక పెట్టుబడు లను ఆకర్షించడానికి సహాయపడే భారీ ఓడరేవులను అభివృద్ధి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గంగవరం, కాకినాడ, కృష్ణపట్నంతో సహా ఏడు ఓడరేవులు ఉన్నాయి. ప్రధాన పోర్టులతో వీటిని అనుసంధానం చేసి రాష్ట్రంలో గ్లోబల్ షిప యార్డ్ మోడల్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## వారం - వర్జ్యం

తేది : 13-02-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
కృ.పాడ్యమి రా.8.22
మఖ రా.9.06
వర్జ్యం : ఉ.5.47-7.31
దు.ఉ.10.35-11.21, 2) మ.3.11-3.57
శుభసమయం : ఉ.11.15-12.00,
సా.6.30-7.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వస్త్ర, వస్త్రాలాభాలు పొందుతారు.

**వృషభం:** గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శనం.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వస్తు కొనుగోలు.

**కర్కాటకం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. మిత్రుల కలయిక.

**సింహం:** రుణాల కోసం అన్వేషిస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**కన్య :** ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ప్రయాణాలు.

**తుల :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు నిదానంగా పరిష్కరించుకొంటారు. ఆహ్వానాలు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో అనుకోని లాభాలు పొందుతారు. వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. స్వల్పధనలాభం.

**మకరం:** ఆరోగ్యం పట్ల అతిజాగ్రత్త అవసరం. చోరభయం వుంటుంది.

**కుంభం:** అనుకోని సమస్యలు ఎదురై చికాకు పెడతాయి. సేవకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** రాబడి పెరుగుతుంది. రుణాలు తీరుతాయి. శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రాష్ట్రంలో 26వేల సీవీడ్ కల్చర్‌ర్యాఫ్ట్‌ల ఏర్పాటు

**విజయవాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సీవీడ్‌ను పెంచేందుకు అవసరమైన 26వేల ర్యాఫ్ట్‌లు ఏర్పాటుచేసినట్లు కేంద్ర మత్స్యశాఖ మంత్రిరాజీవ్ రంజన్‌సింగ్ తెలిపారు. బదులిచ్చారు. దీనివల్ల 1513 మంది ప్రయోజనం పొందుతారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగేళ్లలో 501827 మంది క్రియాశీల కూలీల జాబ్‌కార్డులు తొలగించినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేష్ పాసవాన్ తెలిపారు. 2021-22 లో 10654 , 2022-23లో 256678, 2023-24లో 154658 , 2024-25లో కార్డులు తొలగించినట్లు చెప్పారు. అయితే 2024 జనవరి 1 నుంచి 2025 ఫిబ్రవరి 2 మధ్య కాలంలో కొత్తగా 308475 జాబ్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి సడక్ యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన రహదారుల్లో ఇంకా 1950 కి.మీ పొడవైన 380 రోడ్లు, 92 వంతెనల నిర్మాణం పెండింగ్‌లో ఉన్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేష్ పాసవాన్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ పథకం కిందరాష్ట్రానికి 20413 కి.మీ. పొడవైన 5416 రహదారులు, 375వంతెనలు మంజూరుకాగా ఇప్పటివరకు 17873 కి.మీ పొడవైన 5036 రహదారులు, 283 వంతెనల నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. ఆయన లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ ఎంపీ అప్పలనాయుడు అడిగిన ప్రశ్నకు ఆంధ్రప్రదేశ్ జైళ్లలో 15 మంది మరణశిక్ష పడ్డ ఖైదీలు ఉన్నట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తెలిపారు. ఆయన లోక్‌సభ ప్రశ్నకు సమాధానమిచ్చారు.




## ఆ నలుగురు కస్టడీలో ఏం చెబుతారో?

### - కల్తీనెయ్యి సరఫరాపై మరింత కూపీలాగుతున్న సిబిఐ సిట్

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన పాపంలో రిమాండ్‌లో ఉన్న నలుగురు నిందితుల్ని సిబిఐ సిట్ అధికారులు కస్టడీకి తీసుకుంటే, సరపరాకు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడిస్తారనేది ఇప్పుడు కీలకంగా మారింది. బోలేబాబాడైరీ, ఏఆర్‌డైరీ, వైష్ణవి డైరీలకు సంబంధించి మరో పదిమందివరకు సిబ్బంది సిట్ అదుపులోనే ఉండటంతో కీలక వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ డైరీలకు చెందిన మేనేజర్ల నుండి అధికారులు, ల్యాబ్ సిబ్బంది, ట్యాంకర్ల డ్రైవర్లు సిట్ అదుపులో ఉన్నవారే. ఇప్పటికే కొంతమంది వ్యక్తుల ఇళ్ళలోనూ సిబిఐ సిట్ బృందాలు తనిఖీలు చేసి కీలక ఆధారాలు సేకరించడంతో ఇప్పుడు కస్టడీకి తీసుకునే నలుగురు ప్రధాన పాత్రదారులు సిబిఐకి ఏం చెప్పనున్నారనేది పలువురిలో గుబులురేకెత్తిస్తోంది. టిటిడికి గత మూడు నాలుగేళ్ళలో నెయ్యిసరఫరాకు సంబంధించి అనుమతిలిచ్చిన అసలు సూత్రధారులు ఎవరనేది తేల్చాలనేది సంచలనంగా మారింది. గత ఐదేళ్ళలో కనీసం నెయ్యితయారీ అర్హతలేని డైరీలు టెండర్లు దక్కిం చుకోవడం వెనుక టిటిడి పెద్దలు, అధికారుల పాత్ర తేల్చేపనిలో భాగంగా ఆ నలుగురినీ లోతుగా విచారణ చేస్తే తప్ప నిజం బయటకు రాదనేది సిబిఐ సిట్ అధికారుల ఆలోచన. ఇప్పటికే రిమాండ్‌లో ఉన్న నిందితులు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్దాల కస్టడీ కోరుతూ సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దేవునికే మోసం చేసి కల్తీనెయ్యి పంపిన కేసులో కీలకంగా ఉన్న తమిళనాడు ఏఆర్ డైరీ, వైష్ణవీడైరీ, బోలేబాబాడైరీలు మూడింటిని కూడా శాశ్వతంగా మూసివేసే పరిస్థితులు లేకపోలేదనేది తెలుస్తోంది. అతి పెద్ద ధార్మికసంస్థ టిటిడినే ఇలా మోసం చేశారంటే ప్రజలకు విక్రయిస్తున్న పాలు, పెరుగు, నెయ్యి ఎంతవరకు నాణ్యతతో కూడినవనేది ఇప్పుడు ఆందోళనకలిగిస్తున్న విషయం. తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై కూడా ఆదారాలుసేకరించడంతో బాటు టిటిడిలో సంబంధిత విభాగం అధికారులు, ఉద్యోగులను విచారణ చేసి కీలకమైన సమాచారం కూడా రాబట్టారు. అసలు ఈ డైరీలకు కాంట్రాక్టు ఎలా కేటాయించారు, నెయ్యిసరఫరాలో ఏదేని మతలబు చేశారనేది ఈ కల్తీ పాపంలో కీలక సూత్రధారులను తేల్చే పనిలో సిబిఐ సిట్ అధికారులు వ్యూహాత్మకంగా ముందుకు కదులుతున్నారు. లోపాయికారి ఒప్పందం, తప్పిదాలు చేశారనేది సిబిఐ విస్తుపోయే నిజాలు సేకరించింది. గత ఐదేళ్ళలో ఉన్నటువంటి టిటిడి అధికారులు, గత ధర్మకర్తల మండలికి ఈ వాస్తవాలు తెలియవా?!తెలిసినా కమీషన్ల కోసం కక్కుర్తిపడి నోరుమూసుకుని పాలనసాగించారా అనేదిసిబిఐ సేకరించిన ఆధారాల్లో కీలకంగా మారాయి. గత ఏడాది జూన్‌లోనే లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనేది గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబరేటరీ (పరిశోధనశాల) నుండి ఆధారాలు సేకరించారు. ఈ ఫలితాల్లో నెయ్యికల్తీ అయిన మాట వాస్తవమేనని, అయితే కొన్ని రకాల ఆహార పదార్థాల నూనెలు కలిపారని టిటిడి అధికారులు కూడా నివేదికలు వెల్లడించారు. కల్తీనెయ్యి కేసులో ఇప్పుడు అసలు సూత్రధారుల అరెస్టు తప్పవనేది తెలుస్తోంది.

## విజయవాడ సితార సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధివిజ**యవాడ సితార సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం జరిగింది. సితార సెంటర్ వద్ద కశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. ఎగ్జిబిషన్‌లో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. భారీగా మంటలు ఎగసి పడ్డాయి. దీంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్ని మాపక సిబ్బంది మూడు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. మంటలు ఎగసిపడటానికి షార్ట్ సర్క్యూట్ కారణమని కొంతమంది, సిలిండర్ పేలుడు కారణమని మరికొంతమంది భావిస్తున్నారు.

## సద్యోముక్తితో భక్తులు పునీతం: శివరాత్రికి శ్రీకారం త్రిశూల స్నానంతో స్వర్ణముఖి కళ కళ



త్రిశూలాన్ని స్వర్ణముఖి నదిలో నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం లో నిర్వహించే ఉత్స వాల్లో మాఘమాస పౌర్ణమి సందర్భంగా సద్యోముక్తి వ్రతం ఆచరించ టం ఆనవాయితీ. ఈ ఏడాది ఆలయంలో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్స వాల సందడి చోటు చేసుకుంది. బుధవారం త్రిశూల స్నానంతో ఈ హడావిడి చోటు చేసుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు ముందు మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఉత్స వాన్ని సద్యోముక్తి వ్రతం అని, ఏటి ఉత్స వం,చక్రస్నానం అని చెబుతారు. ఈ సందర్భంగా త్రిశూలాన్ని స్నానమాచరిస్తారు కాబట్టి త్రిశూల స్నానం అని ప్రఖ్యాతి చెందింది. ఈ ఉత్స వం ఈ ఏడాది ఆలయ సంప్రదాయాలు, ఆచారాల మేరకు ఆలయార్చకులు, స్థానిక బ్రహ్మణ పెద్దలు నిర్వహించారు. ఆలయంలో ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్స వాల ఏర్పాట్లు హడావిడి మరో వైపు ఉత్స వాల సంబరాలు చోటు చేసుకున్నాయి. సద్యోముక్తి ఉత్స వం సందర్భంగా స్వర్ణముఖి నది నిండిపోయింది.అయితే గతంతో పొల్చుకుంటే ఈ ఏడాది ఇఒ టి.బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఏర్పాట్లు అద్భుతంగా చేపట్టారు. ప్రతి ఏడాది స్నానానికి భక్తులు, మహిళా భక్తులు తోసులాట తొక్కిసలాట చోటు చేసుకునేది అయితే ఈ సారి అలాంటి సమస్య లేకుండా ప్రత్యేకంగా చలము ఏర్పాటు చేసారు. అధికారులు ఎలాంటి విమర్శలు ఆరోపణలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయంలో రెండు కాలాలకు సంబంధించి దేవస్థానమే అభిషేకాలు నిర్వహించారు. ఉత్స వర్ల విగ్రహాలైన సోమా స్కంద మూర్తి, జ్ఞాన ప్రసూ నాం బదేవి, వళ్ళి సుబ్ర మణ్యం స్వామి, వినాయ కుడు, భక్తకన్నప్ప, చండీ కేశ్వరుల విగ్రహాల్ని అలంకార మం డపంలో అలం కార గురుకుల్ రాజేష్ చక్కగా ముస్తాబు చేసి బోయిలు మోసుకొస్తుండగా శాసనసభ్యుని సతీమణి బొజ్జల రిషితారెడ్డి, ఇఒ డి.బాపిరెడ్డి ఆల యాధి కారు లు, సిబ్బంది మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో సన్నిధివీధి గుండా జలవినాయకుని ఆలయం నుంచి సువర్ణముఖి నదిలోకి తీసుకొచ్చారు.

ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ సంకల్పంతో పంచమూర్తులకు పూజలు అభిషేకాలు,

హోమాలు ప్రారంభించారు. ఆలయ వేద పండితులు సద్యోముక్తి ఉత్స వానికి సంబంధించి స్థలపురాణంలోని కథను చదివి భక్తులకు వినిపించి పరవశింపజేశారు. తరువాత త్రిశూలాన్ని నదీ స్నానానికి తీసుకెళ్ళారు, త్రిశూలాన్ని వెంట వేదపండితులు మంత్రాల్ని ఘోషిస్తూ నదిలో స్నానమాచరింపజేశారు.

## కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 12ప్రభాత వార్త** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖమంత్రి నితిన్‌గడ్కరీని డిల్లీలో కలిశారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో అవసరమైన రహదార్లు, బ్రిడ్జీల నిర్మాణానికి నిధులు కేటాయించి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఇఆర్ కేంద్రమంత్రిని కోరారు. నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యేకు మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం అత్యధిక మోజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన ఎన్ఇఆర్‌ను ఆయన అభినందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించి పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావాలని ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌కు కేంద్రమంత్రి సూచించారు.

## ఉత్సవాల విజయమే లక్ష్యంగా ఢిల్లీలో ఆహ్వానాలు

### కేంద్ర మంత్రుల సహకారంతో అతిధుల అపాయింట్‌మెంట్లు



పార్లమెంట్ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని ఉత్స వాల నిర్వహణలో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కీలకంగా మారారు. గత నెల రోజులుగా ఆయన మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల నిర్వహణలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.పరిపాలనలోనే కాదు ధార్మిక చింతనలోనూ ఆయన రూటే సపరేటు. ఏదైనా కొత్తదనం కోరుకుంటూ ఆకట్టుకునే రీతిలో చర్యలు తీసుకుంటున్నారు. ఏ కార్యక్రమం చేపట్టినా జనం నుంచి స్పందన రావాలని ఆశ పడతారు. శివరాత్రికి సంబంధించి ఆయన అధికారులు,అర్చకులు,సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. సమన్వయంతో పని చేయని అధికారులకు సూచించారు.అంతేకాక ఎక్కడ విమర్శలు, ఆరోపణలు తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. గత శివరాత్రి నిర్వహణ అనుభవంతో ఈ సారి ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఆయనే రోజులో ఏదో ఒక సమయంలో అధికారులతో, ఆలయానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిసిన సిబ్బందితో చర్చిస్తున్నారు. ఏ రోజు కా రోజు ఉత్స వాలకు సంబంధించిన ఏర్పాట్లును సమీక్షించుకుంటున్నారు. అతిథులకు స్వాగతం చెప్పటానికి పరుగులు తీస్తున్నారు. ఇక 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల నిర్వహణ విజయవంతం కోసం పరితపిస్తున్నారు. శ్రీకాళహస్తిలో నిర్వహించే ఉత్స వాల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు కీలకం. గంగా హారతులతో ఆకట్టుకున్నారు. అదే స్ఫూర్తితో మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో తనదైన మార్కు ప్రదర్శించారు. ఓ వైపు సామాన్యభక్తులు మరో వైపు విఐపిలకు సుదర్శనం కల్పించటంలో కీలకంగా మారారు. వచ్చిన భక్తుల్ని ఆకట్టుకునే రీతిలో ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు.

## రైల్వే బడ్జెట్ కోసం ఎదురు చూస్తున్న ఆశావహులు



**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో ఏటా ఆర్థిక సంవత్స రం బడ్జెట్‌లో కేటాయించే నిధుల వివరాలకు సంబంధించిన బడ్జెట్ రైలు బండి (పింక్ బుక్‌ను)రాక కోసం ఆశావాహులు,రైల్వే యంత్రాంగం ఆతృతగా ఎదురు చూస్తోంది. ఈ ఏడాది పింక్ బుక్ ఇప్పటివరకు విడుదల చేయకపోవడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏప్రిల్ నుండి అమలులోకి రానున్న 2025-26ఆర్థి ఆర్థిక సంవత్స రంలో ఆయా రైల్వే జోన్‌లు,ఉత్పత్తి కార్మాగారాలకు,నూతన రైలు మార్గాలు,నూతన రైలు మార్గాల సర్వేలు,డబ్లింగ్,విద్యుదీకరణ రైలు మార్గాల పునర్నిర్మాణం,ట్రాఫిక్ సదుపాయాల కల్పన,ప్రయాణికుల,సిబ్బంది విభాగాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పన ఇతరాత్ర ప్రాజెక్టులకు కేటాయించిన నిధుల మంజూరుకు సంబంధించిన సమగ్ర వివరాలు గల పింక్ బుక్‌ను రైల్వే మంత్రిత్వ శాఖ ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి(గతంలో రైల్వే మంత్రి)బడ్జెట్ ప్రవేశపెట్టిన కొద్దిరోజుల్లోనే విడుదల చేసేది. కానీ ఈ ఏడాది ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టి 12రోజులు అయినా ఇంతవరకు పింక్ బుక్ ఊసే లేకపోవడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ విషయమై రైల్వే బోర్డు అధికార వర్గాలతో ప్రస్తావించగా ఈ ఆర్థిక సంవత్స రంలో విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో పాటు,రాయగడ రైల్వే డివిజన్‌లు ఏర్పాటు కానున్న నేపథ్యంలో వాటికి సంబంధించిన కేటాయింపుల వివరాలను,పాలనాపరమైన ఇతరాత్ర అంశాల కారణంగా పింక్ బుక్ రూపొందించడంలో రైల్వే బోర్డు యాజమాన్యం సంస్కరణల విభాగం అధికారులు నిమగ్నమై ఉన్నందున కొంతవరకు ఆలస్యం అవుతుందని,ఏమైనా ఏప్రిల్ నాటికి పింక్ బుక్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## ముంతాజ్ హోటల్ నిర్మాణం ఆపేయండి

### - టిటిడి పరిపాలనభవనం ముందు స్వామీజీల నిరసన

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం...పుణ్యక్షేత్రం తిరుపతిలో అలిపిరి సమీపంలో ముంతాజ్‌హోటల్ నిర్మాణానికి అనుమతులివ్వడం, ఆ యాజమాన్యం హోటల్ నిర్మాణాలు చేపట్టడాన్ని వెంటనే ఆపేయాలని, అనుమతులు రద్దుచేయాలని సాధువులు డిమాండ్ చేశారు. ముంతాజ్‌హోటల్‌ను రద్దుచేయాలని తిరుపతిలో టిటిడి పరిపాలన భవనం వద్ద స్వామీజీలు, హిందూ సంఘాలు, సాధుపరిషత్ ప్రతినిధులు ఆమరణదీక్షకు దిగారు. ముందుగా శ్రీవేంకటేశ్వకస్వామి చిత్రపటానికి పూజలు చేసిన అనంతరం దీక్షల్లో పాల్గొన్నారు. సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి దీక్షను ప్రారంభించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన ఆదేశాలు వచ్చేవరకు దీక్ష విరమించేప్రసక్తేలేదని తెగేసి చెప్పారు. హిందుత్వ నినాదంతో ఉపన్యాసాలు ఇచ్చిన డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పైన కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హోటల్ నిర్మాణానికి 2021లో భూమిని కేటాయించడం కూడా వివాదాస్పదమన్నారు. అక్కడ నిర్మాణపనులు ప్రారంభమయ్యాయని, వెంటనే రద్దుచేయాలని నిరసన తెలిపారు. వారాహి డిక్లరేషన్ అని చెప్పిన నాయకుడు కూడా దీనిపై స్పందించాలన్నారు.

# తిరుమల సమాచారం

## నామస్మరణ, సంకీర్తనతో మోక్షప్రదం

### - త్రైమాసిక మెట్లోత్సవంలో వక్తలు



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవంతుని నామస్మరణ, సంకీర్తనతోనే మోక్షానికి అవసరమైన జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్స వం నిర్విఘ్నంగా సాగుతుందోని తెలిపారు. మానవులు శ్రద్ధతో, భక్తితో దైవనామం స్మరణచేస్తే జీవనం సుఖమయవుతుందన్నారు. బుధవారం వేకువజామున త్రైమాసిక మెట్లోత్స వంలో భాగంగా అలిపిరి పాదాలమండపం వద్ద దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో 3,500మంది భజనమండళ్ల సభ్యులతో కలసి తిరుమలకు భజనలు చేసుకుంటూ కాలినడకన చేరుకున్నారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్య, సభ్యులు పాల్గొన్నారు.

## మాఘపౌర్ణమి - వైభవంగా రామకృష్ణతీర్థ ముక్కోటి పూజలు



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలగిరుల్లో రామకృష్ణతీర్థముక్కోటి వేడుకలు బుధవారం మాఘమాసం పౌర్ణమి సందర్భంగా జరిగాయి. తీర్థంలో కొలువై ఉన్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణభగవానుల విగ్రహాలకు పాలు, పెరుగు, తేనె,చందనం తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. దారిపొడవునా భక్తులకు సకల సౌకర్యాలు, భద్రత,అన్నప్రసాదాలు కల్పించారు. నడకమార్గాలు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు.

## నిండుపున్నమిన గరుడునిపై మలయప్ప



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం బుధవారం రాత్రి నిండపున్నమి వెలుగుల్లో కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్స వమూర్తి మలయప్ప గరుడునిపై అభయమిచ్చాడు. ప్రతినెలా పౌర్ణమిన ఈ తిరుమలలో గరుడసేవ జరుగుతుంది. బుదవారం రాత్రి 7గంటలకు అమూల్యమైన ఆభరణాలు ధరించిన మలయప్పస్వామివారు ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షించారు. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. ఆలయ అధికారులు, భక్తులు గోవిందనామస్మరణలతో కర్పూరహారతులిచ్చారు. తిరుమలలో మాఘమాసంతో భక్తుల రద్దీ పెరిగింది. సాయంత్రానికి వైకుంఠమ్‌లో కంపార్టుమెంట్లునిండిపోయి దర్శనానికి 15గంటలు సమయం కేటాయించారు.

## దేవుని ఆశీస్సులతో శుభాలు కలగాలి

### - ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్‌కు చెందిన రాజకీయవేత్త, పలురాష్ట్రాల రాజకీయ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ దంపతులు బుధవారం వేకువజామున తిరుమల శ్రీవారి ఆశీస్సు లందుకున్నారు. వేకువజామున స్వామివారికి జరిగే సుప్రభాతం, తోమాల సేవలో పాల్గొని వెంకన్నను దర్శించుకున్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లతో అందరికీ అన్నీ శుభాలు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. స్వామివారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## ప్రజలకు ఉపయోగకరంగా తపాల సేవలు: సిజిఎం ప్రకాశ్



**తిరుమల,ఫిబ్రవరి 12 ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి, వారికి ఉపయోగకరంగా తపాల సేవలు అందిస్తున్నామని తపాలశాఖ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ప్రకాశ్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి అచ్చెన్నాయుడు

### హత్యకు గురైన తహసీల్దార్ రమణయ్య భార్య అనూష డిప్యూటీ తహసీల్దార్‌గా నియామకం



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంకు చెందిన తహసీల్దార్ రమణయ్య గత ఏడాది ఫిబ్రవరి 2 వ తేదీ హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో రమణయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని, రమణయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎన్నికల ముందు ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ హత్యకు గురైన రమణయ్య భార్య అనూషను డిప్యూటీ తహసీల్దార్ గా నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను విజయవాడలోని తన కార్యాలయంలో అచ్చెన్ననాయుడు అనూషకు స్వయంగా అందించారు. రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకంలో భాగంగా డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించేందుకు మంత్రి ప్రత్యేకంగా కృషి చేశారు. తమను ఆదుకుని, న్యాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వార్త

యువకులుగా ఉన్నప్పుడు తప్పులు చేయడం, పెద్దవారయ్యాక జీవనపోరాటం, వృద్ధాప్యంలో విచారం, ఇదే సాధారణంగా అందరి జీవితం.

-డిస్రాలీ

# అవినీతి వలయంలోనే?

భారతీయుల్లో అవినీతి పాలు ఏమాత్రం తగ్గలేదని గతంకన్నా మిన్నగా ఒక అడుగుముందుకేసామని, అవినీతిలో మన వాళ్ళు ఒక ఆకు ఎక్కువే చదివారని పలుసర్వేలు బహిర్గతపరుస్తుంటే ఏంచేయాలో తెలియని పరిస్థితిలో పాలకులు తలలు పట్టుకుని కూర్చోవడం వేరే పరిస్థితి లేదు. అవినీతిఅంటే ఇప్పటికిప్పుడు వచ్చిన తమాషాకాదు భారతదేశం అవినీతిలో కూరుకుపోయి చాలాకాలం అయింది. అయితే ఎన్నో స్థానంలో ఉన్నామనేది ఇప్పుడు కరప్షన్ ఇండెక్స్‌లో ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ చేసిన నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. కన్యాశుల్కంలో గిరీశం పాత్ర చెప్పినట్లు మనవాళ్లు ఒట్టి వెధవాయిలోయ్! అని అనుకుని సరిపెట్టుకునేందుకు అసలే లేదు. ఎందుకంటే దేశ విదేశాల్లో కూడా మనం అవినీతికిపాల్పడగలం, అక్కడ వారిని అవినీతిలో ముంచేయగలం, అక్కడ వారికి లంచాలు అలవాటు చేయగలం, ప్రలోభ పెట్టగలం అని ఎన్నో సందర్భాల్లో రుజువు అయింది. మొన్నటికి మొన్న ఒక భారతీయ సంపన్నుడు తనస్వలాభం కోసం అమెరికా అధికారులని ప్రలోభ పెట్టారని, పెట్టాలని చూసిన విషయాలు మనం విన్నాం. ఆయన మీద కేసుల గురించి తెలుసుకున్నాం. ఆనక అక్కడి ప్రభుత్వం ఏకంగా ఆ సంపన్న భారతీయుని కోసం యాభైఏళ్ల నాటి విదేశీ లంచాల చట్టాన్నే చుట్టపెట్టేసింది. అసలు విషయానికొస్తే 20 ఏళ్లలో రెండు మిలియన్ డాలర్ల లాభాన్ని పొందేలా అధిక ధరకు సౌర విద్యుత్ కొనుగోలు చేసేలా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతస్థాయి వర్గాలకు లంచాలు ఇచ్చినట్లు ఆయనపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఆ మొత్తం రూ.2029 కోట్ల మేరకు లెక్క కట్టారు. ఈ అవినీతి పురాణం గూర్చి చెప్పాలంటే ఇందుగలదందు లేదని సందేహము లేదన్న రీతిలో నూటికి నూరుపాళ్లు అవినీతి మహమ్మారివ్యాపించేసింది. గత ఏడాది దాదాపు 180 దేశాలకు సంబంధించిన అవినీతి సూచిలో (కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్)లోభారత్ 96వ స్థానంలో నిలిచిందని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. భారతదేశంలో అవినీతి ఏటా పెరుగుతుందన్నది గత ఐదేళ్ల సూచీలు పరిశీలిస్తే తెలుస్తుంది. ఈ సర్వేలో పాయింట్లు వేరు సూచీలో వేరు. తక్కువ పాయింట్‌లు సాధించిన దేశాల్లో ఎక్కువ అవినీతి ఉన్నట్లు లెక్క. నిపుణులు, వ్యాపారవేత్తల దృష్టిలో ఆయా దేశాల్లో అవినీతి ఏస్థాయిలో ఉందన్న అంచనాల ప్రాతిపదికన ఈ సూచీ రూపొందించినట్లు వారు వివరించారు. సున్నా నుంచి 100 వరకూ స్కోరు ఉండే ఈ సూచీలో సున్నాస్కోరు కలిగిన దేశం పూర్తి అవినీతిమయమైన దేశాన్ని 'జీరో' గా, 100 స్కోరు పొందిన దేశం అవినీతి రహితమైనది గా గుర్తిస్తారు. ఈ మధ్యలో కొట్టుమిట్టాడుతూ, 2020, 21,22 సంవత్సరాల్లో వరుసగా 40 స్కోరు నిలబెట్టు కుంటూ వచ్చిన భారత్, 2023లో 39 స్కోర్ సాధించి 93ర్యాంక్‌కి దిగజారింది. 2024లో 38ర్యాంక్‌సాధించి 96వ స్థానానికి దగ్గరలో ఆగింది. ఇవన్నీ అంటే భారత్‌లో సంవత్సర కాలంలో అవినీతి ఒక మెట్టు పెరిగిందని అర్థం. ఇక ఈ సూచీలో పాకిస్థాన్ 135వ స్థానంలో, శ్రీలంక 121వ స్థానంలో నిలిచాయి. డెన్మార్క్ మొదటి స్థానం దక్కించుకుంది. అంటే ఆ దేశంలో అవినీతి అతి తక్కువ స్థాయిలో ఉందన్న మాట. అవినీతి అంతులేని అగాథం వంటిదని ఏనాడో తేలిపోయింది. మన దేశంలో అవినీతిని అరికట్టేందుకున్న చట్టాలు తక్కువేమీ కాదు. అవినీతి నేరానికి వేసే శిక్ష కూడా కఠినంగా పదేళ్లకు పైమాటే. అవినీతి నిరోధక చట్టం 1988 కింద పెద్ద మొత్తంలో జరిమానాలు కూడా అవకాశం ఉంది. అయినా ఎవరూ భయపడడం లేదు. అవినీతిపరులను శిక్షించదగిన చట్టాలలోని లొసుగులే వారు సంవత్సరాల తరబడి తప్పించుకునేం దుకు అక్కరకొస్తున్నాయి. దేశమంతటా ఇదే పరిస్థితి ఉన్నప్పుడు ఏవిధంగా అవినీతికి అడ్డుకట్ట వేయగలం!?అవినీతికి రాజకీయ కష్మలం అంటుకోవడమూ విశేషంగా చెప్పుకోద గినదే. ఏసీబి,సీబీఐ సోదాల్లో పెద్ద ఎత్తున దొరకుతున్న నోట్ల కట్టలు, వెండి, బంగారాలు, ఖాళీస్థలాల పట్టాలు,ఆస్తుల దస్తావేజులు ఇవన్నీ అవినీతి స్థాయిని చెప్పకనే చెబుతున్నాయి. ఇన్ని ఆస్తులు అక్రమంగా కూడ బెట్టేందుకు ఉన్న దారులన్నీ చట్టాల లోపాలను, ప్రభుత్వపాలనా వైఫల్యాలను బయట పెడుతున్నాయి. అవినీతి రహిత సమాజం కోసం ప్రభుత్వాలిచ్చే నినాదాలు, వాగ్దానాలు శుష్కప్రియాలే! అవినీతికి ఇప్పుడున్న చట్టాలుచాలవంటూ కొత్తగా తెచ్చే సవరణలతో ఊదరగొట్టే ప్రభుత్వాలకు ఆ తర్వాత రోజువారీ వచ్చే సాధక బాధకాలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతం, రాజకీయ అలసత్వాలు కారణంగా అవినీతిపరులు చట్టాలకు దొరకకుండా రక్షణ పొందుతున్నారని విషయం ఎవరికీ తెలియంది కాదు. రెండు చేతులా ఎడాపెడా సంపాయిస్తే తప్ప తన కుటుంబాన్ని పోషించుకోలేమన్న బలహీనత లంచాల వైపు దృష్టి మరలుస్తుంది. ఉన్న అవకాశాల్ని వినియోగించుకుని రానున్న మూడు తరాలకు అవసరమైన ఆర్థిక వనరులను సంపాదించే యావ మరికొందరిని బల్ల కింద చేయిపెట్టే పరిస్థితులకు ప్రోధి కొలుపుతుంది. ఏదిఏమైనా ఎదుటివారి బలహీనతలను, అవసరాలని ఆసరాగా తీసుకొని మనది కాని రూపాయిని మన సొంతం చేసుకోవాలని ఆశించడం ధర్మం కాదని తెలుసుకున్న రోజున భారతీయులు అవినీతి లేని స్వచ్ఛ మానవులుగా కీర్తించబడతారు. అలాంటప్పుడే అవినీతి రహిత సమాజాన్ని చూడగలుగుతాం.



నేను మాట్లాడుతున్నప్పుడు నా దేశం మాట్లాడుతున్నదనే భావం ధ్వనించేలా మాట్లాడాలి.

స్వామి రామానందతీర్థ



మనం ఎంత నిజాయితీపరులం అయి ఉంటే, ప్రభుత్వం పరిపాలన అంత చక్కగా సాగుతుంది.

జఫర్సన్

# ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత

***తెలంగాణలో ఈ ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీ ఆమోదించింది. అయినా ఎమ్మార్పీఎస్ ఇంకా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది. వాస్తవంగా, వర్గీకరణను ప్రకటించే ముందు వర్గీకరణ కోసం ఇన్నేళ్లు పోరాడిన, వర్గీకరణ జరగటంపై ఆందోళన పడుతున్న పక్షాలతో ప్రభుత్వ బాధ్యులు ఒక కమిటీగా సమావేశమై, వర్గీకరణ డ్రాఫ్ట్‌ను వారి ముందు ఉంచి వారి అభిప్రాయాలను కూడా తీసు కుంటే ఆ కొద్ది అసంతృప్తికి కూడా అవకాశం లేకుండా ఉంటుంది. ఇక, ఇప్పుడు వర్గీకరణ జాతీయ స్థాయిలో కూడా జరగాలి. అలాగే ప్రైవేటు రంగంలో కూడా అమలు కావాలి. అందుకు కేంద్రమే తగిన చట్టాలు చేయాలి.***

డా ఎస్. తిరుపతయ్య

ఒక కుల ప్రాతిపదికన తప్ప 'పీడిత కులాలు' అనే ప్రాతిపదికన సర్దుబాటు స్వభావంతో ఆయా కులాలు ఐక్యమవటం అంత సులభం కాదని ఎస్సీ వర్గీకరణ నేర్పుతున్న మరో పాఠం. రాజకీయ నాయకులకు ఓట్ల లెక్కలు తప్ప న్యాయాన్యాయ విచక్షణ లేకపోవడాన్ని ఈ ఉద్యమం తేటతెల్లం చేస్తుంది. శాంతియుత పోరాటాల్లో లక్ష్యసాధన ఆలస్యమైనా, ఒక్కొక్కసారి ఓటమిపాలైనా, ప్రాణ నష్టం అతి తక్కువ అనేది కూడా వర్గీకరణ ఉద్యమం మరోసారి నిర్ధారిస్తున్నది. అదే సమయంలో, ఒక వివాదాన్ని పరిష్కరించుకోవటానికి ఇరుపక్షాల మధ్య ప్రజాతంత్ర చర్చలలేమి, రాజకీయ పార్టీల అవకాశవాదం, కోర్టుల నిర్లక్ష్యపూరిత తీర్పుల పర్యవసానాలేమిటో ఈ సమస్య ప్రస్థానం ఎత్తి చూపుతున్నది. ప్రజాస్వామికంగా సామాజిక, రాజకీయ, న్యాయస్థానాల స్థాయిలో పరిష్కరించాల్సిన ఒక సమస్య అక్కడ పరిష్కారం కానప్పుడు, అది తన పరిష్కారం కోసం చేరగూడని వారి దగ్గరికి కూడా చేరుతుంది. ప్రజల అభివృద్ధి ప్రమాణంగా కాక, సెంటిమెంట్ల ద్వారా మాత్రమే మనుగడ సాగించే ఫాసిజం ఆయాచితంగా కలిసివచ్చే వర్గాలను తనలో సంతోషంగా కలుపుకుంటుందని ఈ ఉద్యమం సంకేతం ఇస్తున్నది. ఎస్సీ కులాల వర్గీకరణ ఆకాంక్షకుకనీసం 50 ఏళ్ల ఉంటాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ప్రధానంగా ఈ రెండు కులాల మధ్య కాలక్రమంలో రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలను అందుకోవటంలో తేడాలు ప్రస్ఫుటంగా బయటపడ్డాయి. ఎస్సీలు తమ వాటా తమకు కావాలని కోరుతూ, తామే కాదు తమ కంటే ఇంకా వెనుకబాటులో ఇతర ఆశ్రితకులాలు ఉన్నాయని, దీనికి పరిష్కారంగా ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ చేయాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభించారు. ఆ ఉద్యమ ఫలితంగా 2000 సంవత్సరం నుండి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలైంది. అనంతరం ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల ధర్మాసనం, ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన చట్టం రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసింది. ఇదే తీర్పు ప్రకారం పంజాబ్‌లో 1975 నుండి ఎస్సీ కేటగిరీలో వర్గీకరణ జరిగి అమలవుతున్న చట్టం కూడా చెల్లకుండా పోయింది. 2004లో సుప్రీంకోర్టులో తమకు వ్యతిరేకంగా తీర్పు వచ్చిన తర్వాత ఎమ్మార్పీఎస్ కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కానీ ఆ తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయలేదు. పంజాబ్ ప్రభుత్వం పిటిషనర్‌గా 2010 నుండి సుప్రీంకోర్టులో పోరాడుతున్న ఫలితంగా ఎస్సీ వర్గీకరణ కేసు 2014లో ఐదుగురు న్యాయమూర్తుల మరో ధర్మాసనానికి చేరి, 2020లో ఎస్సీ/ఎస్టీలు అనే స్థూల వర్గాల్లో ఉప వర్గీకరణలను రాష్ట్రాలు చేసుకోవచ్చనే తీర్పువచ్చింది. అయితే గతంలో అంతే సంఖ్యలో గల ఐదుగురు జడ్జిల ధర్మాసనం అందుకు విరుద్ధంగా తీర్పు చెప్పి ఉన్నందున కేసును ఏడుగురు జడ్జిల ధర్మాసనానికీ బదిలీ చేయాలని 2020 నాటి బెంచ్, అదే తీర్పు ముగింపులో కోరింది. ఇదిలా జరుగుతుండగా 2009 ఎన్నికల నుండే బిజెపి దృష్టి తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఓటర్ల బలం ఉన్న ఎమ్మార్పీఎస్ మీదపడింది. ఎమ్మార్పీఎస్ కూడా రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కి సవరణ ద్వారానే ఈసమస్య పరిష్కారం అవుతుందనే ఆలోచనతో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలను ఒప్పించే పనిలో ఉంది. 2009 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మేం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. 2016 నవంబర్లో హైదరాబాదు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ఎంఆర్పీ



ఎస్ సభకు హాజరైన బిజెపి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు తాను మందకృష్ణను నరేంద్ర మోడీకి పరిచయం చేశాననీ, వర్గీకరణ కోసం రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెడతామనీ సభాముఖంగా ప్రకటించారు. అయితే, ఇన్నేళ్లపాటు అటువంటి ప్రయత్నమేదీ చేయకపోగా 2024 జులైలో ఒక పార్లమెంట్ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వర్గీకరణ విషయమై బిల్లు పెట్టే ఆలోచన ఏదీ తమకు లేదని ప్రకటించారు. ఈ కాలంలో, పంజాబ్ ప్రభుత్వం 2010లోనే వేసిన రివ్యూ పిటిషన్ కేసు వివిధ దశలు దాటుతూ నాలుగేళ్లుగా విస్తృత ధర్మాసనానికైకేంద్రం విజ్ఞప్తి కోసం ఎదురుచూస్తున్నది. 2022లో తాను పదవి విరమణ చేసే సమయానికి కొద్దిరోజులు ముందు ఎన్.వి. రమణ రెండేళ్ల కిందటే ఐదుగురు సభ్యుల బెంచి కేసును విస్తృత ధర్మాసనానికి బదలీ చేయాలని సూచించినా కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని సొలిసిటర్ జనరల్‌ని ప్రశ్నించవలసి వచ్చింది. అయినా కూడా వారు ఆ కేసును అలాగే సుప్తచేతనావస్థలో ఉంచారు. ఎస్సీల న్యాయమైన, ప్రజాస్వామిక ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలన్నీ తమ అవసరాలకే వాడుకున్నాయి. ఎస్సీలకు చేకూర్చిన ప్రయోజనంకంటే, వీరిఓట్ల ద్వారా వారు పొందిన ప్రయోజనమే ఎక్కువ. పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి ఆ విషయంలో ఏ పనీ చేయని బిజెపి తాజా కీలక ఎన్నికల సమయంలో ఎమ్మార్పీఎస్ ద్వారా తమ శిబిరంలోకి ఎస్సీల బదలాయింపు జరుగుతుందని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే 2024 ఫిబ్రవరిలో, ఈ కేసు ఏడుగురు జడ్జిల ధర్మాసనానికి బదలీ చేయించింది. రాజ్యాంగబద్ధంగా నిర్వహించాల్సిన చిన్న పనిని సకాలంలో నిర్వహించకుండా, అందులో తమకవసరమైన రాజకీయ, సామాజిక ప్రయోజనాలు నెరవేరుతాయని నిర్ధారించుకున్న తర్వాతనే ఆ మాత్రం పని చేశారు. ఈ దేశంలో వందలకొద్దీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు కలిసి దేశాన్ని హైందవ రాజ్యాం (హిందూ రాష్ట్ర) గా మార్చాలని దీర్ఘకాలిక లక్ష్యంతో పని చేస్తున్న విషయం తెలిసిందే. అటువంటి హైందవ రాజ్యంలో సనాతన ధర్మంను సమాజంలో పునఃప్రతిష్టించటం వారిలక్ష్యం. అందుకు సహాయకారిగా ప్రాచీన రాజ్యాంగం మనుస్మృతి ఉంటుంది. ఆ హైందవ రాజ్యంలో వర్ణ వ్యవస్థ ఉంటుంది, కుల వ్యవస్థ ఉంటుంది. ఎవరి వర్ణ, కుల ధర్మాలను వారు నిర్వర్తిస్తూ వారి కర్మానుసారం పని చేసుకుంటూ జీవించాల్సి ఉంటుంది. అందులో హక్కులు అడగటం (సామాజిక న్యాయంతో సహా) అనేది ఏదీఉండదు. అసలు హక్కులనేవే ఉండవు. ధర్మాలు, అంటే పౌరులు నిర్వర్తించాల్సిన కర్తవ్యాలు మాత్రమే ఉంటాయి. ఎస్సీ కులాల ప్రజలకు సంబంధించి కేంద్రం వేసిన ఈ చిన్న ముందడుగు తప్పకుండా వారి కల నెరవేరటానికి సహాయపడుతుంది. అయితే ఈ పని ప్రజాస్వామ్య పరిపాలన విధానంలో భాగంగా సహజంగా జరిగి ఉంటే మరింత బాగుండేది. అలాగే కేంద్రంలో ఉన్న పార్టీ, దానిని నడిపే శక్తులు దేశంలోని అట్టడుగు వర్గాల పట్ల పాటిస్తున్న వివక్షపూరిత వైఖరిని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఇప్పటివరకు, ఎమ్మార్పీఎస్ ఉద్యమం రాజకీయ పార్టీల నుండి చాలా వరకు స్వతంత్రంగానే నడిచింది. ఆయా పార్టీలు వర్గీకరణకు సహాయపడినా, పడకపోయినా ఎస్సీ జాతికి అదనంగా వచ్చిన నష్టం ఏమీ లేదు. ఇప్పుడిప్పుడే అణగారిన కులాల ప్రజలు ఆత్మగౌరవ జెండా ఎత్తుకుంటున్నారు. ఈ సందర్భంలో ఎస్సీప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మేధావులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణలో ఈ ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీ ఆమోదించింది. అయినా ఎమ్మార్పీఎస్ ఇంకా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది. వాస్తవంగా, వర్గీకరణను ప్రకటించే ముందు వర్గీకరణ కోసం ఇన్నేళ్లు పోరాడిన, వర్గీకరణ జరగటంపై ఆందోళన పడుతున్న పక్షాలతో ప్రభుత్వ బాధ్యులు ఒక కమిటీగా సమావేశమై, వర్గీకరణ డ్రాఫ్ట్‌ను వారి ముందు ఉంచి వారి అభిప్రాయాలను కూడా తీసుకుంటే ఆ కొద్ది అసంతృప్తికి కూడా అవకాశం లేకుండా ఉంటుంది. ఇక,ఇప్పుడు వర్గీకరణ జాతీయ స్థాయిలో కూడా జరగాలి. అలాగే ప్రైవేటు రంగంలో కూడా అమలుకావాలి. అందుకు కేంద్రమే తగిన చట్టాలు చేయాలి. •

# పేద విద్యార్థుల ఉన్నత విద్యకు మార్గం 'విద్యాశక్తి'

వి.వి రమణ

విద్య కోసం చేసే సంస్కరణలు,ప్రణాళికలు అనేవి భవిష్యత్ తరాలకు పెట్టుబడి లాంటివి. ఏప్రభుత్వమైనా తమ రాష్ట్రాలను మనస్ఫూర్తిగా అభివృద్ధి వైపు నడిపించాలంటే అక్కడ తలపెట్టే ప్రణాళిక అనేది రాబోవు భవిష్యత్ తరానికి పెద్ద భరోసాగా ఉండాలి అనేది సత్యవాక్కు. మరి ఈ మార్గాన్నే అనుసరించి ఆర్థిక బలహీనత కలిగిన అనగా ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గాన్ని సులభతరం చేయడానికి కృషి చేసే ఏ ప్రభుత్వమైనా రాష్ట్ర భవిష్యత్తుకు పునాది వేసినట్లేననే అభిప్రాయం కలగక మానదు. ఈ విధంగానే నేడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రూపకల్పన చేసిన విద్యాశక్తి అనే ప్రణాళిక నిర్ణయం అనేది అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శప్రాయమైనదనే అభిప్రాయం కలుగుతుంది. రాబోవు మన భవిష్యత్ తరాలైన మన విద్యార్థులు ఈ విద్యాశక్తిని ఆసరాగా తీసుకొని ఉన్నత సాంకేతిక విద్యవైపు పరుగులు తీయడానికి ఎంతో ఉపయోగకరమైనదని భావించవచ్చు. పేద, దిగువ మధ్యతరగతికి చెందిన విద్యార్థులు ఉన్నత సాంకేతిక విద్యలో చేరడానికి విద్యాశక్తి రూపకల్పన అనేది గొప్ప నిర్ణయం అని, విద్యావేత్తలు భావించే పరిస్థితి నెలకొన్నది. ఇప్పటివరకు కూడా దిగువ మధ్య తరగతి వారు పేదవారికి ఉన్నత విద్య అయినా బీటెక్, ఐఐటి,కొన్ని టెక్నికల్ కోర్సులు అనేవి అందని ద్రాక్షగా ఉన్న విషయం తెలిసిందే. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరిన పిదప వారికి ఉన్నత విద్యకు ఎటువంటి కోచింగ్ కూడా అక్కడ దొరకని పరిస్థితి ఉండేది. అంతేకాకుండా సంవత్సరం చివర పబ్లిక్ పరీక్షలు అయిన తర్వాత వారు ఒక నెల కోసం కోచింగ్‌కు వెళ్లాలంటే అది దూరభారంతోపాటు ఆర్థిక భారంగా ఉండే పరిస్థితులున్న సందర్భాలు ఆ విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలుగా భావించాల్సిన పరిస్థితిని గమనించవచ్చు. అప్పటికి వారుశక్తిని కూడగట్టుకుని ఒక నెలపాటు ప్రైవేట్ కోచింగ్‌కు వెళ్లినప్పటికీ ఆ నెల రోజులు అన్నదివారి ఎంట్రన్స్ పరీక్షలకు ఎంతమాత్రం ప్రాక్టీస్‌కు సరిపోదుఅనేది సత్యం. ఇలాంటి పరిస్థితుల వలన పేద విద్యార్థుల భవిష్యత్తు అంతా ఉన్నత విద్య అయినా టెక్నికల్ కోర్సులకు దూరంగా ఉండిపోవాల్సి వస్తున్నట్లుగా అర్థమవుతుంది. ముఖ్యంగా ఇలాంటి పరిస్థితులు పట్టణాలకు దూరంగా ఉన్నవారికి గిరిజన ప్రాంతాల వారికి ఎదురయ్యే ప్రధాన సమస్యగా చూడాల్సిన పరిస్థితి అని అభిప్రాయపడాలి. ఇలాంటి సమస్యలను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి విద్యాశాఖ సంస్కరణలో భాగంగా నేడు విద్య, ఐటీ శాఖ వారు పేద విద్యార్థులపై తమ ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులు ఇక మీదట ఉన్నత విద్యకు చేరువ అవ్వాలనే ఉద్దేశంతో వారికి, వారి కళాశాలలోనే ఉన్నత విద్య కోసం 'విద్యాశక్తి' అనే నామకరణంతో కోచింగ్ తరగతులను అందుబాటులోకి తీసుకురావడం అనేది గొప్ప నిర్ణయంగా విద్యావేత్తలు భావించాల్సిన తరుణమిది. ఇందులో భాగంగా మొదటగా వివిధ ప్రాంతాలలో సుమారుగా 1800 మంది విద్యార్థులకు చెన్నైలోని ఐఐటి ప్రొఫెసర్లతో ఆన్లైన్ క్లాసులు చెప్పించడం జరుగుతుంది. ఇది గత కొద్ది నెలలుగా స్థానిక అధ్యాపకుల పర్యవేక్షణలో నిత్యం తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కోచింగ్ విధానాన్ని విద్యాశాఖ వారు విద్యార్థుల భవితకు భరోసా ఇస్తున్నట్లుగా ఉన్నదని విద్యావేత్తలకు అభిప్రాయం కలుగుతుంది. అనగా రాబోయే రోజులలో మనం ఏ విద్యార్థి కూడా దూరాభారంతోగాని లేక ఆర్థిక పరిస్థితుల వలన గాని ఉన్నత సాంకేతిక విద్యను అందిపుచ్చుకోలేని పరిస్థితులు లేకుండా ఉండటానికి అవకాశం కలదని భావించవచ్చు. అంతేకాకుండా ఈ తరగతుల వలన ప్రభుత్వ అధ్యాపకులకు కూడా మంచి అవగాహన పెంపొందింపగా, రాబోవు రోజుల్లో మన అధ్యాపకుల ద్వారా అకాడమీ సంవత్సరం మొదలయ్యే రోజు నుండి వారివారి విద్యార్థులకు కోచింగ్ తరగతులు నిర్వహించుకోవడానికి అవకాశం ఏర్పడనున్నది. ఈ విధంగా చూసుకుంటే విద్యాశక్తి అనేది భవిష్యత్ తరానికి పెట్టుబడిగానే భావించాల్సిందే. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం లేనివారు నిరక్షరాస్యులతో సమానం అనేదినానుడి. ఈవిధంగా చూస్తే ఆంధ్రాలో టెక్నికల్ కోర్సులకు విద్యార్థుల సంఖ్య పెరిగి వారి స్కిల్స్‌ను డెవలప్మెంట్ చేసుకోగలరని, దానితో వారికి ఉపాధి పెరిగి నిరుద్యోగ సంఖ్య తగ్గుముఖం పట్టవచ్చు అనిపిస్తుంది. •

# ప్రజావాక్కు



## కేంద్రపాలన సాగడమే మంచి మార్గం

**మణిపూర్** ముఖ్యమంత్రి నోంగ్‌తోంబమ్ బీరెన్ సింగ్ రాజీనామా చాలా ఆలస్యమైంది. మే2023లో రాష్ట్రంలో మైతీస్, కుకీల మధ్య జాతి హింస చెలరేగిన తర్వాత అతని అసమర్థతపై ఎన్ని విమర్శలు వచ్చినా అతను 21 నెలల పాటు తన పదవికి వదులుకోవడానికి ఇష్టపడలేదు. చిట్టచివరకుప్రతిపక్షాలు రాష్ట్రప్రభుత్వంపైఅవిశ్వాస తీర్మానానికి ఒక రోజుముందు మాత్రమే అతను ఇక గత్యంతరంలేక రాజీనామా చేసాడు. మణిపూర్‌లో రెండు ప్రధాన వర్గాలమధ్య అసమ్మతి జ్వాలలను చల్లార్చకుండా, బీరెన్ సింగ్ తన మైతీ కమ్యూనిటీకి బహిరంగంగా మద్దతు తెలుపుతూ ఈ వివాదంలో పక్షపాత పాత్ర పోషించాడు. ఇరువర్గాల అభిప్రాయాలను విని అర్థం చేసుకోగల నాయకుడిని ఎన్నుకునే వరకు గవర్నర్‌లో కేంద్రపాలన సాగడమే మంచి మార్గం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## పొగాకు బోర్డును సాధించుకోవాలి

**తెలంగాణ** ప్రగతి వ్యవసాయ రంగంలోనే ఉందని పిస్తోంది. ఎందుకంటే తెలంగాణలోఎర్రభూములునల్ల భూముల మిశ్రమంగా తెలంగాణ భౌగోళి కథ ఉంది. అయితే ఈ భూముల మిశ్రమానికి పత్తి పొగాకు వంటి వాణిజ్య పంటలు కూడా ఆలావాలంగా ఉన్నది. జనగామలోని చాలా మండలాల్లో గత 40 సంవత్సరాలుగా పొగాకు సాగు చేస్తున్న నేపథ్యం ఉంది. తెలంగాణ కేంద్రంను అడగకుండానే ఎన్నికల ద్వారా పసుపు బోర్డ్ సాధించుకున్నట్లే పొగాకు బోర్డ్‌ను కూడా సాధించుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

## పూజారులను గౌరవించడం

**చిలుకూరి** బాలాజి దేవాలయ అర్చకులు రంగరాజన్ మీద రామరాజ్యం సైనికులు వచ్చి ఆర్థికసహాయం చేయాలని, అందుకు ఆయన దేవాలయ నిబంధనల ప్రకారం మాత్రమే తన ధర్మాన్ని నిర్వహిస్తానని చెప్పిన మీదట ఆసైనిక నాయకుడు చేయి చేసుకోవడం అమానుషం. ముఖ్యమంత్రితోబాటు ఇతరనాయకులు మిక్కిలి విచారం వ్యక్తం చేసారు. ఆలయ పూజారులు భక్తులకు భగవంతునికి అనుసంధానం చేసే మధ్య వర్తులు. వారిని గౌరవించడం మన సనాతన ధర్మం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## అవినీతిని అరికట్టాలి!

**రాష్ట్ర** ప్రభుత్వం ఐవిఆర్ఎస్ విధానంలో సేకరిస్తున్న అభిప్రాయాల ద్వారా రెవిన్యూ శాఖలో వేళ్ళూనుకున్న అవినీతి, అక్రమాలుబహిర్గతం అవుతున్నాయి. ఇటీవల ఎన్‌టిఆర్‌జిల్లా, కంచికచర్లలో లంచంతీసుకుంటూ తహసీల్దార్, విఆర్ఓ పట్టుబడ్డారు. రెవెన్యూ శాఖలో అవినీతికి రైతులు బెంబేలెత్తుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీల ద్వారా వస్తున్న ఫిర్యాదుల్లో సింహభాగం రెవెన్యూ అక్రమాలపైనే! క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టకపోతే ప్రభుత్వం ప్రజావిశ్వాసం కోల్పోవడంఖాయం. రెవెన్యూ మంత్రి గారు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ రైతుల ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి! పార్టీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

## కఠినంగా శిక్షించాలి

**కళ్లు** చెదరే ఉద్యోగం త్యాగం చేసి, దేవ సేవాకార్యాలకే జీవితాన్ని అంకితం చేసి, గుళ్ల లాభాల కోసం, వ్యాపారాల కోసం జరుతున్న ఈ రోజుల్లో హుండీలే తీసి, విఐపిలను సైతం క్యూలోనే నిలబెట్టి చిలుకూరి దేవుని పవిత్రతను దేవాలయ ప్రశస్త్యాన్ని కాపాడుతోన్న చిలుకూరి ప్రధాన పూజారిశ్రీ రంగరాజన్ గారి మీద దౌర్జన్యం చాలా అమానుషం. మతం,ధర్మం,దేవుని పేరుతో సౌమ్యాన్ని, సమరస్యాన్ని, ప్రేమను పంచే బదులు హింసను, దౌర్జ్యాలను ప్రోత్సహించే వారిని కచ్చితంగా కఠిన శిక్ష వేయవలసిందే. ఈ విషయంలో పార్టీ రహిత, మత రహిత, రాజకీయ రహిత, వ్యాపార రహిత ఏక కంఠంతో ఖండించి ఎటువంటి వాటిని సమూలంగా పెకిలించి వేయాలి. సమయం వచ్చినప్పుడు, తప్పనిసరి ఐయినప్పుడు దేవుని కొరకు ధర్మ సంస్థాపన కొరకు భక్తులే శిక్షింపవచ్చుననునది అందరి మనసులో మాట.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## పుస్తకాలపై ఆసక్తి పెంచాలి

**ఈ రోజుల్లో** యువత పుస్తకాలు చదవడం లేదు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం కొరకు ఇకిగై,ద సీక్రెట్, దిఅల్ కెమిస్ట్, ఆటమిక్ హాబిట్స్, కాంపౌండ్ ఎఫెక్ట్ వంటి పుస్తకాలు చదవాలి తెలుగు గీక్స్, తెలుగు బడి వంటివి చానల్స్ చూడాలి. గొప్ప వ్యక్తుల ఆత్మకథలు చదవాలి పుస్తకాలు చదవడం వలన తెలివితేటలు పెరుగుతాయి. ఆత్మ విశ్వాసం పెరుగుతుంది.

-పుట్లూరి రాంనర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆధ్యాత్మికంలో మృత్యుదారులు మార్చలేరా?

జయసూర్య

ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్యాత్మిక పర్యటనలకు ప్రచారం కల్పించి ప్రాధాన్యత యిస్తున్నాయి. అన్ని మతాలు సామాన్య జనావళిని పాప, పుణ్యాల విశ్వాసం మరింత పటిష్టపడే విధంగా ఆకట్టుకొంటున్నాయి. సమాజంలో ధార్మిక నైతికత పతనంచెందే స్థితిగతులలో, అత్యాధునికత, భగవదాశ్రయ ఉత్తేజంతో సమాజంలో అడుగులు వేస్తోంది. చారిత్రక, సాంస్కృతిక పర్యాటకం కంటే ప్రజలు ఆధ్యాత్మిక పర్యటనలకు మొగ్గచూపుతున్నారు. కాటికి కాళ్లు చాచుకొనే వృద్ధులకే ఒకప్పుడు ఆధ్యాత్మికత పరిమితం అయ్యే అవకాశాలుండేవి. ఇప్పుడు మహిళలు, యువత అత్యధిక సంఖ్యలో తీర్థయాత్రలకు పవిత్రస్నానాలకు, దేవాలయ సందర్శనలకు తమ సమయాన్ని, ధనాన్ని లెక్కచేయకుండా వినియోగిస్తున్నారు. ప్రస్తుత కేంద్రప్రభుత్వం 'ఒకే దేశం, ఒకే ప్రజ' లక్ష్యం సాధించే దిశలో అడుగులు వేస్తూ 'స్పిరిచ్యువల్ టూరిజం'ను ప్రోత్సహిస్తోంది. అయోధ్య శ్రీ రామమందిర ఆవిర్భావం నుంచి భారతజనావళి హృదయాలలో ఆధ్యాత్మిక ఉత్తేజం పెల్లుబుకుతోంది. రాష్ట్రప్రభుత్వాలు పుష్కరాలు, పండుగలు, వేడుకలు, మేళాలు వంటి ప్రత్యేక సందర్భాలలోనే కాకుండా, ఏటికి ఏడాది జనాన్ని కదిలించే విధంగా నదులకు హారతులు వంటి ఆలోచనలు అవలంబిస్తున్నాయి. ఉత్తర, దక్షిణ భారతావనిలో యాత్రాస్థలాలకు, ఆధ్యాత్మిక పర్యటన కేంద్రాలకు కొదువలేదు. కేంద్రప్రభుత్వం, రైల్వేశాఖ అతి వేగవంతమైన రైలు ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఆదాయం దండుకొంటోంది. పేదలు, మధ్య తరగతి ప్రజలు బస్‌లు, రైళ్లు ఆశ్రయిస్తుంటే, కొత్తగా సాంకేతికత సృష్టించిన సంపన్నత విమానయానం అందుకొంటోంది. ప్రభుత్వ ప్రోత్సాహం కారణంగా ఆధ్యాత్మిక ఆకర్షణలకు లోబడి కదులుతున్న పర్యాటక కుటుంబాలు ప్రైవేట్ వాహనాలు, లాడ్జిలు ఇతర వ్యాపారాభివృద్ధికి దోహదంగా ఉన్నాయి. మనదేశంలో దేవాలయాలు, పవిత్ర క్షేత్రాలు సహజంగా నదీతీరాలలో నెలకొని వుంటాయి. నదులు పవిత్ర స్నానాలకు, పాప పరిహారానికి, దైవ సందర్శనాలకు పూజనీయంగా విశ్వసించబడుతున్నాయి. వాహరాకపోకలలో రోడ్డుప్రమాదాలు శృతిమించుతున్నాయి. వినోద పర్యాటక ఆసక్తితో జలాశయాలలో, సముద్ర తీరాల బీచ్‌లలో, జలప్రవాహాలలో యువత కొట్టుకుపోతున్న ప్రమాద దుర్ఘటనలు తరచు సంభవిస్తున్నాయి. సరదాగా స్నానాలకు దాగిన యువకులు, విద్యార్థులు లోతు తెలియక, ఈతరాక తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారు. అపమృత్యు దుర్ఘటనలకు ఎందరో బలి అవుతున్నారు. హిందూమతానికి సంబంధించి ఎందరో దేవుళ్లు, దేవతలు, అమ్మవార్లు, ఏడాది పొడుగునా పర్వదినాలు, జాతరలు యాత్రాస్థలాలు కిక్కిరిసి



పోతున్నాయి. ప్రాచీన పురాణ ఆధ్యాత్మిక సంస్కృతి, ప్రత్యేకంగా పండుగలు, పర్వదినాలలో ఇహపరలక్ష్యసాధన, మొక్కులు తీర్చుకోవడం, పుణ్యక్షేత్ర సందర్శనం వ్యయభరితమైనా కొంత సులువైంది. ప్రస్తుత దైవవిశ్వాసం క్రమశిక్షణాయుత జీవితాన్ని ప్రసాదించి ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతన, దైవభీతితో సమాజ కల్యాణానికి దోహదపడాలి. కాని 21వ శతాబ్దంలో, మానవాళి ఎదుర్కొంటున్న ప్రకృతి వైపరీత్యాలు సామూహిక అపమృత్యు దుర్ఘటనలు, చార్ ధామ్ అనుభవాలు ఏం నేర్పుతున్నాయి? ఉత్తరాఖండ్ జలప్రళయాలలో వేలాది సంఖ్యలో యాత్రికులు మృత్యువాత పడటం, దైవసందర్శనం కోసం వెళ్లిన కుటుంబ సభ్యులు తిరిగి ఇల్లు చేరకపోవడం ఆ కుటుంబాలకు రంపపుకోత మిగులుతోంది. అదే విధంగా శబరిమలై, పుష్కరాలు, కుంభమేళాలు, పర్వదినాలలో దేవాలయ సందర్శనలలో తరచు తొక్కిసలాటలో నిస్సహాయంగా ప్రాణాలు కోల్పోతున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రాలు కేవలం విహారస్థలాలుగా భావిస్తూ ప్రకృతి, దైవంపట్ల విచ్చలవిడి స్వేచ్ఛగా వ్యవహరించడం, దైవంపట్ల అపరాధంగా భావించే అవగాహన కల్పించడంలో ప్రస్తుత సమాజం ఘోరంగా విఫలమవుతోంది. భగవంతుని పట్ల విశ్వాసాన్ని హృదయాలలో ఆవిష్కరించుతోంది. కాలానుగుణంగా నాగరిక ప్రపంచంలో మధ్యతరగతి కుటుంబాలలో ఆర్జనావకాశాలు పెరగడంతో,పర్యాటక ఉత్సాహం పెల్లుబుకుతోంది. యాత్రికుల సౌకర్యాలు, జీవనసంక్షేమం కోసం ప్రభుత్వాలు కోట్లు వినియోగిస్తున్నా అపమృత్యు సంక్షోభం తప్పడంలేదు. ఇటీవల తిరుపతి దుర్ఘటనలోను, మహాకుంభమేళాలో తొక్కిసలాటలో నిస్సహాయంగా అమాయక భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పవిత్ర పర్వదినాలలోని ముహూర్త ఘడియలలో నదిలోమునిగి పాపప్రక్షాళన చేసుకోవాలనే ప్రభుత్వప్రచారం కారణంగా భక్త్యావేశం, కుంభ మేళాలో కట్టలు తెంచుకుంది. మృతుల కుటుంబాలకు నష్ట పరిహారంగా ఆర్థికసహాయం అందించి చేతులు దులుపుకోవడం తప్పకేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ చేయలేకపోవడం ప్రతి మృత్యు సంక్షోభ విషాద దుర్ఘటనలో స్పష్టమవుతోంది. ప్రస్తుత సమాజంలో నేరప్రవృత్తి స్వేచ్ఛగా తాండవిస్తోంది. కుటుంబాలలో అత్యంత క్రూరంగా, మహిళలు హత్యలకు గురిఅవుతున్న పలుకథనాలు వినవస్తున్నాయి. యువతలో ఆత్మహత్యల శాతం పెరిగింది. వ్యక్తిగత, కుటుంబపరమైన ఘోరమరణాలతో ప్రభుత్వానికి సంబంధం అంటకట్టడం న్యాయంకాదు. కానిపవిత్ర పుణ్యస్నానాలకో, దైవసందర్శనానికో అత్యంత భక్తిప్రపత్తులతో తరలి వెళ్ళిన భక్తులు శవాలుగా మారటం, ఈ అపమృత్యు దుర్ఘటనలకు రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించక తప్పదు. రైలు ప్రమాదం సంభవిస్తే నైతికబాధ్యతగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా యిచ్చే లాల్‌బహదూర్ శాస్త్రీజీ వంటి వారు నేడులేరు. కాని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్, సాక్షాత్తు దైవాంశసంభూతునిగా రాజకీయాలలో కొనసాగుతున్నారు. స్పందించవలసిన నైతిక ఆదర్శనీయత కనుమరుగైందని భావించక తప్పదు. •

# మాఘపౌర్ణమి సందర్భంగా 1.83 కోట్లమంది పుణ్యస్నానాలు



## మహాకుంభ్‌నగర్‌లో పెరిగిన భక్తుల రద్దీ

## 46.25 కోట్లకుచేరిన కుంభమేళా భక్తులు

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 12:** ఉత్తరప్రదేశ్ ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్ మేళాలో మాఘపౌర్ణమి సందర్భంగా భక్తులు పోటెత్తారు. గంగ, యమున సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో బుధవారం తెల్లవారుజామునుంచే పెద్ద సంఖ్యలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఈక్రమంలో మధ్యాహ్నం రెండుగంటలవరకూ ఏకంగా 1.83 కోట్లమంది భక్తులు పవిత్ర స్నానాలుచేసినట్లు యూపి అధికారులు వెల్లడించారు. మాఘ పౌర్ణమి స్నానాలు బుధవారం సాయంత్రం 7.22 గంటలవరకూ కొనసాగాయి. సుమారు రెండునుంచి మూడుకోట్లమంది వరకూ పుణ్య స్నానాలుచేస్తారని యుపి ప్రభుత్వం అంచనా వేసింది. మరోవైపు కుంభమేళా ప్రాంతంలో సుమారు 15 కిలోమీటర్లమేర రద్దీనెలకొంది. భక్తులపై యుపిసర్కారు హెలికాప్టర్ల ద్వారా పూలవర్షం కురిపించారు. 25 క్వింటాళ్లపూలను భక్తులపై వెదజల్లారు. భక్తులరద్దీ రోజురోజుకూ పెరుగుతుండటంతో యుపి సర్కారు ప్రయాగ రాజ్ మొత్తం నోవెహికల్‌జోన్‌గా ప్రకటించింది. మాఘపూర్ణిమ మంగళవారం సాయంత్రం 6.55 గంటలకు ప్రారంభం అయి బుధవారం రాత్రి 7.22 గంటలకు ముగుస్తుంది. మంగళవారం తెల్లవారుజామునుంచి ఈ ప్రాంతాన్ని నోవెహికల్ జోన్‌గా ప్రకటించారు. అత్యవసర, నిత్యావసర సర్వీసుల వాహనాలుమాత్రమే అనుమతించారు. దీనితో యాత్రీకులు సంగమం వద్దకు సుమారు 8నుంచి పదికిలోమీటర్లమేర నడవాల్సి వస్తోంది. ఈనెల 8వ తేదీనుంచి మహాకుంభమేళాకు వెళ్లే దారులన్నీ 300 కిలోమీటర్ల వరకూ వాహనాలతో క్రిక్కిరిసిపోయాయి. పౌష్‌పూర్ణిమ సందర్భంగా జనవరి 13వ తేదీ మహాకుంభమేళా ప్రారంభించారు. ఫిబ్రవరి 26 శివరాత్రివరకూ ఈ కుంభమేళా కొనసాగనున్నది. దాదాపు 45 రోజులపాటు జరిగే ఈ మహాకుంభమేళాకు ప్రపంచం నలుమూలలనుంచి సుమారు 55కోట్ల మంది భక్తులువస్తారని యుపిప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకు తగినట్లు ఏర్పాట్లుచేసింది. ఇక అప్పటివరకూ 46.25 కోట్లమంది పుణ్య స్నానాలు ఆచరించారు.

ప్రయాగరాజ్ మొత్తం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసామని కుంభ్‌మేళా డిఐజి వైభవ్‌కృష్ణ చెప్పారు. ఈస్నానంతో కల్పవాసి దీక్ష ముగించుకుని సుమారు 10 లక్షలమంది తిరుగుప్రయాణం అవుతారు. దీనితో వారంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పార్కింగ్‌స్థలాలు మాత్రమే వినియోగించాలని అధికారులు కల్పవాసీలకు విజ్ఞప్తిచేసారు. సిఎం యోగి ఆదిత్యనాథ్ తన నివాసంనుంచి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఆయనవెంట డిజిపి ప్రశాంత్‌కుమార్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి సంజయ్‌ప్రసాద్ సిఎం కార్యాలయ అధికారులున్నారు. మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే తన సతీమణితోకలిసి త్రివేణి సంగమంలో పుణ్యస్నానంచేసారు. ప్రయాగరాజ్‌కు ముందురోజే వచ్చిన ఆయన సాధారణ యాత్రికుడిగా పడవపై సంగమం వద్దకు చేరుకుని పూజలునిర్వహించారు.



## రష్యాతో భూభాగం మార్పిడికి సిద్ధమే.. అయితే..!

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**క్యీవ్, ఫిబ్రవరి 12:** రష్యాతో భూభాగం మార్పిడికి తాము సిద్ధమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అయితే రష్యా ఉక్రెయిన్ భూభాగాలను విడిచిపెడితే తమ అధీనంలో ఉన్న కుర్స్క్‌ను వారికి అప్పగిస్తామని షరతు విధించారు. వాటిలో ఏఏ భూభాగాలను తిరిగి తీసుకుంటారన్న మీడియా ప్రశ్నలపై తమ భూభాగాలన్నీ ముఖ్యమైనవేనని అన్నారు. ఏవి తిరిగి తీసుకోవాలనే విషయంపై చర్చల అనంతరం నిర్ణయం తీసుకుంటామని అప్పటి వరకూ చూద్దామని బదులిచ్చారు. తాము అనుకున్నది జరగాలంటే రష్యా ఉక్రెయిన్‌ల మధ్య చర్చలుజరిగేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృషిచేయాలనికోరారు. అమెరికాకు చెందిన సంస్థలకు ఉపయోగపడే పునర్నిర్మాణ ఒప్పందాలు చేసుకుంటునానమని జెలెన్‌స్కీ అన్నారు. తమవద్ద అరుదైన ఖనిజనిల్వలు అధికంగా ఉన్నాయని వాటివల్ల అమెరికా కంపెనీలకు ఎక్కువ లాభాలు వస్తాయాన్నరు. ఉక్రెయిన్‌లోనూ ఉద్యోగాలు సృష్టించవచ్చని తెలిపారు. 2014లో రష్యా క్రిమియాను స్వాధీనంచేసుకుంది. అనంతరం డోనెస్క్, ఖర్సన్, లుహాన్స్క్, జపోరిజ్జియా ప్రాంతాలను తన నియంత్రణలోకి తీసుకుంది. అయినప్పటికీ వాటిపై మాస్కోకు పూర్తి నియంత్రణలేదు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య యుద్ధం ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమారు పేర్కొన్నారు.

ఈ క్రమంలో ఇటీవలే ట్రంప్ మాట్లాడుతూ ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో భాగం కావచ్చు కాకపోవచ్చు అని అన్నారు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య పోరాటాన్ని ఆపేందుకు యత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్‌ను త్వరలో క్యీవ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఇక అమెరికా ఉపాధ్యక్షుడు జెడీవాన్స్ వచ్చేవారం మ్యూనిచ్‌లో జెలెన్‌స్కీతో భేటీ అవుతారని అక్కడి అదికారి తెలిపారు. ఇటీవలే తాను పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్‌కోరుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయానికి 500 మిలియన్ డాలర్ల డీల్‌నుప్రతి పాదించగా అందుకు వారుసైతం అంగీకరించారని చెప్పారు. తమకు ఖనిజాలు లభిస్తే ఆదేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు.

## ప్యాంట్ జేబులో పేలిన సెల్‌ఫోన్

**బ్రాసిలియా(బ్రెజిల్),ఫిబ్రవరి 12:** సాంకేతిక లోపాలతో మొబైల్‌ఫోన్లు కూడా చేతిలో ఉండగానే పేలిపోతున్నాయి. మరీ ముఖ్యంగా ఛార్జింగ్ సమయంలో ఫోన్లు పేలిన ఘటనలుచూసాం. అయితే బ్రెజిల్‌లో ఒక మహిళ ఫ్యాంటుజేబులో సెల్‌ఫోన్ పేలిపోయిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆమహిళ తన భర్తతోకలిసి సూపర్‌మార్కెట్‌లో షాపింగ్‌చేస్తోంది.

ఆ సమయంలో సెల్‌ఫోన్‌ను బ్యాక్‌పాకెట్‌లో పెట్టుకుంది ఒక్కసారిగా ఫోన్ పేలడంతో మంటలు వచ్చాయి. ఈ ప్రమాదంలో ఆమె నడుము భాగానికి చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. సూపర్‌మార్కెట్ సిసిటివి కెమేరాల్లో ఈ ఘటన మొత్తం రికార్డయి నెట్టింట వైరల్ అయింది.

## నర్సింగ్‌కళాశాలలో ర్యాగింగ్



### ప్రైవేటుపార్టులపై డంబెల్స్ వేలాడదీత

### సీనియర్ల అకృత్యాలు భరించలేక పోలీసులకు ఫిర్యాదు

**కొట్టాయమ్(కేరళ),ఫిబ్రవరి 12:** కేరళలోని ప్రభుత్వవైద్యకళాశాలలో సీనియర్లు చేస్తున్న రాగింగ్ దురాగతం ఎట్టకేలకు బయటపడింది. ఐదుగురు మూడోసంవత్సరం నర్సింగ్ విద్యార్థులను ఇందుకు సంబంధించి జూనియర్లను నెలలతరబడి ర్యాగింగ్‌చేస్తున్నారని ఆరోపణలపై అరెస్టు చేసారు. జూనియర్లను నగ్నంగాచేసి ప్రైవేటు పార్టులనుంచి వ్యాయామం చేసే డంబెల్స్‌ను వేలాడదీయడం, జామెట్రీ బాక్స్‌లోని వస్తువులతో రక్తం వచ్చేటట్లు హింసించడం వంటిచర్యలకు పాల్పడ్డారని పోలీసు దర్యాప్తులో తేలింది. మూడునెలలుగా సాగుతున్న ఈ దురాగతాలతో జూనియర్లు భౌతిక హింసకు గురికావడంతోపాటు మానసిక వేదనకు లోనయినట్లు వారు ఫిర్యాదుల్లో వివరించారు. కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్‌కళాశాలలో తిరువనంతపురానికి చెందిన ముగ్గురు మొదటిసంవత్సరం విద్యార్థులు స్థానిక పోలీసులకు ఫిర్యాదులుచేసారు. మూడునెలలుగా గత ఏడాది నవంబరునుంచి తమపై జరుగుతున్న అకృత్యాలను పోలీసులకు మొరపెట్టుకున్నారు. ఈ ఫిర్యాదుతో యాంటిర్యాగింగ్ చట్టం కింద వారిని సస్పెండ్‌చేయడంతోపాటు అరెస్టులుకూడాచేసారు. మొదటి సంవత్సరం విద్యార్థులను బలవంతంగా నగ్నంగా ఉంచి నిలెబట్టేవారని వారి సీనియర్లు ప్రైవేటు పార్టులకు డంబెల్స్ వేలాడదీసేవారని అన్నారు. పదునైన ఆయుధాలతో వారిని గాయపరిచేవారని జామెట్రీబాక్స్‌లోని కంపాస్ సాయంతో మరింతగా హింసించేవారని పోలీసులుసైతం తెలిపారు. గాయాలకు లోషన్లు రాసి మరింత నొప్పి కలిగేటట్లు బాధించేవారని బాధితులు అరుస్తుంటే అలోషన్ కూడా వారినోట్లోపోసేవారని పోలీసులకు వివరించారు.

ఈ దురాగతం మొత్తం చిత్రీకరించి ఎవరికి చెప్పినా తీవ్రపరిస్థితులు ఉంటాయని చెప్పారు. అంతేకాకుండా సీనియర్లు వారినుంచి రెగ్యులర్‌గా సొమ్ములు డిమాండ్‌చేస్తూ లాక్కునేవారని మద్యంకొనుగోలుకు వారే డబ్బులివ్వాల్సి వచ్చేదని, ఎవరు తిరస్కరించినా వారిని కొట్టేవారని పోలీసుల ఫిర్యాదులో వివరించారు. ఒక విద్యార్థి ఈ వేధింపులు భరించలేక ఆతని తండ్రికి చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదుచేయాలని ఒత్తిడిచేయడంతో ఇపుడు పోలీస్ కేసు నమోదుచేసారు. ప్రస్తుతం ఐదుగురూ పోలీస్ కస్టడీలో ఉన్నారు. అంతకుముందే 15 ఏళ్ల స్కూలు విద్యార్థిని తోటి విద్యార్థులు వేధించడంవల్లనే ఆత్మహత్యచేసుకున్నాడని ఆతడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన కొద్దిరోజులకే మళ్లీ ఈ అకృత్యాలు వెలుగులోకి వచ్చాయి.



## రాజ్యసభకు కమల్‌హాసన్?

### సీటు కేటాయించనున్న డిఎంకె

**చెన్నై, ఫిబ్రవరి 12:** సీనియర్ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే చర్చ తమిళనాట జోరుగా నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటించిన ఆయన డిఎంకె అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో మొత్తం 39 సీట్లను కూటమి కైవసం చేసుకుంది. దీంతో ఆయన్ను పెద్దల సభకు నామినేట్ చేయాలని డిఎంకె భావిస్తోందన్నది ఆ ప్రచారం సారాంశం. ఈ యేడాది జూన్‌లో రాజ్యసభనుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి. అయితే ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డిఎంకె అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ ఉన్నారు. తాజాగా బుధవారం తమిళనాడు మంత్రి పికె శేఖర్‌బాబు కమల్‌హాసన్ నివాసానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. మరోవైపు కమల్ పార్టీ మక్కల్ నీది మయ్యమ్ ప్రతినిధి మురళి అప్పాస్ తమ పార్టీకి ఓ రాజ్యసభ సీటు దక్కబోతోందనే విషయాన్ని ధృవీకరించారు. అయితే అది ఎవరనేది పార్టీ అధ్యక్షుడు కమల్‌హాసనే నిర్ణయిస్తారని తెలిపారాయన. శేఖర్‌బాబుతో కమల్ జరిపిన చర్చల సారాంశాన్ని ఆయన మీడియాకు వివరించేందుకు నిరాకరించారు. 2018, ఫిబ్రవరి 21వ తేదీన కమల్‌హాసన్ ఎన్ఎంఎంపార్టీని మధురైలో స్థాపించారు. అప్పటి నుంచి ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ప్రభావం చూపలేకపోయింది.

2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆయన పోటీ చేసినప్పటికీ, ఆశించిన ఫలితం సాధించలేకపోయింది. అయితే ఓటు షేర్ మాత్రం 3.72 శాతం దక్కించుకుంది. మరీ ముఖ్యంగా చెన్నై, కోయంబత్తూరు, మధురైలో భారీగా ఓట్లు పడ్డాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసినా ఒక్క సీటు గెలవలేకపోయింది. కోయంబత్తూరులో పోటీ చేసిన కమల్ బిజెపి అభ్యర్థి వనతి శ్రీనివాసన్ చేతిలో ఓటమి పాలయ్యారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసినా ఒక్క సీటు గెలవలేపోయింది.

## రిటైల్ ద్రవ్యోల్బణం 4.31శాతం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** రిటైల్‌ద్రవ్యోల్బణం జనవరి నెలలో 4.31శాతానికి దిగివచ్చింది. ఆహార ఉత్పత్తులదరలు తగ్గుముఖం పట్టడంతో ద్రవ్యోల్బణం కూడా కొంతమేర దిగివచ్చింది. వినియోగరంగధరల ఆధారితసూచీ రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరులో 5.22శాతం, అదేగత ఏడాది జనవరిలో 5.1శాతంగా నమోదయింది. ఆహార ఉత్పత్తుల విభాగంలో 6.2శాతంగా ఉంది.

డిసెంబరులో 8.39శాతంనుంచి కొంత మేర దిగివచ్చింది. అదే గత ఏడాది జనవరిలో 8.3శాతంగాఉంది. రిటైల్‌ద్రవ్యోల్బణం నాలుగు శాతానికి అటూ ఇటూగా నమోదవుతుందని, రెండుశాం మార్జిన్‌తో అందుబాటులోనే ఉంటుందని ఆర్‌బిఐ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## పాక్‌లో నాకు మరణశిక్ష వేస్తారేమో!



### మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** ఎవరో ఫేస్‌బుక్‌లో పెట్టినపోస్టుకారణంగా పాకిస్థాన్‌లో తనకు మరణశిక్ష విధించాలని చూస్తున్నారని మెటా సిఇఒ జుకర్‌బర్గ్ వ్యాఖ్యానించారు. ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లో ఫేస్‌బుక్ సంస్థపై నమోదయిన దావా గురించి వెల్లడించారు. వివిధ దేశాల్లో మనం అంగీకరించని చాలా చట్టాలున్నాయి. పాకిస్థాన్‌లో నాకు మరణశిక్ష విదించాలంటూ ఎవరో దావావేసారు. ఎవరో ఫేస్‌బుక్‌లో దేవుడిని అవమానిస్తూ ఉన్న చిత్రాలను పోస్టుచేయడమే అందుకుకారణం. ఇది ఎక్కడివరకూ వెళుతున్నదో తెలియడంలేదు. ఆదేశానికి అసలు వెళ్లాలని కూడాలేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. భావప్రకటనస్వేచ్ఛతో పాటు వివిద దేశాల్లో పాటించే సాంస్కృతిక విలువలపై నిబంధనలున్నాయి. దీనితో యాప్‌లోని చాలా కంటెంట్‌ను అణిచివేయాల్సి వస్తోంది. ఆయా దేశాల ప్రభుత్వాలు సైతం మమ్మల్ని జైలులో పడేసేంత శక్తివంతంగా నిబంధనలు ఉంటాయి. విదేశాల్లో ఉన్న అమెరికన్ టెక్ కంపెనీలను రక్షించడంలో అమెరికాప్రభుత్వం సాయం అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గత ఏడాదిప్రారంభంలో జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా ఎక్స్, ఫేస్‌బుక్‌తో సహా పలు సామాజిక మాధ్యమాలపై పాకిస్థాన్ నిషేధం విదించింది బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులు తమ దేశ వ్యతిరేక కార్యకలాపాలను వ్యాప్తిచేసేందుకు వీటిని ఉపయోగిస్తున్నట్లు పాక్ ఆరోపిస్తూ వీటినినిషేదించింది.

## హైకమాండ్‌కు జవాబిస్తా.. తొందరేమీలేదు!

### హర్యానా మాజీ మంత్రి అనిల్‌విజ్



**చండీగఢ్, ఫిబ్రవరి 12:** హర్యానాలో అధికారంలో ఉన్న బిజెపి మంత్రి అనిల్‌విజ్‌కు పార్టీ హైకమాండ్ సంజాయిషీనోటీస్ జారీచేసింది. హర్యానా బిజెపి అద్యక్షుడు మోహన్‌లాల్ బడోలి, ముఖ్యమంత్రి నయాబ్‌సైనిలపై ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీ విధానం, అంతర్గత క్రమశిక్షణకు విరుద్ధమని పేర్కొంది. ఈ నోటీస్‌కు మూడురోజుల్లో సమాధానం ఇవ్వాలని బిజెపి ఆదేశించింది. బిజెపి హైకమాండ్ మంగళవారం పంపిన షోకాజ్ నోటీస్‌పైమంత్రి అనిల్‌విజ్ స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ త్వరలోనే పార్టీ హైకమాండ్‌కు జవాబిస్తానన్నారు. బెంగళూరునుంచి తిరిగి వచ్చా. ముందుగా ఇంటికివెళ్తా చన్నీళ్లతో స్నానం చేస్తా, రోటీ తింటా ఆ తర్వాత కూర్చుని షోకాజ్ నోటీసుకు సమాధానం రాసి పంపుతా అని అన్నారు. మరోవైపు బిజెపిలో సీనియర్ నాయకుడు అయిన అనిల్‌విజ్ గతంలోకూడా సొంతపార్టీతోపాటు కొందరు నాయకులపై తీవ్ర విమర్శలుచేసారు. అలాగేవివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. ఈ క్రమంలో హర్యానాలో రెండోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడినపుడు ఆయనకు మంత్రి పదవిరాలేదు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ రాష్ట్రపతి కుమారుడు!

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 12:** మాజీ రాష్ట్రపతి దివంగత నేత ప్రణబ్‌ముఖర్జీ కుమారుడు లోక్‌సభ మాజీ ఎంపి అభిజిత్ ముఖర్జీ తిరిగి కాంగ్రెస్ పార్టీలోచేరారు. నాలుగేళ్ల తృణమూల్‌కాంగ్రెస్‌లో ఉన్న ఆయన బుధవారం పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ వ్యక్తి కాంగ్రెస్‌లోకే తిరిగి వస్తాడు. అది సహజం. కాంగ్రెస్‌ను వీడటం ఒకపొరపాటు. నేను చింతిస్తున్నా అని అన్నారు. ఇంజినీర్ అయిన అభిజిత్‌ముఖర్జీ రాజకీయాల్లోకి రాకముందు ప్రధాన కార్పొరేట్‌సంస్థల్లో పనిచేసారు. తండ్రిప్రణబ్‌ముఖర్జీ రాష్ట్రపతి అయిన తర్వాత 2012లో బెంగాల్‌లోని జాంగిపూర్‌నుంచి ఎంపిగా ఎన్నికయ్యారు. 2014లో బిజెపి అఖండ విజయం సాధించినపుడు కూడా ఆస్థానం నిలుపుకున్నారు. అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో టిఎంసికి చెందిన ఖలీలుర్‌రెహామాన్‌చేతిలో ఆయన ఓడిపోయారు. మరోవైపు 2021 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘనవిజయం సాధించిన తర్వాత అభిజిత్ ముఖర్జీ ఆపార్టీలోచేరారు. బిజెపిని నిలువరించడం ఒక్క మమతా బెనర్జీకి మాత్రమే సాధ్యమనికితాబునిచ్చారు ఆలా చాలాకాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న తనకు ప్రాథమిక సభ్యత్వం తప్ప ఏ పదవీలేదా ఏపాత్ర ఇవ్వలేదని ఆరోపించారు. అయితే తృణమూల్‌లో కూడా ఆయనకు ఎలాంటి పదవి దక్కలేదు. దీనితో ఆయన మళ్లీకాంగ్రెస్‌పార్టీలోకే వచ్చేసారు.

## అయోధ్య రామాలయ ప్రధాన పూజారి కన్నుమూత



**అయోధ్య, ఫిబ్రవరి 12:** అయోధ్యరామాలయ ప్రధానపూజారి ఆచార్య సత్యేంద్రదాస్(85) కన్నుమూసారు. బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో ఇటీవలే ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూనే తుదిశ్వాస విడిచారు. కొంత కాలంగా ఆయనకు ఆరోగ్యం సజావుగా లేకపోవడంతో లక్నోలోని ఆసుపత్రిలోచేర్పించారు. సత్యేంద్రదాస్ మధుమేహం, బిపితో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో ఆయన పరిస్థితి విషమించిందని వారం రోజులుగా మృత్యువుతో పోరాడుతూ బుధవారం ప్రాణాలు కోల్పోయారని వైద్యులు తెలిపారు. సత్యేంద్రదాస్ అంత్యక్రియలను గురువారం అయోధ్యలోని సరయూ నది తీరంలో నిర్వహించనున్నట్లు ఆయన శిష్యుడు ప్రదీప్‌దాస్ వెల్లడించారు. 1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ సత్యేంద్రాస్ తాత్కాలిక రామమందిరానికి పూజారిగా ఉన్నారు. ఆ సమయంలో ఆయనే విగ్రహాలను సమీపంలోని ఫకీర్ మందిర్‌కు తీసుకెళ్లారు. కూల్చివేతల అనంతరం ఆవిగ్రహాలను మళ్లీ రామజన్మభూమికి తీసుకొచ్చి తాత్కాలిక మందిరంలో ఉంచారు. సత్యేంద్రదాస్ 20 ఏళ్లవయసులో నిర్వాణి అఖాడాలో చేరి ఆధ్యాత్మిక దీక్ష తీసుకున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సమయంలో కీలకభూమిక పోషించారు. ప్రస్తుతం రామాలయ ప్రధాన పూజారిగా వ్యవహరిస్తున్నారు.

## ఢిల్లీ అల్లర్లలో మాజీ ఎంపి సజ్జన్‌కుమార్‌కు శిక్ష



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** కాంగ్రెస్ మాజీ ఎంపి సజ్జన్‌కుమార్‌కు ఢిల్లీకోర్టు శిక్ష విదించింది. సిక్కువ్యతిరేక అల్లర్లలో సరస్వతి విహార్‌ప్రాంతంలో ఇద్దరు వ్యక్తుల హత్యలో సజ్జన్‌కుమార్‌ప్రమేయం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఆయనకు శిక్ష ఖరారుచేసిన న్యాయమూర్తి తదుపరి వాదనలు ఈనెల 18వ తేదీ వింటామని వాయిదావేసారు. ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత బుధవారం తీర్పు వెలువరించారు. తీహార్ జైలునుంచి సజ్జన్ కుమార్‌ను భారీ బందోబస్తు మధ్య కోర్టులో హాజరుపరిచారు. జస్వంత్‌సింగ్; ఆయన కుమారుడు తరుణ్‌దీప్‌సింగ్‌లను 1984 నవంబరు ఒకటవ తేదీ హత్యచేసిన కేసులో సజ్జన్‌కుమార్‌ను ఆనాడు పోలీసులు నిందితునిగా చేర్చారు.

పంజాబీబాగ్ పోలీస్ స్టేషన్ ఈకేసును రిజిస్టరుచేసినప్పటికీ తర్వాత సిట్ ఈ దర్యాప్తును టేకోవర్‌చేసింది. 2021 డిసెంబరు 16న కోర్టు సజ్జన్‌కుమార్‌పై అభియోగాలునమోదుచేసి కేసునమోదుకు ప్రాథమిక ఆధారాలున్నాయని ఆరోపించింది. సాయుధులయిన గుంపు మారణాయుధాలతో భారీ ఎత్తున హింసకు పాల్పడ్డారని, సిక్కులు నివసించే ప్రాంతాల్లో భారీ ఎత్తున విధ్వంసానికి పాల్పడ్డారని అభియోగాలునమోదుచేసారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం ఈ అల్లర్లు చెలరేగాయి. జస్వంత్ భార్య ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసునమోదుచేసారు. తనభర్తను, కుమారుడిని హత్యచేయడంతోపాటు తన విలువైన వస్తువులన్నీ దోచుకుపోయారని, తర్వాత తన ఇంటిని తగులబెట్టారని ఆమె ఆరోపించింది. కుమార్‌పై విచారణ చేసిన కోర్టు ఆయన ఈహత్యల్లో ప్రమేయం ఉందనడానికి ఆధారాలున్నాయని ఆయన హత్యలో భాగస్వామి కానప్పటికీ అల్లరిమూకలను ప్రేరేపించి విధ్వంసాలకు పాల్పడటానికి కారకులయ్యారని కోర్టు అభిప్రాయపడింది.

## ఢిల్లీ మేయర్ పదవిపై కన్నేసిన బిజెపి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన బిజెపి ప్రభుత్వం ఏర్పాటుపై శ్రద్ధచూపించింది. దీనికి తోడు ఇపుడు ఢిల్లీ మేయర్‌ను కూడా చేజిక్కించుకునేందుకు కసరత్తులుప్రారంభించింది. ఢిల్లీ కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకోవడంద్వారా ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పరిచినట్లవుతుందని బిజెపి భావిస్తోంది ఇందుకోసమే ఇపుడు మేయర్ పదవిపై దృష్టిపెట్టింది. ఆమ్ ఆద్మీపార్టీ గత మేయర్ ఎన్నికల్లో విజయం సాధించింది. కేవలం మూడు ఓట్లమెజార్టీతోనే బిజెపిపై విజయం సాధించింది. ఇపుడు బిజెపి అత్యంత సులువుగా తమ కౌన్సిలర్‌ల నుంచి మేయర్‌ను గెలిచే అవకాశం ఉందని బిజెపి నాయకులు పేర్కొంటున్నారు. ఎంసిడిలో ఉన్న 14 మంది నామినేటెడ్ సభ్యుల్లో ఇపుడు పది మందివరకూ వస్తారని నేతలు చెపుతున్నారు. ఆప్‌కు నలుగురు మాత్రమే అవకాశం ఉంది. ఆప్‌కు 121 మంది కౌన్సిలర్లు ఉన్నారు. మొత్తం 120మంది కౌన్సిలర్లలో ఎనిమిది మంది ఇపుడు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2022 ఎంసిడి ఎన్నికల్లో ఆప్ 134 వార్డుల్లో గెలిచింది. బిజెపి 104 మంది సభ్యులే వచ్చారు. ఇపుడు బిజెపి మేయర్‌కనుక వస్తే ఢిల్లీలో ఇకపై ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వమే నడుస్తుందని బీజెపి నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు.



# ముగిసిన శ్రీ బాల రావమ్మ మాఘ పౌర్ణమి తిరునాళ్ళు.

## ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు

ఆగిరిపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :ఆగిరిపల్లి, తోటపల్లి, కనసానపల్లి గ్రామాలలోని వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ అమ్మవారి మాఘ పౌర్ణిమ తిరునాళ్ల మహోత్సవములు వైభవంగా ముగిశాయి. బుధవారం వేకువ ఝామునుండి మహిళలు పెద్ద ఎత్తున హాజరై పాలు పొంగళ్ళు జరిపి అమ్మవారిని దర్శించి దేవస్థాన కమిటీ చే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, అనంతరం అన్న వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. సాయంత్రం వృద్ధులు పెద్ద ఎత్తున హాజరై దేవస్థానం కమిటీతో ఏర్పాటు చేసిన పౌరాణిక నాటకాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఆగిరిపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రావు నేతృత్వంలో మూడు గ్రామాల్లోనూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎల్ఎంహెచ్చీలు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. తిరునాళ్లు కు వచ్చే భక్తులకు ట్రాఫిక్ పరంగాను, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూజివీడు డిఎస్పి ప్రసాద్ పర్యవేక్షణలో నూజివీడు గ్రామీణ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో, ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఏలూరు జిల్లా వ్యాప్తంగా 638 సెల్ ఫోన్లు రికవరీ

ఏలూరు క్రైమ్, ఫిబ్రవరి 12,ప్రభాత వార్త : ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, ఐ.పి.ఎస్., నేతృత్వంలో %జజూ% పోలీసులు, సైబర్ క్రైమ్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా, గత మూడు నెలలో దొంగిలించబడిన మరియు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ల ను జిల్లా టోల్ ఫ్రీ నెంబర్ మరియు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (CEIR) పోర్టల్‌ని ఉపయోగించి, 14 వ ధపా లో భాగంగ ఇప్పటి వరకు 638 మొబైల్ ఫోన్ల రికవరీ చేసినారు వాటి యొక్క విలువ రూ. 76,56,000/- ఈ మొబైల్ ఫోన్ లను ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్ జిల్లా, అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, విశాఖపట్నం, తూర్పుగోదావరి, విజయనగరం, విశాఖ, తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రదేశాలలో ప్రస్తుత యూజర్స్ నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇప్పటివరకు స్వాధీనం **చేసుకున్న సెల్ ఫోన్ యొక్క వివరాలు :**

మొదటి ధపా నుండి 14 వ ధపా వరకు పోయిన సెల్ ఫోన్లు 2398 రికవరీ చేసినట్లు వాటి యొక్క విలువ సుమారు రూ. 4,06,39,684/- దొంగిలించబడిన వస్తువులను కొనుగోలు చేయడం లేదా విక్రయించడం శిక్షార్హమైన నేరం కాబట్టి వాటిని నివారించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వారిపై సెక్షన్ 317 భారతీయ న్యాయ సంహిత 2023 ప్రకారం కేసు నమోదు చేయబడును, 3 సంవత్సరాలు వరకు జైలు శిక్ష విధించబడును.

**మీ వస్తువులను కాపాడుకోండి, అప్రమత్తంగా ఉండండి..** వ్యక్తులను బ్లాక్ మెయిల్ చేసేందుకు అనుచిత వీడియో కాల్స్ వంటి ఎత్తుగడలతో మోసగాళ్లు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ప్రజలకు సూచించారు. UPI మోసాలకు వ్యతిరేకంగా మరియు పౌరులు తమ మొబైల్ పరికరాలను ముఖ్యంగా అనుమానాస్పద లింక్‌లను నివారించడం ద్వారా జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రజలు తాము పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఫోన్‌లను వారి



సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో CEIR పోర్టల్ ద్వారా వెంటనే రిపోర్ట్ చేయమని కోరడమైనది. ఇది దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో అందుబాటులో ఉంది. దొంగిలించబడిన ఫోన్‌ల దుర్వినియోగాన్ని నిరోధించడానికి మరియు రికవరీ ప్రయత్నాలను వేగవంతం చేయడానికి CEIR పోర్టల్ సహాయపడుతుందని ఆయన నొక్కిచెప్పారు. సైబర్ క్రైమ్ సంబంధిత విషయాల కోసం, ఆలస్యం చేయకుండా ఫిర్యాదు చేయడానికి 1930కి కాల్ చేయాలని లేదా %ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజవతీఅఎవత్ .అఅ% ని సందర్శించాలని ఆయన ప్రజలకు సూచించారు.

**నివారణ చర్యలు :**

సెల్ఫోన్ నేరస్థులు మరియు అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్ల ప్రతి రోజు నేరలు బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లు బ్యాంకులు, ఎటిఎం లు, రైతు బజార్లు రద్దీ ప్రదేశాలలో ప్రజల యొక్క అప్రమత్తత లేకపోవడం వలన మొబైల్ హ్యాండ్సెట్లను దొంగిలించడం జరుగుతుందని, ప్రజలలో సెల్ ఫోను పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, సెల్ఫోన్లో గోప్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బ్యాకప్ చేసుకోవాలని, యాప్లకు బలమైన పాస్వర్డ్ రక్షణ, ఫోన్ యొక్క ప్రత్యేక ఐడి నంబర్ను జాగ్రత్త పెట్టడం, ఫైండ్ మై డివైస్ ఆప్షన్ పెట్టడం, మీ ఫోటోలు మరియు వీడియోలను బ్యాకప్ చేయడం, వంటివి అలవాటు చేసుకోవాలి. IMEI ఆధారిత సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు, ఐప్యాడ్, టాబ్లెట్లు మొదలైనవాటిని సరైన బిల్లు/డాకుమెంట్స్, మరియు ఐడి రుజువు మొదలైనవి లేకుండా అనుమతించకూడదని అన్ని మొబైల్ దుకాణాలు మరమ్మతు దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేయబడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి ఎన్ సూర్య చంద్ర రావు ఏలూరు డి.ఎస్.పి డి శ్రావణ్ కుమార్ ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరీ నిర్మూలించాలి :కలెక్టర్ నాగరాణి




భీమవరం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :జిల్లాలో వెట్టి చాకిరిని నిర్మూలించడం ద్వారా, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పిలుపు నిచ్చారు. బుధవారం కలెక్టరేట్లో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెట్టి చాకిరి నిర్మూలన చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో వెట్టిచాకిరి కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఇష్టమైన చోటుకి వెళ్ళే హక్కుని హరించడం, ఇష్టమైన పని చేసే స్వేచ్ఛను హరించడం, తదితర పనులు చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. అనేక సందర్భాల్లో వెట్టిచాకిరి కార్మికులను అదుపులో ఉంచే క్రమంలో ఆ కార్మికులను భయపెట్టడానికి, బలవంతంగా పనిచేయించడం కోసం భావోద్వేగ శారీరక హింసను యజమానులు ప్రయోగిస్తుంటారని అటువంటి వారిపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. నిర్బంధ పని ఎవరన్నా చేయిస్తూ ఉంటే చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. సమాజంలో వెట్టిచాకిరిని నిర్మూలించడం ద్వారా ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి డా.ఆకన లక్ష్మి, డిఆర్డిఏ పిడి యం.యస్. యస్.వేణుగోపాల్, డియల్డివో వై.దోసిరెడ్డి,డ్వామా పిడి డా. కె.సి.హెచ్.అప్పారావు,జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ,గృహ నిర్మాణ శాఖ పిడి వై.హరి హరినాథ్, ఐసిడియస్ అధికారి బి.సుజాత రాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కామవరపుకోట మండలంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు



చింతలపూడి ప్రభాత వార్త: చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల కామవరపుకోట మండలం సాగిపాడు గ్రామంలో దాడులు నిర్వహించగా సాగిపాడు గ్రామమునకు చెందిన పరసా గంగాధరరావు అను వ్యక్తి వద్ద నుండి (6) 180 ఎం.ఎల్ పరిమాణము గల డ్యూటీ పైయిడ్(డి పి ఎల్)మద్యం సీసాలును స్వాధీన పరుచుకొనని అతని పై బెల్ట్ షాపు కేసు నమోదు చేయడమైనది ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ పి.అశోక్ తెలిపినారు

# నేడు అక్కిరెడ్డిగూడెంలో కంటి వైద్య పరీక్షలు

నూజివీడు,( ముసునూరు) ఫిబ్రవరి 12 ఫిబ్రవరి ప్రభాతవార్త: మదర్ తెరిసా సేవా సంస్థ, ఎన్.ఎస్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడునని ట్రస్ట్ వ్యవస్థాపకులు తిరివీధి కృష్ణ తెలిపారు.ఉదయం 10 గం.కు. ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామంలోని అంగనవాడి స్కూల్ నందు మదర్ థెరిసా సేవా ట్రస్ట్. ఎన్ఎస్ హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయబడును. కళ్ళజోళ్ళు ట్రస్టు తరపున సబ్సిడీ ధరలకు అందుబాటులో లభించును. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించబడును. కావున ఈ సదవకాశం గ్రామంలోని ప్రతిఒక్కరూ వినియోగించుకోగలరు.

# ఘనంగా బడేటి చంటి పుట్టినరోజు వేడుకలు

ఏలూరు టౌన్ , ఫిబ్రవరి 12, ప్రభాత వార్త : ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమకు ఎంతో ఆత్మ సంతృప్తినిచ్చిందని ఏలూరు నగరపాలక సంస్థ కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి సీనియర్ నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావులు స్పష్టం చేశారు. ఆడంబరాలకు, ఆర్భాటాలకు దూరంగా ఉండే ఎమ్మెల్యే బడేటి చంటి పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని చేసిన సూచన మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పుట్టినరోజు వేడుకలు బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా అంబరాన్నంటాయి. ఇదేక్రమంలో ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడేటి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలతో ఆ ప్రాంతం సందడిగా మారింది. పసుపు వర్ణ శోభితమై, కోలాహల వాతావరణంతో నిండిన క్యాంపు కార్యాలయం జనసంద్రాన్ని తలపింపజేసిందంటే అతిశయోక్తి కాదు. పెద్ద ఎత్తున మహిళలు క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బడేటి చంటి సతీమణి బడేటి మీనా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు, బడేటి కుటుంబ సభ్యుల సత్కారాన్ని ఆత్మీయంగా స్వీకరించిన బడేటి మీనా వారి మధ్యే కేక్‌లు కట్ చేశారు. అనంతరం 8వేల 750 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే ఎరువులు, పురుగు మందులు, విత్తనాల వ్యాపారులు సేవాకేంద్రాలకు ఉపయుక్తంగా ఉండేలా సమకూర్చిన 3 వాటర్ డిస్పెన్సరీలను పంపిణీ చేశారు. గాయత్రీ అనే ఎంసిఎ విద్యార్థినికి ల్యాప్‌టాప్‌ను అందించారు. ఈ సందర్భంగా కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి సీనియర్ నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు ( కంప్యూటర్ ప్రసాద్ ) మాట్లాడుతూ తమ అభిమాన నేత, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా 50 డివిజన్‌ల పరిధిలోనూ సేవా కార్యక్రమాలను విస్తృతం చేశామన్నారు. దాంతోపాటూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కూడా పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, అందులో భాగంగానే పేద మహిళలకు చీరలు, విద్యార్థులకు, పలు సేవా కేంద్రాలకు ఉపయుక్తమైన సేవల్ని అందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి సతీమణి బడేటి రేణుక, డిప్యూటి మేయర్లు పప్పు ఉ



మామహేశ్వరరావు, వందనాల దుర్గాభవానీ, టిడిపి నగర అధ్యక్ష, కార్యదర్శులు పెద్దిబోయిన శివప్రసాద్, రెడ్డి నాగరాజు, టిడిపి నాయకులు మోటేపల్లి చంద్రశేఖర్, మామిళ్ళపల్లి పార్థసారధి, బెల్లపుకొండ కిషోర్, కడియాల విజయలక్ష్మి, ఎంబిఎస్ శర్మ, వందనాల శ్రీనివాస్, నాయుడు సోము, మారం అను, లంక రాజాబాబు, కంచన రామకృష్ణ, ఇసుకపల్లి తాతారావు, నౌడూరి వాసు, పూజారి నిరంజన్, పెద్దాడ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రాజశేఖరం గెలుపుకు కలిసికట్టుగా పనిచేద్దాం

చింతలపూడి ప్రభాత వార్త : జనసేన నియోజకవర్గం కన్వీనర్ శ్రీ మేక ఈశ్వరయ్య నేతృత్వంలో జంగారెడ్డిగూడెం,కామవరపుకోట జనసేన కేడర్ తో ఎమ్మెల్యే రోషన్ కుమార్ చింతలపూడి క్యాంప్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు ఎమ్మెల్సీ రాజశేఖరం గెలుపుకు కేడర్లకు అతీతంగా కష్టించి పనిచేయాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ కూటమి నాయకులతో సమన్వయంగా వ్యవహరించడం తమకు ఎంతో సంతృప్తి కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు నియోజకవర్గంలో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని జనసేన నియోజవర్గ ఇంచార్జ్ శ్రీ మేక ఈశ్వరయ్యఆ హర్షం వెలు బుచ్చారు,తెలుగుదేశం పార్టీ కేడర్ తో పాటు జనసేన కార్యకర్తలకు కూడా తగిన ప్రాధాన్యత కల్పించాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అందుకు సానుకూలంగా స్పందించారు ప్రభుత్వ పథకాలలో కూడా తమకు సముచిత స్థానం కల్పించాలని ఎమ్మెల్యే నాయకులు కోరారు నియోజకవర్గ అభివృద్ధి, పలు గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లో



సంతృప్తిని ఇచ్చిందని నేతలు పేర్కొన్నారు రోడ్లు, అభివృద్ధి చేయాలని పలువురు కోరారు .రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తామని శాసనసభ్యులు పేర్కొన్నారు రాష్ట్ర స్థాయి అధికారులను తరచు కలుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు నియోజకవర్గం లో యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమల ఏర్పాటు, ఆర్థిక చేయూత అందించే కార్యక్రమాలు, పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రోషన్ తెలిపారు జనసేన కార్యకర్తలకు కూడా సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు.

# కాళీపట్నంలో అధ్వానంగా మారిన ప్రధాన పంట కాలువ

మొగల్తూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త మొగల్తూరు మండలం కాళీపట్నం పడమర పంచాయతీ కాళీపట్నం తూర్పు పంచాయతీల మధ్య ఉన్న ప్రధాన పంట కాలువ అధ్వానంగా మారింది ఈ కాలువ ద్వారా రెండు పంచాయతీల లో వేలాది ఎకరములు సాగు చేస్తున్నారు ఈ కాలువ పూడిపోవడం వల్ల రెండు పంచాయతీ ఉన్న రైతులు ఆక్వారంగానికి భారీ నష్టం వస్తుందని దీనిని వెంటనే ప్రభుత్వం స్పందించి దీని సంబంధిత అధికారులతో మాట్లాడి కాలువ మరమ్మతులు చేయించవలసిందిగా రెండు పంచాయితీ ఆక్వా రైతులు స్థానికులు ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు



# అభివృద్ధి - సంక్షేమలు ప్రజలకు అందిద్దాం


## ఎమ్మెల్సీ రాజశేఖరం గెలుపుకు కలిసికట్టుగా పని చేద్దాం ఎమ్మెల్యే రోషన్

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గ జనసేన కన్వీనర్ మేకా ఈశ్వరయ్య నేతృత్వంలో జంగారెడ్డిగూడెం, కామవరపుకోట జనసేన కేడర్ తో ఎమ్మెల్యే రోషన్ కుమార్ చింతలపూడి క్యాంప్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ రాజశేఖరం గెలుపుకు కేడర్లకు అతీతంగా కష్టించి పనిచేయాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు. కూటమి నాయకులతో సమన్వయంగా వ్యవహరించడం తమకు ఎంతో సంతృప్తి కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని జనసేన నియోజవర్గ ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కేడర్ తో పాటు జనసేన కార్యకర్తలకు కూడా తగిన ప్రాధాన్యత కల్పించాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అందుకు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ పథకాలలో కూడా తమకు సముచిత స్థానం కల్పించాలని ఎమ్మెల్యేని నాయకులు కోరారు.నియోజకవర్గ అభివృద్ధి, పలు గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లో సంతృప్తిని ఇచ్చిందని నేతలు పేర్కొన్నారు. రోడ్లు అభివృద్ధి చేయాలని పలువురు కోరారు .రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తామని శాసనసభ్యులు పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి అధికారులను తరచు కలుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. నియోజకవర్గం లో యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమల ఏర్పాటు,




ఆర్థిక చేయూత అందించే కార్యక్రమాలు,పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.జనసేన కార్యకర్తలకు కూడా సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు.


# రాజశేఖర్ గెలుపుకు ముమ్మరంగా ప్రచారం




ప్రభాతవార్త నరసాపురం రూరల్ : నర్సాపురం నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖంం గెలుపు కొరకు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా, బుధవారం ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం నియోజకవర్గ శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్



తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ మైనారిటీ సలహాదారులు, మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఎ.షరీఫ్ , తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ కలిసి ఈ ప్రచారంలో పాల్గొని, మిషన్ హై స్కూల్, సెంట్ అన్స్ స్కూల్, భాష్యం స్కూల్, బ్లైండ్ స్కూల్, జానకీ స్కూల్, నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రి, జె.సికెలె స్కూల్ , భాస్కర కాలేజీ, గౌతమి స్కూల్ అండ్ కాలేజ్, లెనిన్ హై స్కూల్ లక్ష్మనేశ్వరం,



సారవ ,వైయస్ పాలెం లలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్స్ ని కలిసి, కరపత్రాలను పంపిణీ చేసి, మీ 1వ ప్రాధాన్యత ఓటు పేరా బత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పట్టణ జనసేన, టిడిపి అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, నర్సాపురం జనసేనపార్టీ మండలం అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, వాతడి ఉమా, వలవల నాని, బందెల రవీంద్ర , గంట కృష్ణ,జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మైల



వసంతరావు, శంకు భాస్కర్ నాయుడు ,వాటర్ డిస్ట్రిబ్యూటరి కమిటీ ఉపాధ్యక్షులు గుబ్బల మార్రాజు, టిడిపి మహిళా పట్టణ అధ్యక్షురాలు కొలచన పద్మ, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, తోట అరుణ, కౌన్సిలర్లు, కూటమి నాయకులు జనసైనికులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానంలో 72వ చండీహోమం

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెంలో శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దివ్యసన్నిధిలో ఆలయకమిటీ నిర్వహణలో ప్రతీ నెలా పౌర్ణమి రోజు సాయంత్రం జరుగుతున్న చండీహోమంలో భాగంగా 72వ చండీహోమం మాఘపౌర్ణమిని పురస్కరించుకుని శాస్త్రోక్తంగా, వేదోక్తంగా జరిగింది. అమ్మ వారి ఆలయ యాగశాలలో జరిగిన హోమంలో నామ ఉమామహేశ్వరరావు, పద్మావతి అలివేలు మంగమ్మ దేవీ కుమారి దంపతులు,రావి రాఘవకుమార్ , భవాని దంపతులు, పామర్తి వెంకట పద్మావతి దంపతులు, పారేపల్లి మణికుమార్, నవ్యశ్రీ దంపతులు మరియు ముల్లంగి ప్రసాదరెడ్డి,సంధ్య కుటుంబ సభ్యులు ఉభయదారులుగా పాల్గొన్నారు.ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కె.ఎల్.ఎన్.ధనకుమార్ మాట్లాడుతూ,మాఘ మాసంలో వచ్చేపౌర్ణమిని మాఘ పూర్ణిమ మహా మాఘే అంటారన్నారు. బుధవారం చేసే పూజాధికలకు కోటిరెట్ల ఫలితం ఉంటుంది, కనుక ప్రతిఒక్కరూ మంచి పనులతో పాటు హోమాది పూజలు చేయడం వలన తెలిసీ తెలియకుండా చేసిన పాపాలు నశించి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు మరియు సకల శుభాలు కలుగుతాయని అన్నారు. చండీహోమం ద్వారా ఈతిబాధలు తొలగిపోయి న్యాయ బద్ధమైన ధర్మ సమ్మతమైన కోరికలు తీరుతాయని అన్నారు.రాజాన సత్యనారాయణతో కూడిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు.ఆలయ కమిటీ ఛైర్మన్ డాక్టర్ రాజాన మాట్లాడుతూ, అమ్మ వారి అఖండమైన అనుగ్రహంతో నేటికి 72 చండీ హోమాలు పూర్తి చేశామని తెలిపారు.ఉభయదరులకు అమ్మ వారి శేష వస్త్రాలు, రూపక పటాలు యిచ్చి మరియు అమ్మ వారి ప్రసాదాలు అందజేశామన్నారు.వేద పండితులచే అమ్మ వారికి ఏకాదశ హారతి పూజలు,మహామంత్ర పుష్పం ఆలయ అర్చక స్వాములు సమర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులు మరియు గ్రామ భక్త మహా జనులు పాల్గొని భక్తులకు యే విధమైన



ఇబ్బందీ కలగకుండా చూచి ప్రసాద వితరణ చేసి, కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# గాయపడ్డ వారికి గోల్డెన్ అవర్ కీలకమ్ - ఎస్ పి శివ కిషోర్



ఏలూరు, ప్రభాతవార్త : ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మొదటి గంటలో చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడగలమని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివకిశోర్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగముగా ఉప రవాణా కమిషనరు వారి కార్యాలయములో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మొదటి గంట సమయం చాలా ముఖ్యమైనదని, దీనిని గోల్డెన్ అవర్ అంటారన్నారు. ఆ సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు రక్షించవచ్చని, క్షతగాత్రున్ని వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లిన వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి కేసు నమోదు చేయమన్నారు. ప్రాణాలను రక్షించిన వారికి రివార్డులు అందించడం జరుగుతుందని ఎస్పీ చెప్పారు. ఇటీవల కైకలూరులో ఆటో డ్రైవర్ తన భార్యాపిల్లలను కొత్త ఆటో నుంచి దింపేసి, రహదారి ప్రమాద క్షతగాత్రులను తన ఆటోలో ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను రక్షించగలిగారని తెలిపారు. ప్రతిఒక్కరు ఇటువంటి వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. కొత్త చట్టాల ప్రకారం రహదారి ప్రమాదాలకు గురైన వారికి ఆసుపత్రుల్లో కొన్ని లక్షల రూపాయల పైనే వైద్యము ఉచితముగా అందించే వెసులుబాటు ఉందని తెలిపారు. వీటిపై రవాణా మరియు పోలీస్ శాఖలు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరుకుంటున్నాని అన్నారు. ప్రతీ ఒక్కరూ



ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదరహిత జిల్లాగా ఏలూరు జిల్లాను తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. మైనర్లకు మోటారు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారి తల్లితండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ రక్త దాన శిభిరం ద్వారా రక్తాన్ని దానం చేసిన ప్రతిఒక్కరిని ఎస్పీ అభినందించారు. తదనంతరము డీటీసీ కార్యాలము ఆవరణములో ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్, ఆర్టీవోలు కె.ఎస్.ఎం.వి.కృష్ణారావు, ఎండి, మదానీ, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ఏలూరు రూరల్, ఎస్.బి. సీఐలు తో కలిసి అయన మొక్కలను నాటారు.

# పారిజాత గిరిలో దివ్య ప్రబంధ అధ్యయనోత్సవాలు

జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త: గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం నుండి మూడు రోజులపాటు దివ్య ప్రబంధ అధ్యయన ఉత్సవములు నిర్వహిస్తున్నామని కార్యనిర్వహణ అధికారి మాకేశం రాంబాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నమ్మాళ్వార్ అనుగ్రహించిన తిరువాయిమొళి ప్రబంధం సేవా కాలం పారాయణ నిర్వహిస్తారని శుక్రవారం సాయంత్రం నమ్మాళ్వార్ పరమ పదోత్సవంతో అధ్యయనోత్సవాలు పూర్తి అవుతాయని ద్వారకాతిరుమలకు చెందిన నల్లాన్ చక్రవర్తుల పార్థసారథి ఆచార్యులు ఈ పారాయణ లో పాల్గొంటున్నారని కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.



# అఖండ మెజారిటీ సాధించడమే లక్ష్యం


లింగపాలెం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి ఐక్యంగా కృషి చేద్దామని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ గారు పిలుపునిచ్చారులింగపాలెం మండలం మాల, మాదిగ సామాజిక వర్గాల ప్రముఖులతో సమన్వయ సమావేశంలో నిర్వహించి రాజశేఖరం విజయమే మన లక్ష్యం మనీ అఖండ మెజారిటీతో గెలిపించడం మన ముందున్న సవాలుగా పరిగణించాలని రోషన్ సూచించారుపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయములో చింతలపూడి నియోజకవర్గ ప్రత్యేకతను చాటే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే రేషన్ కుమార్ గారు విజ్ఞప్తి చేశారుకూటమి ప్రభుత్వ హయాంలో గత ఆరు నెలల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు పై ఎమ్మెల్యే గారు నాయకులతో సమీక్షించారు శాసనసభ్యులు రోషన్



కుమార్ గారు చింతలపూడిలో అందుబాటులో ఉండడమే తమ అదృష్టంగా భావిస్తున్నామని పలువురు ప్రశంసలతో ముంచెత్తారుమండలం లో ఉన్న పలు సమస్యలను నాయకులు ఎమ్మెల్యే గారి దృష్టికి తేవడంతో సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు

"

# అత్తిలి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ



అత్తిలి- ఫిబ్రవరి 12 ( ప్రభాత వార్త )::రాబోయే అయిదేళ్లలో నిరుద్యోగులకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. . ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోరుతూ అత్తిలి మండల కేంద్రంలో ఆయన పర్యటిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది ఎనిమిది నెలల్లో రూ. 5 లక్షల కోట్లు పెట్టుబడితో 54.70 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం సాధించిన విజయం అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం ముందుకు వెళుతోందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రత్యేకంగా సీడ్ యాప్‌ను ప్రవేశపెట్టి యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు. డిగ్రీలు చేసిన యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీడ్ యాప్‌లో యువత రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా వారికి ఉద్యోగాల కల్పన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరాన్ని గెలిపించడానికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకున్నవారంతా ఈనెల 27న నిర్వహించనున్న ఎన్నికల్లో కూటమి బలపరచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరాన్ని గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించి తప్పనిసరిగా ఓట్లు వేస్తామని ప్రజలు చెబుతుండటం శుభపరిణామం అన్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండటంతో ప్రజలు సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు ఆనాల ఆదినారాయణరావు , ఆల్తి సత్యనారాయణ , జనసేన మండల అధ్యక్షుడు దాసం ప్రసాద్ , దాసం బాబ్జి , బోడపాటి సూర్యచంద్రరావు , కొరిపల్లి హరి దిరిశాల భీమరాజు పూతి నీ డి శ్రీనివాసరావు షేక్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు .

## మండల బిజెపి అధ్యక్షునిగా మామిడిశెట్టి .



అత్తిలి – ఫిబ్రవరి 12 ( ప్రభాత వార్త ):అత్తిలి మండల బిజెపి అధ్యక్షత ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షునిగా మామిడిశెట్టి నాగబాబు ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి , మాజీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ మాజీ మండల అధ్యక్షులు బాలం మహేష్ , స్టేట్ కౌన్సిల్ నెంబర్ తోట త్రిమూర్తులు , యువ మోర్చా అధ్యక్షులు రామి శెట్టి అయ్యప్ప , బండి సోమేంద్ర , కర్రీ శ్రీధర్ రెడ్డి , బూత్ అధ్యక్షులు అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు. . కొత్త మండల అధ్యక్షులుగా ఎన్నికైన మామిడి శెట్టి నాగబాబు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా అధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస్ వర్మ ఎంపీ లాండ్స్ ద్వారా మండల అభివృద్ధి కృషి చేస్తా నన్నారు. అత్తిలి స్టేషన్ లో ఆ గవలిసిన ట్రైన్స్ గురించి మాట్లాడతానని శ్రీదేవి చెప్పారు.మండల బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

## శ్రీనివాస శాంతి కళ్యాణం గ్రామోత్సవం



ఆగిరిపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : స్థానిక శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం రోడ్డులో కొలువైయున్న శ్రీ శుభ గిరి శ్రీనివాస సత్సంగం భక్త జనాశ్రిత సేవా ట్రస్ట్ వారి పూజా మందిరం నందు శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శుభగిరి శ్రీనివాస స్వామి వార్ల 11 వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు అభిషేకములు జరిగినవి, బుధవారం మాఘ పౌర్ణమి సందర్భంగా ఉదయం స్వామివారికి ఫల రస సహిత పంచామృత స్నపన, అలంకరణ, అర్చన, శాంతి హెూమం అనంతరం సంస్థ నిర్వాహకులు రత్నాకరం వెంకట రామ కృష్ణ దీక్షితులు ఆధ్వర్యంలో స్వామివారికి శాంతి కళ్యాణం నిర్వహించారు . అనంతరం గ్రామోత్సవం కనుల పండుగ నిర్వహించారు ఈ కార్యక్రమములలోభక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## పారిశుద్ధ్యానికి త్రీ బిన్ సిస్టం
## కమిషనర్ అంజయ్య



ప్రభాతవార్త నరసాపురం బుధవారంఉదయం 6 గంటలకు పలు వార్డుల పరిధిలో ప్రధాన డ్రైనేజీ లను మరియు 3 బిన్ సిస్టం తడి చెత్త పొడి చెత్త మరియు ప్రమాదకర చెత్త వేరువేరుగా సేకరించు అంశంపై పలు వార్డుల లో పర్యటన చేసిన నరసాపురం మున్సిపల్ కమీషనర్ ఎం . అంజయ్య. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రోడ్డుపైన,డ్రైన్ లో చెత్త వేయకుండా డస్ట్ బీన్స్ లో తడి,పొడి, ప్రమాదకర వ్యర్థాలను విడివిడిగా అందివ్వాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది అందరూ అంకిత భావంతో పనిచేయాలని అందులో భాగంగా ప్రతి ఇంటి నందు తప్పనిసరిగా 3 బిన్ సిస్టం తడి చెత్త పొడి చెత్త మరియు ప్రమాదకర చెత్త వేరువేరుగా సేకరించు

## పౌర్ణమి యాత్రికులకు బిరియాని



ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం పట్టణంలో అంతర్వేది పౌర్ణమి సందర్భంగా పౌర్ణమికి వెళ్లి వచ్చే భక్తులకు పంటి రేవు దగ్గర శ్రీలక్ష్మి ఆర్గానిక్ ఆయిల్స్ వారి ఆధ్వర్యంలో బిరియాని, బటర్ మిల్క్, వాటర్ పాకెట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మొగల్తూరులో శ్రీలక్ష్మి హరి ప్రియ రైస్ ట్రేడర్స్ మిల్ తాసిల్దార్ రాజ్ కిషోర్ అకస్మిత తనిఖీ



మొగల్తూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త మొగల్తూరు గ్రామం లో బుధవారం శ్రీ లక్ష్మి హరిప్రియ రైస్ ట్రేడర్స్ మిల్ నందు మొగల్తూరు మండలం తాసిల్దార్ కే రాజ్ కిషోర్ అకస్మిత తనిఖీ నిర్వహించారు

**మొగల్తూరులో హెచ్.పీ గ్యాస్ కంపెనీ తాసిల్దార్ కే రాజ్ కిషోర్ అకస్మిత తనిఖీ**

మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామంలో బుధవారం హెచ్.పీ గ్యాస్ కంపెనీ నందు మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ అకస్మిత తనిఖీ చేశారు వారితో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## రైతు రిజిస్ట్రేషన్ సద్వినియోగం చేసుకోండి
## జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం (వీరవాసరం) ఫిబ్రవరి12 ప్రభాతవార్త :రైతుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన "రైతు రిజిస్ట్రీ" ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో రైతు సేవ కేంద్రంను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. జవ్వాది విష్ణుమూర్తి, జవ్వాది నాగవేణి, అను ఇద్దరు రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా స్వయంగా రిజిస్ట్రేషన్ చేసి గుర్తింపు నెంబరును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సంక్షేమ పథకాలు వర్తింప చేసేందుకు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్టరిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కిశోర్ వికాసం కార్యక్రమం


అత్తిలి – ఫిబ్రవరి 12 ( ప్రభాత వార్త ): కిశోర్ బాలికలపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐసిడిఎస్ తిరుపతి పురం సెక్టార్ పర్యవేక్షకురాలు ఎం. శ్రీదేవి అన్నారు . గ్రామంలో కిశోర్ వికాసం కార్యక్రమం నిర్వహించారు. 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు బాలికలు సోషల్ మీడియా లో తెలియని వ్యక్తులతో పరిచయం వల్ల అనేక పరిణామాలకు దారితీస్తుందని అన్నారు. తల్లి తండ్రులు తరచూ వారిని గమనిస్తూ ఉండాలన్నారు .తల్లి ఒక స్నేహితురాలుగా ఉండాలని కోరారు . రక్త హీనత లేకుండా పోషకాహారం అందించాలని కోరారు. ఐసిడిఎస్ సిడిపిఓ, జిఎంఎస్కె రాగసుధ, అంగన్వాడీ కార్యకర్తలు జి. పార్వతి ,ఎస్ .



చంద్రిక, బి. లలిత , పి మాధవి తదితరులు పాల్గొన్నారు .

# అమ్మవారికి పట్టు వస్త్రాలు, సమర్పించిన మంత్రి కొలుసు

ఆగిరిపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి, కనసానపల్లి గ్రామాలలో వేంచి ఉన్న దుగ్గిరాల బాల రావమ్మ తల్లి తిరునాళ్ళు సందర్భంగా అమ్మవారికి తోటపల్లిలో ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి . అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు,భక్తులను ఉద్దేశించి మంత్రి వర్యులు మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, పాడి పంటలతో ప్రజలంతా సంతోషంగా జీవించాలని మంత్రి పేర్కొన్నారు....అమ్మ వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి అన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మ వారిని ప్రార్ధించానన్నారు..వచ్చే ఏడాది అమ్మవారి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఆగిరిపల్లి బాల రావమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలో రూ,2 కోట్ల తో శోభనాచల దేవాలయానికి నిర్మించే ఘాట్ రోడ్డు ప్రారంభిస్తామన్నారు అమ్మ వారి సన్నిధిని సకల సదుపాయాలు, సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం కనసానిపల్లి



గ్రామంలో అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభ బండి నడిపిన మంత్రి పార్థసారథి. మంత్రి ప్రజలతోమమేకమై ప్రభ బండి నడపడం గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు కూటమి నాయకులు ఆరేపల్లి శ్రీనివాస రావు, మండవ రామకృష్ణ, చిట్నేని శివరామకృష్ణ పల్లగాని గంగాధర్, మాదల శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి గెలుపుకు గురుమూర్తి ప్రచారం


కైకలూరు ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):కూటమి బలపరిచిన ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వీరంకి గురుమూర్తి కైకలూరు పట్టణంలో ప్రచారం చేస్తున్నారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయం ఖాయమని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వీరంకి గురుమూర్తి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు కైకలూరు పట్టణంలో కూటమి నాయకులతో కలిసి గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి ప్రచారం చేశారు. సంపద సృష్టించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే ప్రణాళికను సీఎం చంద్రబాబు సిద్ధం చేస్తున్నారన్నారు. త్వరలోనే నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రభుత్వానికి గ్రాడ్యుయేట్స్‌కి మధ్య ఒక వారధిలా వ్యవహరించగలరన్నారు. పట్టభద్రులు ఆయనను గెలిపించాల్సిన అవసరముందన్నారు. త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ అవకాశాలు



కల్పించనున్నామని ,రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో ఇన్వెస్టర్లు వస్తున్నారన్నారు. అపార అనుభవమున్న చంద్రబాబు రాష్ట్రానికి సీఎంగా ఉండడం మన అదృష్టం. గ్రాడ్యుయేట్స్ అందరూ కూడా కూటమి అభ్యర్థిని రాజేంద్రప్రసాద్ ని గెలిపిస్తారని ఓటర్లను గురుమూర్తి అభ్యర్థించారు. కార్యక్రమంలోటిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,మండల టిడిపి అధ్యక్షులు పెన్మేత్స త్రినాధ్ రాజు ,రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ) , సీనియర్ టిడిపి నాయకురాలు లక్ష్మి రాణి , పడమట వాసు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దింటి అమ్మవారి 113 రోజులు ఆదాయం రూ 9 లక్షల 93 వేలు

కైకలూరు ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త) మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకులను హుండీ తెరిచి లెక్కించగా 113 రోజులకు గాను రూ. 9,93,961 లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం తనిఖీ అధికారి దేవాదాయ ధర్మదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, సమక్షంలో తెరచలెక్కించినట్లు ఈవో తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామపెద్దలు,



శ్రీ పెద్దింటమ్మ సేవా సమితి పందిరిపల్లిగూడెం వారు పాల్గొన్నారు.

# కూటమి కూటమిగా కృషి చేస్తే ఘన విజయం తథ్యం

వేలేరుపాడు, ప్రభాత వార్త : కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల.రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ పై వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని స్థానిక తెదాపా కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి నాయకులు,కార్యకర్తలు,ఎమ్మెల్సీ ఓటర్ల సమావేశంలో ఎమ్మెల్సీ పరిశీలకులు పుచ్చా. విజయ కుమార్ అన్నారు. కేంద్రంలో కూటమి ప్రభుత్వం కీరోల్ పోసేస్తుందని కేంద్రం నుండి నిధులు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తుందని, పోలవరం,పట్టిసీమ వంటి భారీ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తవ్వటానికి కేంద్రం నుండి నిధులు సమీకరిస్తుందని అన్నారు.గత ప్రభుత్వం లో కనీసం మన రాష్ట్ర రాజధాని ఏది అంటే చెప్పుకునేటువంటి పరిస్థితి లేదని ఈరోజు మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని అన్నారు.కూటమి కార్యకర్తలు,నాయకులు కలిసికట్టుగా వెళ్లి విజయం సాధించాలని సూచించారు. తెదాపా మండల అధ్యక్షులు అమరవరపు.అశోక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు బలపరిచినటువంటి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖర్ అని ప్రతి ఒక్కరు కూడా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు సహకరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం ఉపాధ్యాయ డీఎస్సీను కూడా పూర్తి చేస్తారని, ఈరోజు మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో దూసుకుపోతుంది అంటే దానికి కారణం మన ముఖ్యమంత్రివర్యులు నారా.చంద్రబాబు నాయుడు వలనే అన్నారు.కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించినప్పటి నుండి మన రాష్ట్రానికి అనేక రకాల పరిశ్రమలు తీసుకురావడం జరిగిందని, ఈ పరిశ్రమల వలన యువతకు భారీగా ఉద్యోగాలు వస్తాయన్నారు.కూటమి ప్రభుత్వ కార్యకర్తలు, నాయకుల మధ్య చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ "కూటమి కూటమిగా కృషి చేస్తే " ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖర్ ఘనవిజయాన్ని సాధిస్తారని,సాధించే దాంట్లో మనందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన



మండల అధ్యక్షులు గణేశుల. ఆదినారాయణ, బిజెపి మండల అధ్యక్షులు ఓలేటి.బాలకృష్ణ,మరియు కురిమెళ్ళ. సుధాకర్,మాజీ జెడ్పిటిసి శాఖమూరి. సంజీవులు, నూపా.శ్రీరాములు, చాపర్ల.శ్రీను, అమరవరపు. వెంకన్న, కరటూరి.గోపాలకృష్ణ, కొమ్మన.వెంకటేశ్వర్లు, కొవ్వాలా. క్రాంతి కుమార్,మేచినేని.సంజయ్, సుధాకర్, కుకునూరు. సత్యనారాయణ, గెద్దల. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు రక్షణ కల్పించాలి

చాట్రాయి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : అవును రైతులకు రక్షణ కల్పించాలని కోరుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనందం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆనందం మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులు నేపథ్యంలో రైతులు గణనీయంగా పెరిగారని కౌలు వ్యవసాయ రోజు రోజుకు విస్తరిస్తోందని అన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డు కావాలన్నా భూ యజమాని సంతకం ఉండాలని ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కు చట్టం 2019 లో నిబంధనలు ఉండటంతో భూ యజమానులు ఎవరు సంతకం పెట్టడానికి ముందుకు రావటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కారణంగా కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారని కౌలు రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారన్నారు.ఈ ఎనిమిది నెలల కాలంలో 97 మంది



పైగా రైతాంగం ఆత్మహత్య చేసుకున్నారని ఇందులో 70 నుంచి 80 శాతం కౌలు రైతులే ఉన్నారన్నరన్నారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం కౌలు రైతులందరికీ బ్యాంకులో రుణాలు అందజేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్నపరెడ్డి అనూష కౌలు రైతులు పాల్గొన్నారు.

# తొలి రోజు మన్యం బంద్ విజయవంతం

వేలేరుపాడు, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలో గిరిజన చట్టాలను రక్షించాలని రెండు రోజుల పాటు బంద్ కొనసాగుతుంది, ఇందులో తొలి రోజు బంద్ విజయవంతమైంది.అఖిలపక్షం, గిరిజన సంఘాల పిలుపుమేరకు ప్రజలందరూ స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు.1/70 చట్టాన్ని సవరించాలని ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై ఆదివాసి, గిరిజన సంఘాలు మండిపడ్డాయి . గిరిజన సంఘాలు,ప్రజలు నిరసనలు,ర్యాలీలు చేపట్టి నినాదాలు చేశారు. తెల్లవారుజాము నుంచే బంద్ ను పాటించారు. హెూటళ్లు,షాపులు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు కార్యాలయాలు బంద్ ను స్వచ్ఛందంగా పాటించాయి. 1/70 చట్టాన్ని సవరించాలని స్పీకర్ చేసినటువంటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మండల కేంద్రం నుండి మేడేపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మండలంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది. రేపు రెండో రోజు కూడా బంద్ కొనసాగుతుందని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ బంద్ లో గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి కారం.ధారయ్య,ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దర్ముల.రమేష్,గిరిజన సంఘం జిల్లా ఉ



పాధ్యక్షులు మడివి.దుర్గారావు,సిపిఐ మండల కార్యదర్శి బాడిస.రాము, సిపిఐ జిల్లా కార్యదర్శి దారయ్య,సాయిబాబు, గిరిజన ప్రజలు, గిరిజన సంఘాలు పాల్గొన్నారు.

## విద్యార్థినులపై ఉపాధ్యాయుడు వేధింపుల ఆరోపణలపై విచారణ

పెనుగొండ, ఫిబ్రవరి–12, ప్రభాతవార్త: పెనుగొండ మండలంలోని దేవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలను ఒక ఉపాధ్యాయుడు వేధింపులకు గురి చేస్తున్నాడని విద్యార్థి సంఘం ఫిర్యాదు మేరకు బుధవారం అధికారులు పాఠశాలలో నర్సాపురం డివైఈవో డి మురళి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో పెనుగొండ సిఐ. రాయుడు విజయ్ కుమార్, ఎస్సై కె . వెంకటరమణ కలిసి విచారించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుడు కొంత దురుసుగా వ్యవహరిస్తాడని తమ దృష్టికి వచ్చిందన్నారు.

# మూడో రోజు ఆద్యంతం ఆసకికరంగా సాగిన ఐఏ అండ్ ఎడి సౌత్ జోన్ టోర్నమెంట్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లు

- తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ లో తమిళనాడు జట్టుపై నెగ్గిన కేరళ టీం
- రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆంధ్రాతెలంగాణ జట్టుపై సునాయసంగా గెలుపొందిన కర్ణాటక టీం
- నేటిఉదయం 9.30 గం.లకు కర్ణాటక, కేరళ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్,అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 లో భాగంగా మూడో రోజు జరిగిన రెండు సెమీ ఫైనల్ మ్యాచ్ లు ఆద్యంతం ఆసక్తిగా సాగాయి. తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ తమిళనాడు, కేరళ జట్ల మధ్య జరగగా, రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల జట్టు, కర్ణాటక రాష్ట్ర జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కేరళ, కర్ణాటక జట్లు సెమీ ఫైనల్ మ్యాచ్ ల్లో విజేతలుగా నిలిచి ఫైనల్ కు చేరడం విశేషం. ఉదయం కేరళ, తమిళనాడు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత టాస్ గెలిచిన కేరళ ఫీల్డింగ్ ను ఎంచుకుంది. బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు టీం నిర్ధేశిత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 172 పరుగులు చేసింది. బ్యాట్స్ మెన్ వేదాంత్ భరద్వాజ్ ఈ మ్యాచ్ లో కూడా తన అద్భుతమైన ఫామ్ ను కొనసాగిస్తూ 56 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్ లతో అత్యంత వేగంగా 81 రన్స్ చేశారు. అంకిత్ మిశ్రా 3 ఓవర్లలో 32 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య సాధనకు దిగిన కేరళ జట్టు కేవలం 17.4 ఓవర్లలో భారీ లక్ష్యాన్ని ఛేదించి గెలుపొందింది. కేరళ బ్యాట్స్ మెన్ సచిన్ సురేష్ కేవలం 39 బంతుల్లోనే 5 ఫోర్లు, 3 సిక్స్ లతో 62 పరుగులు చేయగా, అతనికి పోటాపోటీగా ఎంఎస్ అఖిల్ 28 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్ లు కొట్టి 55 పరుగులు చేసి మ్యాచ్ ను విజయపథం వైపు నడిపించారు. తమిళనాడు బౌలర్ విఘ్నేష్ 4 ఓవర్లలో 20 రన్స్ ఇచ్చి రెండు వికెట్లు తీశారు. మధ్యాహ్నం ఆంధ్రా తెలంగాణ వర్సెస్ కర్ణాటక మధ్య జరిగిన మ్యాచ్ లో తొలుత కర్ణాటక టాస్ నెగ్గి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు లో బ్యాట్స్ మెన్ ఎస్. తరుణ్ 28 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి 36 పరుగులు చేశారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు ను పరుగులు చేయనీయకుండా ఎప్పటికప్పుడు వికెట్లు తీస్తూ కర్ణాటక టీం స్కోర్ ను కట్టడి చేసింది. కర్ణాటక బౌలర్లు ఏ.ఎం. కిరణ్ 4 ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీయగా, అర్జున్ గౌడ 3 వికెట్లు తీసి 38 పరుగులు ఇచ్చారు. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కర్ణాటక టీం మరో 15 బాల్స్ మిగిలి ఉండగానే 17.3 ఓవర్లలో నిర్దేశిత లక్ష్యం ఛేదించి విజయం సాధించింది. కర్ణాటక టీంలో బ్యాట్స్ మెన్ జె.సుచిత్ 38 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్ లతో 64 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచారు. ఆంధ్రాతెలంగాణ జట్టులో కె.భీమా రావు 3 ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకొని 2 వికెట్లు తీశారు. సెమీఫైనల్ మ్యాచ్ లో గెలిచిన కర్ణాటక, కేరళ టీం ల మధ్య గురువారం ఉదయం 9.30 గం.లకు ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొదటి నుండి కర్ణాటక, కేరళ జట్ల ఆటగాళ్లు తమ అత్యుత్తమ ప్రదర్శన చేస్తూ టీంలను గెలిపిస్తూ వచ్చారు. గురువారం జరిగే ఫైనల్ మ్యాచ్ లో విజయం ఏ జట్టును వరిస్తుందో ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సౌత్ జోన్ టోర్నమెంట్ లో గురువారం మధ్యాహ్నం 12.30 గం.లకు జరిగే ముగింపు వేడుకకు మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు ముఖ్య అతిథిగా మంగళగిరి స్టేడియానికి విచ్చేయనున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించి వారి చేతుల మీదుగా విజేతగా నిలిచే జట్టుకు ఛాంపియన్ ట్రోఫీని అందజేయనున్నారు.

# రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ముఖ్యం

## లీడర్ అంటే కేడర్ కాలర్ ఎగరేసేలా ఉండాలి:మాజీ సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:.** మంచి పాలన అందిస్తే ప్రజలు ఆదరిస్తారు, అన్యాయాలు చేస్తే ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడుకి ప్రతి వైయస్సార్సీపీ కార్యకర్త తరపున చెబుతున్నా మరలా వచ్చేది జగన్ 2.0 పాలన అన్నారు. చట్టవిరుద్ధంగా అన్యాయాలు చేసే వారెవ్వరినీ వదిలిపెట్టేది లేదన్నారు. తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, ఇతర స్థానిక సంస్థల ప్రజా ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ మన పరిపాలనకాలంలో అంటే 20192024 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా, చరిత్ర మార్చిన పాలన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నడిచింది. మన ప్రభుత్వం రాకమునుపు మేనిఫెస్టో అంటే చక్కటి అబద్ధాలను, రంగు రంగు కాగితాలలో ముద్రించి ఎన్నికల్లో పంచడం, ఎన్నికల అయినపోయిన తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం జరుగుతుంది. అలాంటి పరిస్థితుల నుంచి పాలనలో తులసిమొక్కలా వ్యవస్థను మార్చిన పాలన కేవలం వైయస్సార్సీపీ హయాంలోనే జరిగింది. చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మేనిపెస్టోను కేవలం రెండే రెండు పేజీలకు కుదించి.. ఈ మేనిపెస్టో మాకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ వంటిదని చెపుతూ... దాన్ని ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రభుత్వ కార్యాలయం, సీఎంఓ, ప్రతి మంత్రి కార్యాలయంలోనూ, ప్రతి కలెక్టర్ కార్యాలయంలోనూ కనిపించే విధంగా ఏర్పాటు చేశామన్నారు.ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ఇది అమలు కావాలని. ఏకంగా బడ్జెట్ ప్రవేపెట్టినప్పుడే సంక్షేమ క్యాలండర్ ను కూడా బడ్జెట్ తోపాటు ప్రవేశపెట్టి ఏ నెలలో ఏ పథకం అమలవుతుందో చెప్పి..అలా చెప్పిన తేదీకి బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన చరిత్ర రాష్ట్ర చరిత్రలోనే కాకుండా దేశ చరిత్రలోనే మన పార్టీ హయాంలోనే జరిగింది. అంతగా వ్యవస్థను మార్పు చేశాం.గతంలో ప్రభుత్వ సొమ్ము రూపాయి ఇస్తే, పదిహేనుపైసలు మాత్రమే ప్రజలకు చేరుతుందన్న నానుడి మార్చి.. ప్రభుత్వం ఇచ్చే సొమ్ము లంచాలు, వివక్ష లేకుండా ఏకంగా రూ.2.73 లక్షల కోట్లు బటన్ నొక్కి ప్రజలకు ఇచ్చింది కూడా వైయస్సార్సీపీ ప్రభుత్వమే. ఒకవైపు కోవిడ్ లాంటి పరిస్థితులు ఉన్నా.. రాష్ట్రం అతలాకుతలం అవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నా.. కోవిడ్ వల్ల ఆదాయాలు తగ్గిన పరిస్థితులు ఉన్నా, అనుకోని ఖర్చులు పెరిగినా ప్రజలకు మేలు చేసేందుకు ఏ రోజూ సాకులు వెదకలేదు. కారణాలు చూపలేదు. చెప్పిన ప్రతి మాటను ఒక్క వైయస్సార్సీపీ ప్రభుత్వం మాత్రమే నెరవేర్చింది. ఒకవైపు చెప్పిన ప్రతి మాటనూ నెరవేరుస్తూ.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ మరోవైపు రాష్ట్రంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి కూడా చేశాం. గవర్నమెంటు బడులలో నో వేకెన్సీ బోర్డులు వస్తాయని ఎప్పుడూ కలగనలేదు. ప్రభుత్వ బడులు ప్రయివేటు బడులతో పోటీపడతాయని ఎప్పుడూ వినలేదు. తొలిసారిగా చరిత్రను మార్చాం. ప్రభుత్వ బడులలో పిల్లలు అడ్మిషన్లకు నో వేకెన్సీ బోర్డులు వస్తాయని ఎప్పుడూ కలగనలేదు. ఎప్పుడూ కలగనని విధంగా ప్రయివేటు బడులు ప్రభుత్వ బడులతో పోటీ పడే పరిస్థితి వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే వచ్చింది. ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయి. నాడు నేడు అనే ఉజ్వల కార్యక్రమం ప్రభుత్వ బడులలో మొదలైంది. ప్రభుత్వ బడులన్నీ ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకు ప్రయాణం మొదలైంది. మూడోతరగతి నుంచి టోఫెల్ క్లాసులు మొదలయ్యాయి. మొట్టమొదటిసారిగా పిల్లల చేతుల్లో బైలింగువల్ పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. ఆరోతరగతి నుంచి డిజిటల్ బోధన అందించాం.ఎనిమిదో తరగతి వచ్చేసరికి పిల్లలకు ట్యాబులు అందించాం. ఇవన్నీ వచ్చేసరికి ప్రయివేటు బడులు ప్రభుత్వ బడులతో పోటీ పడాల్సి వచ్చింది.

# పాలకులు మారినా ఆగని ఇసుక దందా

**అమరావతి క్రైమ్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం కొందరు అధికారులు పెద్దల తీరుతో అభాసుపాలవుతుంది. ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు కూటమి సర్కార్ ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టింది. గతంలో వైసీపీ సర్కార్ సమయంలో ఇసుక కావాలంటే ఇసుక రీచ్ లు కొందరు చేతుల్లో ఉండిపోవడంతో ఇసుక దొరక్క నిర్మాణరంగం కుదేలైపోయింది. ఇష్టానుసారం ఇసుక ధరలు పెంచడంతో కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు ఆపేయగా కూలీలు ఉపాధి లేక అర్ధాకులతో అలమటించారు . కాదా 8 నెలల కింద టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే ఆ సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక హామీని నిలబెట్టుకుంటూ జీవో జారీ చేశారు. నామ మాత్రం ఫీజు చెల్లించి సామాన్యులు ,అర్హులైన వారు తగిన పత్రాలు చూపించి ఇసుకను తరలించుకునేందుకు అవకాశం కల్పించారు. ఇసుక రీచ్ లో అప్పటికే నిలువున్న లక్షల టన్నుల ఇసుకను నిర్మాణంగానికి తరలించడంతో కూలీలు ఊపిరిపించుకున్నారు .కాంట్రాక్టర్లు హమ్మయ్య అనుకున్నారు. అయితే ఇసుకను తమ అక్రమ సంపాదన వనరుగా మార్చుకున్న కొందరు తమ హవా ను ఇప్పటికీ చలా స్తున్నారు. వారికి స్థానిక అధికారులు సైతం వంత పాడుతుండడంతో కూటమి సర్కార్ ఆశయం నీరు గారి పోతుంది. అదేవిధంగా దీని ప్రభావం నిర్మాణరంగంపై కూడా పడడంతో దానిపై ఆధారపడి ఉన్న ఎన్నో వేలమంది కూలీలు మేస్త్రీలు తిరిగి పనులు దొరక్క విలవిల లాడుతున్నారు. ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి రీచ్ వద్ద పరిస్థితిని గమనిస్తే ఈ ఇసుక దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోగలుగుతాం. ఇక్కడ టన్ను సుమారు 57 నుంచి 84 వరకు అమ్మేందుకు ప్రభుత్వ అనుమతి పొందిన కాంట్రాక్టర్ ఏకంగా 250 రూపాయలు వరకు వసూలు చేస్తూ అడ్డగోలుగా సంపాదిస్తున్నాడని తెలుస్తుంది. గత ప్రభుత్వ హయాంలోనే ఈ ఇసుక రీచ్ ను పొందిన కాంట్రాక్టర్ ఇప్పుడు కూడా అడ్డదారిలో రీచ్ ను తన గుప్పెట్లో పెట్టుకున్నాడు అని తెలుస్తుంది. ఇసుక రీచులకు టెండర్లు పిలిచినప్పుడు చక్రం తిప్పిన ఆర్కే అనే సదర బడా బాబు ప్రస్తుతం కూటమి సర్కారులో కూడా తన హవాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది . స్థానికంగా పనిచేస్తున్న అధికారులు సదర్ వ్యక్తికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ వస్తుండడంతో అతని వ్యాపారం మూడు లారీలు 60 టన్నులు గా కొనసాగుతోంది. ప్రతిరోజు ఈ రిచ్ నుంచి కొన్ని వందల లారీల ఇసుక బయటమార్కెట్కు తరులుతున్నట్లు తెలుస్తోంది . రీచ్ లో జరుగుతున్న ఈ తతంగం పై ఎన్నో ఫిర్యాదులు అందినప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవట్లేదు అని తెలుస్తోంది. దీంతో పలువురు బాధితులు కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశానుసారం రీచ్ పే టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేసి అనుమతులు లేకుండా బయటకు వెళ్తున్న ఇసుక లారీని అదుపులోకి తీసుకున్నారు. అధికారుల దాడి గురించి ముందుగానే సమాచారం అందుకున్న రీచ్ నిర్వాహకుడు మిగిలిన లారీల్లో లోడ్ చేసిన ఇసుకను రీచ్ లోనే దింపేసి లారీలు అక్కడ నిలిపివేసినట్లు సమాచారం . ఇద్దరి జిల్లా స్థాయి అధికారుల అండ వంగలపూడి రీచ్ లో జరుగుతున్న తతంగానికి ఇద్దరు జిల్లా అధికారుల అండ దండలున్నట్లు సమాచారం. కొన్నేళ్లుగా ఈ రీచ్ ను తన గుప్పెట్లో పెట్టుకుని ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకున్న సదరు ఆర్కే కు లోపాయికారి వ్యవహారాల్లో అధికారులు పాత్ర కీలకంగా ఉంటుంది.


డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.
ఓ.ఎ.నెం.334/2021
డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (గణపవరం), ప్రాతినిధ్యం వహించువారు మేనేజర్ & అధీకృత సంతకందారు ... దరఖాస్తుదారు
మరియు
ప్రతివాది
పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు
తేది.27.02.2025న ఉదయం 10.30 గంటలకు
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు




# అంగరంగ వైభవంగా గిరిప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 12, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని బుధవారం మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ఇఓ కె రామచంద్రమోహన్ ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా రథం ముందు ప్రదర్శనలతో అలరించిన కళాకారులను ఇఓ అభినందించి వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందించారు.

- **లోకరక్షణార్థం సూర్యోపాసన:** దుర్గమ్మవారి ఆలయంలో మాఘమాసం పౌర్ణమి సందర్భంగా సూర్యోపాసన సేవను నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణ పారాయణం, సూర్యనమస్కారాలు తదితర మంత్రపఠనాల నడుమ పూజాదికాలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

# యూనిక్ ఐడి కోసం 4,72459 రైతుల పేర్లు నమోదు

- వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ..పొలంపిలుస్తోంది కార్యక్రమం వేదిక గా రాష్ట్రములోని వ్యవసాయ అధికారులు రైతులకు యూనిక్ ఐడి విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు పై చేపట్టిన ప్రచార కార్యక్రమం సత్ఫలితాలను రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మీడియాకు తెలిపారు.సోమవారం నుండి మన రాష్ట్రములో లాంఛనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం మూడవ రోజైన బుధవారం సాయంకాలానికి 4,72459 రైతులలో నమోదు పూర్తి చేసుకుంది. బుధవారం ఒక్కరోజే 2 లక్షల నమోదు మైలు రాయిని దాటింది 2025- 26 సంవత్సరం నుండి ప్రభుత్వ వ్యవసాయ పధకాలైన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ ,వడ్డీలేని పంట రుణాలు ,పంటల బీమా ,పంట రుణాలు,పెట్టుబడి సాయం ,రాయితీపై వనరులు ,సూక్ష్మ సేద్యం తదితర పథకాలను పారదర్శకంగా అమలుచేయడానికి ,రైతులు ఈ పథకాలలో లబ్ధికి రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ లో విశిష్ఠ గుర్తింపు సంఖ్య (యునిక్ ఐడి) కొరకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని రైతులను కోరారు.

సొంత భూమి కలిగిన ప్రతి రైతు వారి గ్రామ పరిధి లోని రైతు సేవా కేంద్రం లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి ,ఆధార్ కార్డు ,పొలం పాస్ పుస్తకం ,ఆధార్ లింక్ తో అనుసందానించబడిన ఫోన్ ను కలిగి వుండి,ఆంధ్ర ప్రదేశ్ రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు ప్రక్రియ చేసుకుని 11 అంకెలు గల విశిష్ట గుర్తింపు సంఖ్య (యునిక్ ఐడి).ని పొంద వలసినదిగా కోరారు.

# కుంకీ ఏనుగుల్ని త్వరగా తీసుకురండి

**విజయవాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరువంటి జిల్లాల్లో జనావాసాలు, పంట పొలాలపై ఏనుగుల బెడద నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.చిత్తూరు జిల్లాలో ఎనుగుల దాడులు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అడ్డుకునేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని త్వరగా తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరామును ఆదేశించారు. కుంకీ ఏనుగుల్ని నియంత్రించే విధానాల్లో 15 మంది కర్ణాటకలో శిక్షణ పొందుతున్నారని, త్వరలోనే వాటిని తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని అనంతరాము తెలిపారు. 2029 నాటికి అటవీ విస్తీర్ణం ఇప్పుడున్న 29 నుంచి 33 శాతానికి పెంచేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారని సీఎం ప్రశ్నించారు. మంత్రులు, కార్యదర్శుల వర్క్‌షాప్‌లో అటవీశాఖపై సమీక్ష సందర్భంగా గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అటవీలో కాంటూర్ ట్రెంచ్‌లు పూడుకుపోయాయని, ట్రెంచ్‌లు తవ్వేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్2 పరీక్ష హాల్ టికెట్లు

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను అప్రమత్తం చేసింది.వారు హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది.ఈ నెల 23వ తేదీన జరగాల్సిన గ్రూప్2 పరీక్షలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హాల్ టికెట్లను బుధవారం విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సైట్ నుంచి హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ తెలిపింది. 23న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు పరీక్ష జరగనుంది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం.20/ర.భ/2024-25/భీమవరం తేది: 07.02.2025
పశ్చిమ గోదావరి జిల్లాలో (ర.భ) భీమవరం డివిజన్‌లో భవనముల మరమ్మతులు 2 పనులకు (Judicial Buildings) ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. అంచనా వ్యయం: రూ.13.70 లక్షలు. టెండరు పెట్టుటకును తేది: 17.02.2025, మ.2.00గం. నుండి 06.03.2025, మ.2.00గం. వరకు. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ http://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజన్, భీమవరం.
DIPR.NO. 15329/CL/ADVT/1/1/2022-23 తేది: 12.02.2025



డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.
ఓ.ఎ.నెం.1208/2024
డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (గణపవరం), ప్రాతినిధ్యం వహించువారు మేనేజర్ & అధీకృత సంతకందారు ... దరఖాస్తుదారు
మరియు
ప్రతివాది
పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు
తేది.27.02.2025న ఉదయం 10.30 గంటలకు
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు



డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.
ఓ.ఎ.నెం.1206/2024
డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (గణపవరం), ప్రాతినిధ్యం వహించువారు మేనేజర్ & అధీకృత సంతకందారు ... దరఖాస్తుదారు
మరియు
ప్రతివాది
పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు
తేది.27.02.2025న ఉదయం 10.30 గంటలకు
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు



నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
NIWAS HOUSING FINANCE
[ అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన
సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
తేదీ : 13.02.2025

# అన్నదాతలకు అండగా నిలవాలని..

అందరికీ ఆరోగ్యం అందించాలని... డాక్టర్ అవ్వాలనుకున్నారు. అది సాధ్యంకాదు.... అన్నదాతలకు అండగా నిలవాలని వ్యవసాయంలో పరిశోధనలు చేశారు. డాక్టరేట్ అందుకోవడమే కాదు... భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్) శాస్త్రవేత్తగానూ ఎంపికయ్యారు. ఆమె డా.కొత్తూరు గ్రీష్మారెడ్డి.కన్న కలలన్నీ నెరవేరవు. అలాగని కలలు కనడం ఆపేయలేం.



జీవితమైనా అంతే,

ఎప్పుడైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయినా ప్రయాణాన్ని ఆపేయలేదు. ప్రత్యామ్నాయం మనకోసం ఎదురుచూస్తుందని నమ్మి ముందడుగు వేస్తే చాలు. విజేతలు కాగలం. అందుకు నేనే ఉదాహరణ. మాది మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ దగ్గర వింజమూరు. నాన్న కొత్తూరు. శ్రీనివాసరెడ్డి రైతు. అమ్మ ప్రసన్న గృహిణి. నన్నూ, చెల్లి రమ్యను బాగా చదవాలన్న ఆలోచనతో మా ఫ్యామిలీ చిన్నప్పుడే మహబూబ్‌నగర్ టౌన్‌కి మారిపోయింది. ఆ సమయంలో కొందరు ఆడపిల్లల చదువుకి అంత ఖర్చు పెట్టేశారు. అసలు పెద్ద చదువులే వద్దన్నారు. కానీ, అమ్మానాన్నా అవేవీ పట్టించు కోకుండా ప్రోత్స హించారు. వాళ్ల కష్టాన్ని తెలుసుకునే మేమూ బాగా చదివేవాళ్లం. పది, ఇంటర్ లో మంచి మార్కులూ సాధించాం..




**ఆ అనుభవంతోనే...**

ఎంసెట్ రాసి వైద్యురాల్ని కావాలనుకున్నా. 5 వేలకు పైగా ర్యాంకు వచ్చింది. అప్పట్లో మెడికల్ కాలేజీలు, సీట్లు తక్కువగా ఉండటంతో... వైద్యవిద్య చదివే అవకాశం దక్కలేదు. అలాగని అక్కడే ఆగిపోలేను కదా.. ప్రత్యామ్నాయం ఆలోచిస్తుంటే వ్యవసాయ విద్య ఆకర్షించింది. మాది రైతు కుటుంబం. నాకూ ప్రకృతి అన్నా, మొక్కలన్నా ప్రాణం. అలా బీఎస్సీ అగ్రికల్చర్ వైపు నా అడుగులు పడ్డాయి. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యా లయంలో చదివా. క్షేత్రస్థాయి అవగాహనలో భాగంగా ఆరునెలలు వరంగల్ ఏర్పాటు పల్లెల్లో రైతులతో కలిసి పనిచేశా. ఆ అనుభవమే శాస్త్రవేత్తగా మారి నా తండ్రిలాంటి మరెంతో మంది రైతులకు ఉపయోగపడే పరిశోధనలు చేయాలనే సంకల్పాన్నిచ్చింది. ఆపై మహారాష్ట్రలో ఎమ్మెస్సీ (అగ్రికల్చర్) పూర్తిచేశా. ఆ సమయంలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ని అందుకున్నారు. తర్వాత పీహెచ్ చేయాలన్న లక్ష్యంతో హైదరాబాద్ తిరిగొచ్చి అగ్రికల్చరల్ యూనివర్సిటీలో కొత్తగా చేరా... ఐకార్ భారతీయ నూనె గింజల పరిశోధనా సంస్థ (ఐఐఓఆర్) లో పీహెచ్‌ఎ పరిశోధన చేశా. ఆముదం పంటలో బూడిద తెగులు నా పరిశోధనాంశం. 2022లో పీహెచ్ పూర్తయింది. ఈలోగా వ్యవసాయ పరిశోధన మండలిలో (ఐకార్) శాస్త్రవేత్తల ఉద్యోగాలకు ప్రకటన జారీ అవడంతో దరఖాస్తు చేశా, జాతీయ స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించా. ప్లాంట్ పాథాలజీ శాస్త్రవేత్తగా ఎంపికయ్యా. ఆడపిల్లలు ఎందుకు తీసిపోరని నమ్మిన అమ్మానాన్నల నమ్మకాన్ని నిలబెట్టా.


# కష్టాన్నీ దాటి ఆర్థిక స్థిరత్వం పొంది..


దేశం కాని దేశం, లక్షల్లో బ్యాంకు అప్పు, తీవ్రమైన అనారోగ్య సమస్య, చదువు పూర్తి చేయకుండానే తిరిగి రావాల్సిన పరిస్థితి కానీ ఆ అమ్మాయి... 'నాన్నా... ప్లీజ్ 'డబ్బులు పంపండి' అని అడగలేదు. డిప్రెషన్‌కి లోనవలేదు. తనని తాను నమ్మి దేశానికి తిరిగొచ్చింది. అమ్మా నాన్నలకు ధైర్యం చెప్పింది. అనారోగ్యాన్ని అధిగమించింది. అప్పు తీర్చి పెట్టుబడుల దిశగా ఎదిగింది. అదెలా సాధ్యమైంది..? +శైలీ ఆంగనే గ్రాడ్యుయేషన్ పూర్తయింది. తరువాత ఏం చేయాలి? ఆలోచనలో పడిపోయిందామె. ఇప్పటికే తను ఫ్రెంచ్ నేర్చుకుని ట్యూషన్లు చెబుతోంది. భాషలోనే ముందుకెళ్లడం ఉత్తమం అనుకుని... లెవెల్(ఫ్రెంచ్ ప్రొఫిషియెన్సీలో ఇంటర్మీ డియట్ స్థాయి) చదవడానికి సొంతూరు ముంబయి నుంచి ఫ్రాన్స్ వెళ్లింది. ఫ్రెంచ్ మాట్లాడేవాళ్లకు అక్కడ చాలా అవకాశాలు ఉంటాయని తెలుసుకుని, మాస్టర్స్ కూడా చేస్తే బావుంటుందనుకుంది. తన కోర్సు అయి పోయాక తిరిగి భారత్‌కు వచ్చేసి అమ్మానాన్నలను ఒప్పించింది. అయితే వాళ్ల ఆర్థిక స్థోమత అంతంత మాత్రమే కావడంతో విద్యారుణం తీసుకున్నారు. వాళ్ల ఇంటిని కూడా సెక్యూరిటీగా పెట్టాల్సి వచ్చింది. ఎలాగైతేనేం, 2019లో ఫ్రాన్స్‌లో అడుగు పెట్టింది శైలీ. ఇంటికొచ్చాక పరీక్షలు చేయిస్తే... వెన్నెముకకి అరుదైన ఇన్ఫెక్షన్ సోకిందని తెలిసింది. వెంటనే చికిత్స తీసుకోవడం ప్రారంభించింది. కానీ ఇలాంటి సమయం లోనూ తన లక్ష్యాన్ని మరవలేదు. థీసిస్ పూర్తిచేసి, ఆన్లైన్లోనే సమర్పించింది. అలా 2022 జులైకల్లా మాస్టర్స్ డిగ్రీనీ అందుకుంది. అయితే, విదేశాల్లో చదువు, వైద్యానికయ్యే ఖర్చులు కుటుంబ ఆర్థిక స్థితిగతులపై చాలానే ప్రభావం చూపించాయి. వీటినుంచి ఎలాగైనా బయటపడాలనుకుంది శైలీ. మరో వైపు బ్యాంకు రుణం... నెలవారీ వాయిదాలూ దగ్గరి కొచ్చేస్తున్నాయి. కుటుంబంలో సంపాదించేది తనొక్కతే. అమ్మానాన్నలు తనపై ఆధారపడిన వారే. ఈ పరిస్థితుల్లో తనను ఆదుకుంది నైపుణ్యాలే. బెడ్ మీద ఉన్న సమయంలోనూ పొట్టపై ల్యాప్‌టాప్ పెట్టుకుని మరీ ఆన్లైన్లో ఫ్రెంచ్ తరగతులు చెప్పేది. అలా ఎంతోకొంత ఆదాయం అందేది. ఇక అప్పుడే బ్యాంక్ లోన్కు వాయిదాలు మొదలయ్యాయి. అయితే, తన అనారోగ్య పరిస్థితివల్ల మరికాస్త సమయం ఇవ్వాలని ధైర్యం చేసి బ్యాంకు వాళ్లను అభ్యర్థించింది శైలీ. ఇందుకు బ్యాంకూ అంగీకరించే సరికి కాస్త భారం తగ్గింది. 2023కల్లా పూర్తిగా కోలుకున్న శైలీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్గా ఉగం సంపాదించింది. పగలు జాబ్ చేస్తూ సాయంత్రం విద్యార్థులకు ఫ్రెంచ్ ట్యూషన్లు చెప్పేది.






ఈ రెండు ఆదాయ మార్గాల తోనే లోన్ ఈఎంఐ కట్టడం ప్రారం భించింది. నిపుణుల సలహా తీసుకుని... తన ఆదాయంలో 25శాతం ఇంటి ఖర్చులకీ, 21శాతం లోన్కి, 45శాతం మ్యూచువల్ ఫండ్, మరో 9శాతం పొదుపునకీ విభజించుకుంది. గతం నేర్పిన పాఠాలతో తనతోపాటు తల్లిదండ్రులకూ ఆరోగ్యబీమా తీసుకుంది. తనకోసం రూ.50లక్షలతో టర్మ్ పాలసీ చేయించుకుంది. ఇలా ఒక్కో కష్టాన్నీ దాటుకుంటూ ఆర్థిక స్థిరత్వం సంపాదించుకుంది. సవాళ్లు ఎన్ని ఎదురైనా సరే. ఆర్థిక ఒత్తిళ్లను తట్టుకుని నిలబడి, అనుకున్న లక్ష్యాలను చేరుకున్న 27ఏళ్ల శైలీ ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదా!












# మగువ మెడకు నాజూకు నగ !



అమ్మాయిలకు ఉండే మోజు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టాం కదా... నయా డిజైన్లు ఏమొచ్చాయని వెతికే ఆరాటమే అందరిదీ. అయితే నిన్నమొన్నటి వరకూ ముత్యాలు, పచ్చలు, దేవతామూర్తుల నమూనాలతో భారీగా కనిపించిన చోకర్లు... ఇప్పుడు మినిమాలిజంతో మెప్పించడానికి వచ్చేశాయి. సింపుల్గా, స్టైలిష్ లుక్‌తో కట్టిపడేయాలనుకునేవారికి ఇవి చక్కటి ఎంపిక. మెడలో కనీ కనిపించనట్లు ఉండటమే వీటి ప్రత్యేకత. అందుకే, సంప్రదాయ వేడుకలకే కాదు.. ఫ్యూజన్ పార్టీలకూ చక్కగా అమరిపోయింది. ఆకట్టుకుంటున్నాయి. వీటిల్లో అచ్చంగా బంగారంతో చేసినవీ, నవరత్నాలతో పొదిగినవీ, వజ్రాలు అమర్చినవీ... అన్నీ ఇలా నాజూగ్గా నగిషీలద్దుకుంటున్నాయి. వీటినోసారి మీరూ. చూసి నచ్చింది ఎంచుకోండి.









# జలుబుకు శొంఠి మంచి మందు



వర్షాలు పడుతున్నాయి. ఈ ముసురుకి జలుబు, దగ్గు, జ్వరం.. ఇట్టే వచ్చేస్తుంటాయి. వీటితో పాటు అజీర్తి, వికారం వంటి వాటిని త్వరగా తగ్గించడానికి శొంఠి చక్కటి పరిష్కారం. ఇది మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. అవేంటో? ఇంతకీ దీన్ని ఎలా వాడాలో చూద్దామా.. ఆగని తుమ్ములు, జ్వరం వచ్చిన భావన.. ఏపనీ చేయనివ్వవు. ఇలాంటప్పుడు శొంఠిపొడికి చిటికెడు బెల్లం ముక్క కలిపి రోజూ తిని చూడండి. జలుబు పరారవుతుంది. లేదంటే చిన్న శొంఠి ముక్క, రెడు లవగంగాలు, కాస్త పసుపు, ఉప్పు నీళ్లల్లో వేసి మరిగించి, గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగితే సరి. గొంతు గరగర తగ్గుతుంది.

✦ ఈ కాలంలో అన్నం తినేటప్పుడు మొదటి ముద్దలో కాస్త శొంఠి పొడి, ఆవునెయ్యి కలిపి తినండి ఇది జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అజీర్తిని పోగొట్టి, ఆకలిని పుట్టిస్తుంది.

✦ వేడి నీళ్లల్లో శొంఠి పొడిని కలిపి మరగించి, అరచెంచా తేనె కలిపి తాగితే, ఇది శరీరంలోని కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.

✦ రోజు రాత్రిపూట వేడి పాలల్లో కాస్త శొంఠి పొడి పావు చెంచా చక్కెర కలిపి తాగండి మూత్రాశయ ఇబ్బందులు తగ్గుముఖం పడతాయి.

## చెలి చిట్కా

గుండె నొప్పి వున్నచోట 200 గ్రాములు దురదగుండాకు ముద్దవేసి నొప్పి వున్నచోట పెట్టే ఇత్తడి చెంబులో వేడిబొగ్గులు వేసి కాపడం పెడితే గుండెనొప్పి కొన్ని సం॥ల వరకు అగుపడదు. మోకాలు నొప్పులకు కూడా ఈ వైద్యం పనిచేయును.

# ఒత్తిడి డిప్రెషన్‌కు దారి తీస్తుంది..

వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: మా అమ్మాయి ఇంటర్ రెండవసంవత్సరం చదువుతోంది. గత కొంత కాలంగా ముభావంగా ఉంటోంది. గతంలోలాగా చురుకుదనం, ఉత్సాహం చూపలేకపోతోంది. గత రెండు వారాలనుంచి అప్పుడప్పుడు ఏడుస్తోంది. చచ్చి పోతే ఏ బాధా ఉండదని విరక్తిగా ఆట్లాడుతోంది. రోజు ఉదయం నాలుగు ఇడ్లీలు తినేది, ఇప్పుడు రెండు ఇడ్లీలు లేదా ఒక దోశ చాలంటోంది. అన్నం తినడం కూడా తగ్గించి వేసింది. ఒక్కోసారి ఆకలి కాలేదంటూ ఒక్కోపూట తినడం మానేస్తోతుంది. కారణం అడిగితే చెప్పడం లేదు. ఈ మధ్య బరువు తగ్గిపోతోంది. వెంట్రుకలు ఎక్కువగా కాలిపోతున్నాయి. రుతుక్రమం ఆలస్యం అవుతోంది. ఆమెకు ఎలాగైనా ఐఐటిలో సీటు సంపాదించాలన్న లక్ష్యంతో పేరున్న కాలేజీలో చదివిస్తున్నాము. మావారు ఒక పేరున్న కంపెనీలో ఇంజనీరు.నేను ఎంబిఎ చదివి ఒక్క పెద్ద కంపెనీలో ప్రొకూర్‌మెంటు మేనేజరుగా ఉన్నాను. ఒక విధంగా చెప్పాలంటే మాది సంపన్న కుటుంబం. ఇంత హోదా ఇన్ని సౌకర్యాలు ఉన్నందున మా అమ్మాయిని ఐఐటిలో చదివించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఆమె కూడ పదో తరగతి చదివే సమయంలో ఐఐటి చదవాలన్న లక్ష్యం ఏర్పరచుకున్నది. ఆమె ఇష్ట ప్రకారం, కోరుకున్న కాలేజీలో చదివిస్తున్నాము. అయితే ఇప్పటి పరిస్థితి చూస్తే ఆమె పరీక్షలు పాసైతే చాలు అనిపిస్తోంది. మా ఇంట్లో పనిచేసే ఆమె కూతరు రెండేళ్ళ క్రితం చెన్నై ఐఐటిలో సీటు తెచ్చుకున్నది. ఆ అమ్మాయిని చూసి నేర్చుకోమని అప్పుడప్పుడు చెపుతుంటాము. మా బంధువులలో మెడిసిన్, ఇంజనీరింగ్ చదివి గొప్పగా సంపాదిస్తున్న వారిని గూర్చి చెపుతుంటాము. అయినా మా అమ్మాయి ధైర్యంగా చదవలేక డీలా పడుతున్నది. రెండు రోజుల క్రితం కాలేజి ప్రిన్సిపాల్ నన్ను, మావారిని పిలిచి, మా అమ్మాయికి కౌన్సె లింగ్ ఇప్పించమని సూచించారు. ఆమె డిప్రెషన్‌తో బాధపడుతున్నందున ఆత్మహత్యను పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మా అమ్మాయిలో ఆత్మ విశ్వాసం నింపడానికి మార్గం చెప్పండి. - ఒకసోదరి, రాజమండ్రి.



జవాబు : అమ్మా, ఐఐటి సీటు సాధించడం, ఆత్మ విశ్వాసం నింపడం పక్కన బెట్టి ఆమె సమస్యను అర్థం చేసుకునే ప్రయత్నం చేయండి. మీరు చెప్పిన లక్షణాలను బట్టి ఆమె డిప్రెషన్‌తో బాధపడుతున్నది. తీవ్రస్థాయి డిప్రెషన్ ఆత్మ హత్యకు ప్రేరణగా మారే ప్రమాదం ఉంది. తల్లి తండ్రులుగా మీ ఆశయం, విద్యార్థిగా ఆమె లక్ష్యం మంచిదే. అయితే తెలివి తేటలు, శక్తి సామర్థ్యాలు ' నైపుణ్యాలు తగినతగా లేనప్పుడు లేదా అవకాశాలు ఎదురైనప్పుడు లక్ష్య సాధన కష్టవుతుంది. ఇలాంటి సందర్భాలలో అసలు సమస్యలు, కారణాలు గుర్తించి. సరిదిద్ద వలసిన అవసరం ఉంది. అలా కాకుండా ఎవరి పేరో చెప్పి వారి లాగా సాధించమంటే కుదరదు. ఇతరులతో పోల్చి, పెద్ద పెద్ద మాటలు చెప్పి ఒత్తిడి పెంచితే డిప్రెషన్‌కు దారితీసే ప్రమాదం ఉంది. ఇప్పుడు మీ ఒత్తిడి పెంచి ఆమెలో ప్రతి కూలభాలకు ఊతమిస్తున్నారు. ఆమె చదువులో వెనకబడు తుంటే ప్రత్యేక శద్ధతీసుకోండి. ఒకవేళ హార్మోన్ల అసమతుల్యత, టీనేజి సమస్యలు ఉంటే గమనించి చికిత్స చేయించండి. కేవలం ఉపదేశాలు, మాటలతోనే అన్ని పరిష్కారం కావని గుర్తించండి. శక్తి మించిన పనులు, లక్ష్యాల వల్ల ప్రతికూలభావాలు చెలరేగి ఒత్తిడిని పెంచుతాయి. ఒత్తిడి డిప్రెషన్‌కు దారి తీస్తుంది. రెండూ కలసి సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. కాబట్టి మీ అమ్మాయిని సైకాలజిస్టుకు చూపండి. వారు అన్ని పరిశీలించి తగిన సూచనలు ఇస్తారు.

# డబ్బు దాస్తున్నారా ?

పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలంటే ఏ తల్లిదండ్రులైనా కోరుకుంటారు. చదువు, పెళ్లి.. వీటికోసం ఆ దిశగా పొదుపు, మదుపు చేయాలి.



✦పిల్లలు ఎంత చిన్నగా ఉన్నప్పుడు ఇవి మొదలు పెడితే అంత మంచిది. 'పవర్ ఆఫ్ కాంపౌండింగ్' ద్వారా అది పెద్ద మొత్తం వారికి ఆర్థిక స్వేచ్ఛ ఇస్తుంది. రుణం లేకుండానే ఉన్నత చదువులు పూర్తిచేయొచ్చు. వారి ఇష్టాలకూ కొంత కేటాయించవచ్చు. ఇందుకు చాలా రకాల పెట్టుబడి మార్గాలున్నాయి. వీటిని పిల్లల పేరుమీదే తీసుకోవచ్చు. ✦ డిప్రెషన్ స్వల్ప వ్యవధి **లక్ష్యాల కోసం:** ఐదేళ్లు అంతకంటే తక్కువ వ్యవధి లక్ష్యాలు దీన్లోకి వస్తాయి. కంప్యూటర్ కొనడానికి, స్కూల్ ఫీజు కట్టడానికి... ఫిక్స్ , రికరింగ్ డిపాజిట్లను ఏంచుకుంటే, తక్కువ రిస్కుతో ఉండి, గ్యారంటీ రిటర్న్లు వస్తాయి.✦. లిక్విడ్ ఫండ్స్, స్వల్ప వ్యవధి నిధులు.. ఈ తరహా మ్యూచువల్ ఫండ్లు షార్ట్ టర్మ్ డెట్లలో పెట్టుబడి పెడతాయి. ఈ వ్యవధి 12-18నెలలు ఉంటుంది. రిస్కూ తక్కువ.

**మధ్య వ్యవధి లక్ష్యాలు: 5** 10 ఏళ్ల లక్ష్యాల కోసం, కాలేజీ చదువులకు, పిల్లల మొదటి వాహనం కొనేందుకూ ఎంపిక చేసుకోవచ్చు. వీటికోసం ఈక్విటీ, డెట్ రెండూ కలిపి మదుపు చేసే హైబ్రిడ్ ఫండ్స్ ఎంచుకోవాలి.దీర్ఘకాల లక్ష్యాలు: పదేళ్లు ఆపైన వ్యవధి ఉంటుంది. ఉన్నత చదువులు, పెళ్లి, ఇల్లు కొనేటప్పుడు డౌన్‌పేమెంట్ కోసం అక్కరకు వస్తాయి. పొందే మార్గాలు...

✦ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టండి. దీర్ఘకాలంలో చెప్పుకోదగ్గ రిటర్న్లు వస్తాయి.! మ్యూచువల్ ఫండ్స్ పిల్లల అవసరాల దృష్ట్యా తెచ్చినవి. వారి మైనారిటీ తీరే వరకు లాకిన్ పీరియడ్ ఉంటుంది.✦ పీపీఎఫ్: ఈ పథకంలో వడ్డీ మెరుగ్గా ఉంటే , పన్ను మినహాయింపు ఉంటుంది.

# వెలిగించిన దీపం

ఆధ్యాత్మికం

ఇచ్చా
**మరణం అనేది సాయివంటి మహనీయులు సొత్తు.** వారికి ఇష్టమైతే వెల్లడి చేస్తారు. లేకుంటే లేదు. సాయింటి సత్పరుషులు సూచనలు కూడా అప్పుడప్పుడు ఇచ్చేవారు వారి మరణం గురించి, నాలుగు నెలల తరువాత సమాధి చెందుతాపననగా సాయిబాబా , కాశీం అనే వ్యక్తితో ఔరంగాబాదు వెళ్లి అక్కడ ఉండే షంషుద్దీన్ మియాను రద్దించు అతనికి ఈ రెండు వందల రూపాయలివ్వు అక్కడ మౌలు, కవ్వాలి, న్యాస్ జరిపించు ఇంకా బన్నే మియా దగ్గరకు వెళ్లి వారి మెడలో ఈ పూల మాల వేసి 'సన్ దిన్, నవ్ తారీక్ అల్లా మియానే అప్నాదేనియా లేగయా, మర్జీ అల్లాకి అని చెప్పు' ఈ సంఘటన జూన్ మాసంలో జరిగి ఉంటుంది. కాశీం, ఇమాంభాయ్, భోటేఖాన్, అమీర్‌లు ఔరంగాబాదు చేరారు. షంషుదీనదన్‌ను కలిసి వచ్చిన పని చెప్పారు. షంషుద్దీన్ ఎంతో మందిని ఆహ్వానించి ఘనంగా సంతర్పణ (న్యాస్) చేశాడు. తరవాత సాధువులను గురించి కవ్వాలీ జరిపించాడు. మౌలు కూడా (దేవుని స్తుతిస్తూ పాడే పాటలు) చేయించాడు ఇక బన్నేమియా దగ్గరకు పోయారు వారు అప్పటికి బన్నేమియాకు 102 ఏండ్లు. సాయిబాబా సమకాలికులలో పేరు ప్రఖ్యాతులున్న సూఫీ యోగు ముగ్గురు।



బన్నేమియా, బన్నేమియా అసలు పేరు హజ్రత్ ఆడంషా బియాబాని రిఫాయత్ చిస్తీ. ఆయన చిస్తీ సాంప్రదాయకుడని అంటారు. సాయిబాబాయే ఈయనకు దివ్య దర్శనమును ఇప్పించి, ఔరంగాబాదుకు పంపారని మెహర్ బాబా అంటారు. ఏది ఏమైనా బన్నేమియా వద్దకు కాశీం మొదలైన వారు పోగా, ఆయన తన్మయత్వంతో ఒక చేయి పైకెత్తి, వేరొక చేయి క్రిందకు పెట్టి నిలబడి ఉన్నారు. బన్నేమియా నిజ స్థితికి వస్తారమోనని గుంటవరకు వేచి ఉన్నారు వారు, నిజస్థితికి రాకుంటే సాయిబాబా ఇచ్చిన పూలమాలను ఆయన మెడలో వేశాడు ఇమాంఖాన్. బన్నేమియా మామూలు స్థితికి రాగానే సాయిబాబా చెప్పిన మాటలను చెప్పారు. అప్పుడు బన్నేమియా తదేకంగా కాశం వైపు చూస్తూ ఉండిపోయారు. కన్నుల నుండి నీరు కారసాగింది. ఇక వారు బనేననమియా దగ్గర సెలవు తీసుకుని షిరిడీ చేరారు. బన్నేమియా సాయి బాబాసమాధి చెందిన 3 సంవత్సరములకు సామాధి చెందారు. సాయి ముందస్తు సూచనను కొందరు మాత్రమేచెందారు. సాయి ముందస్తు సూచనను కొందరు మాత్రమే గ్రహించగలిగారు. - యం.పి.సాయినాథ్

# స్వల్ప స్కోరుకే శ్రీలంక పరిమితం

## ఆస్ట్రేలియా పేసర్ నాథన్ అద్భుత బౌలింగ్


**న్యూఢిల్లీ:** రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక సెంచరీతో మెరిశాడు. కొలంబో వేదికగా బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో కష్టాల్లో ఉన్న తన జట్టును అసలంక ఒంటిచేత్తో ఆదుకున్నాడు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక 55 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో అసలంక, వెల్లలగే (30), మిగతా టెయిలెండర్ల సాయంతో ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. మరో ఎండ్‌లో బౌలర్ ఎషాన్ మలింగను (26 బంతుల్లో 1 నాటౌట్) పెట్టుకుని అసలంక కెరీర్‌లో నాలుగో వన్డే సెంచరీని పూర్తి చేశాడు. అసలంక 112 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్కును తాకాడు. 127 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అసలంక తొమ్మి దోవి కెట్గా వెనుదిరిగాడు. అదే ఓవర్లో అషిత ఫెర్నాండో డకౌట్ కావడంతో శ్రీలంకఇన్నింగ్స్ 46 ఓవర్లలో 214 పరుగులవద్ద ముగిసింది.అంతకు ముందు శ్రీలంక బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాట పట్టారు. ఓపెనర్లు పథుమ్ నిస్సంక 4, అవిష్క ఫెర్నాండో ఒక్క పరుగుకే ఔటయ్యారు. వన్డౌన్‌లో వచ్చిన కుసాల్ మెండిస్ 19 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత కమిందు మెండిస్ 5, జనిత్ లియనాగే 11 పరుగులకు ఔటయ్యారు. టెయిలెండర్లు వనిందు హసరంగ 7, మహీశ్ తీక్షణ 2 పరుగులకు ఔటయ్యారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఇల్లిస్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇల్లిస్ 9 ఓవర్లలో 2 మెయిడిన్లతో 23 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. మరో పేసర్ ఆరోన్‌హార్డీ 6 ఓవర్లలో 13 పరుగులిచ్చి అవిష్క ఫెర్నాండో, కుసాల్ మెండిస్ వికెట్లు పడగొట్టాడు. సీన్ అబాట్ 3, స్పెన్సర్ జాన్సన్ 2, మాథ్యూ షార్ట్ ఓ వికెట్ పడగొట్టారు. కాగా, ఈ వన్డేకు ముందు జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది.



# స్నూకర్‌లో పంకజ్‌కు జాతీయ టైటిల్

**న్యూఢిల్లీ:** భారత స్టార్ క్యూయిస్ట్, ప్రపంచ చాంపియన్ పంకజ్ అద్వానీ తన ఖాతాలో 36వసారి జాతీయ టైటిల్‌ను జమ చేసుకున్నాడు. ఇండోర్‌లో జరిగిన91వ జాతీయ స్నూకర్ చాంపియన్‌షిప్ ఫైనల్లో పంకజ్ 5-1 ఫ్రేమ్‌ల తేడాతో బ్రిజేశ్ దమానిపై నెగ్గాడు. కాగా 15 నుంచి ప్రారంభంకానున్న ఆసియా స్నూకర్ చాంపియన్‌షిప్‌లో పంకజ్‌తో పాటు, బ్రిజేశ్ జాతీయ జట్టు తరఫున ఆడే అవకాశం దక్కించుకున్నారు. అంతర్జాతీయటోరీనల్లో పాల్గొనే అవకాశం ఇచ్చే ఈవెంట్ ఇదొక్కటే కావడంతో తీవ్ర పోటీ ఎదురైంది.





ఆట

# రాయల్ ఛాలెంజర్స్‌కు బిగ్ షాక్

## గాయాల బారిన కీలక ప్లేయర్లు

## ఫామ్‌లో లేని మహిళా ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** మరో రెండు రోజుల్లో మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ప్రారంభం కానుంది. 14 నుంచి ఈ సీజన్ మొదలు కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) గుజరాత్ టైటాన్స్‌తో ఓపెనింగ్ మ్యాచ్ లో తలపడనున్నాయి. అయితే ఈ సారి ఆర్సీబీలో కొంతమంది స్టార్ ప్లేయర్స్ గాయాలబారిన పడటం కాస్త ఆందోళన కలిగించే విషయమే.ఇప్పటికే సోఫీ డిఫైన్ వ్యక్తిగత కారణాలతో కాస్త బ్రేక్ తీసుకుంది. స్పిన్నర్ సోఫీ మోలినెక్స్ గాయం కారణంగా అందుబాటులో ఉండట్లేదు. కేట్ క్రాస్ కూడా గాయం కారణంగా తప్పుకుంది. ఇక రీసెంట్‌గా యాషెస్ సిరీస్‌లో గాయపడి కోలుకున్న ఆల్ రౌండర్ ఎల్లిసె పెర్రీ మళ్లీ జట్టుతో కలిసింది. కానీ ఆమె ఇంకాపూర్తిగా ఫిట్‌నెస్ సాధించినట్లు కనిపించట్లేదు. దీంతో మోలినెక్స్ స్థానంలో చార్లీడీన్(ఇంగ్లాండ్), డివైన్, క్రాస్ స్థానంలో హీథర్ గ్రహమ్, కిమ్ గర్త్ ను తీసుకొచ్చారు. అయితే గాయపడిన ఆటగాళ్ల స్థానంలో మిగతా ప్లేయర్స్‌తో భర్తీ చేసి,పేపర్ మీదబలంగా కనిపిస్తోన్న ఆర్సీబీలో కొంతమంది ప్లేయర్స్ ఫామ్ లో లేకపోవడంకూడా కలవరపెడుతోంది.ప్రధానంగా ఆర్సీబీ 2024 విజయంలో కీలకంగా వ్యవహరించన ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ ఎల్లిస్ పెర్రి ప్రస్తుతం అంతగా ఫామ్‌లో కనిపించట్లేదు. రీసెంట్‌గా యాషెస్ సిరీస్‌లో మూడు వన్డేలో కేవలం 76 పరుగులే చేసింది. అందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. మూడు టీ20ల్లో అయితే కేవలం 21 పరుగులే చేసింది. ఒక టెస్ట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 2పరుగులే చేసింది. చూడాలి మరి గాయపడిన ఈ ఎల్లిస్ పెర్రి పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించి, డబ్ల్యూపీఎల్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తుందనేది ప్రశ్న అవుతోంది.ఇక 2024లో 28 ఏళ్ల సబ్బినేని మేఘన ఆరు ఇన్నింగ్స్ లో 168 పరుగులు చేసింది. అందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. అయితే 2022లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్ రీసెంట్‌గా ఫామ్ కోల్పోయింది. సీనియర్స్ ఉమెన్స్ టీ20 ట్రోఫీలో ఏడు ఇన్నింగ్స్‌లో 11.29 యావరేజ్‌తో కేవలం 79 పరుగులు మాత్రమే చేసింది. అందులో 25 తన టాప్ స్కోర్. అలానే సీనియర్ ఉమెన్స్ వన్డే ట్రోఫీలోనూ ఆమె ఏడు ఇన్నింగ్స్‌లో 23.83 యావరేజ్ తో 143 పరుగులు చేసింది. అందులో 41 ఆమె అత్యధిక స్కోరు. అలాగే ఇంగ్లాండ్ బ్యాటర్ డాని వ్యాట్ హోడ్జ్ ఈ సీజన్ తో డబ్ల్యూపీఎల్ డెబ్యూ ఇవ్వనుంది. ఈమె 2025 యాషెస్ సిరీస్ లో పరుగులు చేయడానికి కష్టపడింది. మూడూ వన్డేల్లో 73 పరుగులు చేయగా, మూడు టీ20ల్లో కేవలం 69 రన్స్ చేసింది. ఒక్క టెస్ట్ లో రెండు ఇన్నింగ్స్ లు కలిపి 24 పరుగులే చేసింది. అలా ప్రస్తుతం ఆమె ఫామ్ లో లేక ఇబ్బంది పడుతోంది.



# మ్యాచ్ ఫిక్సింగ్‌లో.. బంగ్లా మహిళా క్రికెటర్ షోహెలీపై నిషేధం

**న్యూఢిల్లీ:** ఇన్నాళ్లు పురుష క్రికెటర్లకే పరిమితమైన మ్యాచ్ ఫిక్సింగ్ జాడ్యం తాజాగా మహిళా క్రికెట్‌కు సైతం అంటుకున్నట్లుంది. మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు తేలడంతో బంగ్లాదేశ్ క్రికెటర్ షోహెలీ అక్తర్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఐదేళ్ల నిషేధం విధించింది. దీంతో అవినీతి, ఫిక్సింగ్ ఆరోపణలతో నిషేధానికి గురైన తొలి మహిళా క్రికెటర్‌గా 36 ఏళ్ల షోహెలీ నిలిచింది. 2023లో జరిగిన మహిళల టి20 ప్రపంచ కప్ సందర్భంగా బంగ్లాదేశ్, ఆస్ట్రేలియాల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. టోర్నీ ఆడుతున్న బంగ్లాదేశ్ క్రికెటర్‌ను సంప్రదించి ఫిక్స్ చేయాల్సిందిగా కోరినట్లు దీనిపై జరిగిన విచారణలో తేల్చారు. తను చెప్పినట్లు ఆ బంగ్లా క్రికెటర్ హిట్ వికెట్ అయితే 2 మిలియన్ల బంగ్లా కరెన్సీ టాకాలు (ఇండియన్ కరెన్సీలో 17 కోట్ల 36 లక్షల 94 వేల 600 రూపాయలు) ఇస్తానని ఆశ చూపింది.

సదరు బంగ్లా క్రికెటర్ షోహెలీ ప్రతిపాదనను తిరస్కరించడంతో పాటు, వెంటనే ఈ విషయాన్ని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లోని అవినీతి నిరోధక విభాగం (ఏసీయూ) దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై లోతుగా దర్యాప్తు చేపట్టిన అవినీతి నిరోధక విభాగం షోహెలీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు ప్రయత్నించినట్లు తేల్చింది. ఐసీసీలోని ఐదు ఆర్టికల్స్‌ను ఆమె అతిక్రమించిందని, దీంతో నిషేధాన్ని విధించామని ఇంటర్నేషలన్ క్రికెట్ కౌన్సిల్ ఒక ప్రకటనలో తెలిపింది.

# స్వర్ణంతో మెరిసిన ఎపి జ్యోతి, యాసిన్

## టిజి నందినికి స్వర్ణం, నిత్యకు కాంస్యం

**న్యూఢిల్లీ:** భారత స్టార్ అథ్లెట్ యర్రాజీ జ్యోతి జాతీయ క్రీడల్లో మరోసారి పసిడి ప్రదర్శనతో అదరగొట్టింది. డెహ్రాడూన్‌లో జరిగిన మహిళల అథ్లెటిక్స్ 200 మీటర్ల విభాగంలో 25 ఏళ్ల జ్యోతి జ్యోతి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. 200 మీటర్ల ఫైనల్ రేసును జ్యోతి అందరికంటే వేగంగా, అందరి కంటే ముందుగా 23.35 సెకన్లలో పూర్తి చేసి విజేతగా అవతరించింది. ఇక తెలంగాణ అమ్మాయి నిత్య రామరాజ్ (23.76 సెకన్లు) కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. గత ఆదివారం జ్యోతి 100 మీటర్ల హర్డిల్స్ ఈవెంట్లో వరుసగా మూడోసారి జాతీయ క్రీడల్లో బంగారు పతకం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. జిమ్నాస్టిక్స్‌లో భాగమైన మహిళల ట్రాంపోలిన్ ఈవెంట్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన షేక్ యాసీన్ స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. ఎనిమిది మంది పోటీ పడిన ఫైనల్లో షేక్ యాసీన్ తన విన్యాసాలతో మెరిపించి 39.790 పాయింట్లతో విజేతగా నిలిచింది. 2022 గుజరాత్ జాతీయ క్రీడల్లో యాసీన్ రజతం నెగ్గింది. కాగా ఏడు క్రీడాంశాల సమాహారమైన మహిళల హెప్టాథ్లాన్ (100 మీటర్ల హర్డిల్స్, హైజంప్, షాట్పుట్, 200 మీటర్లు, లాంగ్జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్లు) ఈవెంట్లో తెలంగాణకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి అగసార నందిని స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. రెండురో జులపాటు జరిగిన ఈ ఈవెంట్లో నందిని మొత్తం 5601 పాయింట్లు స్కోరు చేసివిజేతగా నిలిచింది.



# వాణిజ్యం

# వాళ్లకు పనిచేయడానికి ఆసక్తి లేదు: ఎల్‌అండ్‌టి చైర్మన్ సెన్సేషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఇంట్లో కూర్చుని ఎంతసేపని భార్య ను చూస్తూ ఉంటారు? ఇంట్లో కంటే ఆఫీసులో ఎక్కువ సమయం ఉంటా మని మీభార్యకు చెప్పండి. వారానికి 90గంటలు పని చేయండి. నేను ఆదివారాలు కూడా పనిచేస్తున్నా. ఆ రోజు మీతో పని చేయించలేకపోతున్నందుకు బాధపడుతున్నా. అలా చేయించగలిగితే నాకు చాలా హ్యాపీ అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన లార్సెన్ అండ్ టూబ్రో చైర్మన్ ఎస్‌ఎన్ సుబ్రహ్మణ్యన్ మరోమారు కీలక వ్యాఖ్యలు చేశారు. చెన్నైలో జరిగిన సిఐఐ మిస్టిక్ సౌత్ గ్లోబల్ లింకేజెస్ సమ్మిట్ 2025లో సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ, సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నిర్మాణ పరిశ్రమకు కార్మికుల కొరత ఏర్పడుతోంది. భారతదేశంలో కార్మికులు పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వం అందించే కొన్ని పథకాల కారణంగా కార్మికుల ఆర్థిక వ్యవస్థ బాగానే ఉందని, బహుశా ఈ కారణంగానే వారు పనిచేయడా నికి ఇష్టపడడం లేదని అన్నారు. కార్మికుల కొరత భారతదేశ మౌలిక సదుపాయాల నిర్మాణంపై ప్రభావం చూపుతోంది. ఎల్‌అండ్‌టి సంస్థకు 4 లక్షల మంది కార్మి కులు అవసరం. కానీ అవసర మైన మేర కార్మికులు లభించడం లేదు. అంతేకాకుండా ద్రవ్యోల్బణం కారణంగా కార్మికుల వేతనాలను కూడా సవరించాల్సిన అవసరం ఉందని సుబ్రహ్మణ్యన్‌పేర్కొన్నారు. కార్మికులలో మాత్రమే కాకుండా ఉద్యోగులలో కూడా అదే ధోరణి ఉందని సుబ్రహ్మణ్యన్ అన్నారు. నేను ఎల్‌అండ్‌టి కంపెనీలో ఇంజినీర్‌గా ఉద్యోగంలో చేరినప్పుడు, మా బాస్ ఢిల్లీలో పనిచేయాల్సి ఉంటుందనిఅన్నారు. దానికి నేను ఒకే చెప్పాను. కానీ ఇప్పుడు ఎవరికైనా ఢిల్లీలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని చెబితే ఉద్యోగాన్నే వదిలేసి వెళ్లిపోతారు అని అన్నారు. వారానికి 90 గంటలు, ఆది వారాలు కూడా పనిచేయాలని చెప్పిన సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలు గతంలో చర్చకు దారితీశాయి. దీనిపై ఆదార్‌పూనవాలా, ఆనంద్ మహీంద్రా, ఐటిసి సంజీవ్ పూరి వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలు స్పందిస్తూ, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ గురించి వివరించారు. గరిష్ట పని గంటలను వారానికి 70, 90 గంటలకు పెంచే ప్రతిపాదనను పార్లమెంట్‌కు కూడా చేరింది. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేలో వారానికి 60 గంటల కుపైగాపనిచేయడం వల్ల, ఆరోగ్యం దెబ్బ తింటుందని, ప్రతికూల ప్రభావాలు ఎదురవుతాయనివెల్లడించారు. రోజుకు 12 గంటలు, అంతకంటే ఎక్కువ సేపు పనిచేస్తే, శారీరక, మానసిక సమస్యలు ఎదురవుతాయని తెలిసింది.



# నష్టాలను వీడని స్టాక్ సూచీలు


**ముంబై, ఫిబ్రవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలను వీడడం లేదు. వరుసగా ఆరో రోజూ సూచీలు నష్టపోయాయి. ఓ దశలో సూచీలు భారీ నష్టాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ 76 వేలు, నిఫ్టీ 23వేల దిగువకు చేరాయి. అయితే మళ్లీ అంతే స్థాయిలో సూచీలు బలంగా పుంజుకోవడం, స్వల్ప నష్టాలకే సూచీలు పరిమితం కావడం ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చే అంశం. రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి వంటి షేర్లు సూచీలపై ఒత్తిడి పెంచగా, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఓ దశలో సెన్సెక్స్ దాదాపు 900 పాయింట్ల నష్టంతో 75,388.39 వద్ద కనిష్టానికి చేరి, చివరికి 122.52 పాయింట్లు నష్టపోయి 76,171.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 27.80 పాయింట్లు నష్టపోయి 23,044 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9 పైసలు క్షీణించి రూ.86.88 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు,



పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.

# మిడ్‌వెస్ట్ లిమిటెడ్ ఐపిఒకు సెబి ఓకే

**ముంబై, ఫిబ్రవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు అంతర్జాతీయ వాణిజ్య పరిణామాల మధ్య ఇటీవల క్షీణతను చూస్తున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా ట్రంప్ టారిఫ్ ప్రకటనలు వ్యాపారాలను ఆందోళనకు గురిచేయటం మార్కెట్లపై ప్రభావాన్ని చూపిస్తోంది. అయితే చిన్న గ్యాప్ తర్వాత ఐపీవోల మార్కెట్ తిరిగి రద్దీగా మారుతోంది. మిడ్‌వెస్ట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ కేంద్రంగా తన వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. తాజా ఐపీవో ద్వారా కంపెనీ తన మూలధన అవసరాల కోసం దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.650 కోట్లను సమీకరించేందుకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి నుంచి తాజాగా అనుమతులు పొందింది. వాస్తవానికి కంపెనీ సెబి నుంచి అనుమతుల కోసం సెప్టెంబర్ 30, 2024న పత్రాలు దాఖలు చేసింది. కంపెనీ తన ఐపీవోలో ఫ్రెష్ ఈక్విటీతో పాటు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంటుందని డీఆర్హెచ్పీలో వెల్లడించింది. కంపెనీ ప్రాథమికంగా ఐపీవో నుంచి రూ.650 కోట్లను రైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో రూ.5 ఫేస్ వ్యాల్యూ కలిగిన తాజా ఈక్విటీ షేర్లను విక్రయించటం ద్వారా రూ.250 కోట్లను సమీకరించనుంది. అలాగే మిగిలిన రూ.400 కోట్లను ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్ల వాటాల విక్రయం ఉంటుందని వెల్లడించింది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగుల కోసం కొంత వాటాను రిజర్వు చేసింది. అర్హులైన ఉద్యోగులు ఐపీవో బిడ్‌లో పాల్గొంటే వారికి షేర్లను ఇష్యూ ధర కంటే డిస్కౌంట్ రేటుకు అందించనున్నట్లు స్పష్టం చేసింది. కంపెనీ ప్రమోటర్ల వాటా విక్రయాలను పరిశీలిస్తే కొల్లారెడ్డి రామరాఘవ రెడ్డి రూ.360 కోట్ల షేర్లను విక్రయిస్తుండగా, మరో ప్రమోటర్ గుంటక రవీంద్రారెడ్డి రూ.40 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నట్లు వెల్లడైంది. కంపెనీ ప్రీ ఐపీవో ప్లేస్మెంట్ ద్వారా రూ.50 కోట్లను రైజ్ చేయాలని నిర్ణయించింది. ఇది జరిగితే తాజా ఈక్విటీ ఇష్యూ మరింత తగ్గనుంది. కంపెనీ తాజా జారీ ద్వారా వచ్చిన మెత్తంలో రూ.127.05 కోట్లను అనుబంధ సంస్థ మిడ్ వెస్ట్ నియోస్టోన్ ప్రైవేట్ లిమిటెడ్ విస్తరణకు వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ రెండవ దశ క్వార్ట్జ్ గ్రిట్ అండ్ పౌడర్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఈ మెత్తాన్ని వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ వ్యాపారం, హైదరాబాద్‌కేంద్రంగా పనిచేస్తున్న మిడ్‌వెస్ట్ లిమిటెడ్ కంపెనీ 1981లో స్థాపించబడింది. ఇది గ్రానైట్, మార్బుల్, క్వార్ట్జైట్, క్వార్ట్జ్ వంటి భారీ ఖనిజాలతో సహా సహజ రాతి తవ్వకాలలో విస్తృతమైన నైపుణ్యాన్ని కలిగి ఉంది.





# పెరిగిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ప్రత్యక్ష పన్నుల రూపంలో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.17.78 లక్షల కోట్ల నికర ప్రత్యక్ష పన్ను వసూలైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయంతో పోలిస్తే 14.69 శాతం వృద్ధి కనిపిస్తోంది. ప్రత్యక్ష పన్ను కేంద్ర మండలి (సిబిడిటి) విడుదల చేసిన తాజా గణాంకాలను పరిశీలించినప్పుడు, నాన్ కార్పొరేట్ పన్నుల ఆదాయం ఫిబ్రవరి 10 నాటికి 21శాతం పెరిగి రూ.9.48 లక్షల కోట్లకు చేరింది. ఇక కార్పొరేట్ పన్నుల ఆదాయం సైతం అధికమై రూ.7.78 లక్షల కోట్లుగా నమోదైంది. సెక్యూరిటీల లావాదేవీల పన్ను ఇదే కాలంలో 65శాతం పెరిగి రూ49,201 కోట్లుగా ఉంది. పన్ను చెల్లింపుదారులకు ఆదాయపన్ను శాఖ ఈ కాలంలో మొత్తం రూ.4.10 లక్షల కోట్లను రిఫండ్ చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే రిఫండ్‌లు 42 శాతం పెరిగాయి. ఇక ఫిబ్రవరి 10 నాటికి స్థూల ప్రత్యక్ష పన్నుల ఆదాయం 19 శాతం పెరిగి రూ.21.88 లక్షల కోట్లకు చేరింది.






2024-25 సంవత్సరంలో ఆదాయ పన్ను వసూళ్ల రూ.12.57 లక్షల కోట్లుగా ఉండొచ్చని ప్రభుత్వం ఇటీవలి బడ్జెట్‌లో సవరించిన అంచనాలు పేర్కొనడం విశేషం.

# నిషేధిత చైనా యాప్‌లు మళ్లీ వచ్చేశాయ్!

**చైనా, ఫిబ్రవరి 12:** దేశీయ భద్రత, డేటా గోప్యతపై ఆందోళన కారణంగా నిషేధించిన చైనా యాప్‌లు తిరిగి భారత్‌లోకి వచ్చేశాయి. యాప్‌ల పేర్లు, వెర్షన్లు మార్చి మళ్లీ విడుదలయ్యాయి. ఆ యాప్‌లలో కొన్నింటికి యాజమాన్య హక్కులు మారగా, మరి కొన్ని చైనా కంపెనీలుగానే కొనసాగుతున్నట్లు తెలిసింది. భద్రతా సమస్యల కారణంగా 2020లో దాదాపు 267 చైనా యాప్‌లపై భారత్ నిషేధం విధించింది. సరిహద్దులోని గల్వాన్ వద్ద భీకర ఘర్షణ తర్వాత దేశంలో చైనా ఉత్పత్తులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారత్ ఈ చర్యలు తీసుకుంది. అయితే ఇప్పుడు ఆ యాప్‌ల పేర్లు, వెర్షన్లు మార్చి తిరిగి భారత్‌లో విడుదలయ్యాయి. గతంలో నిషేధించిన యాప్‌లలో 36 అప్లికేషన్లు తిరిగి భారత్‌లోకి వచ్చాయి. వాటిలో కొన్ని బ్రాండింగ్, లోగోల్లో చిన్న మార్పులు చేసి తీసుకొచ్చారు. వీటిలో ఫైల్-షేరింగ్ సర్వీస్ గ్జెండర్, స్ట్రీమింట్ ప్లాట్‌ఫామ్ మ్యాంగో టివి, షాపింగ్ యాప్ టావోబావో, డేటింగ్ యాప్ టాన్‌టాన్, షాపింగ్, ఎంటర్‌టైన్‌మెంట్, ఫైల్ షేరింగ్, కంటెంట్ క్రియేషన్‌కు చెందిన అప్లికేషన్లు ఉన్నాయి. ఈ యాప్‌లన్నీ ఇప్పుడు గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్‌లలో డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అందుబాటులో ఉన్నాయి. నిషేధిత చైనా యాప్‌లు భారత్‌లోకి తిరిగి ప్రవేశించడానికి వేర్వేరు మార్గాలు ఎంచుకున్నాయి. ప్రముఖ ఫ్యాషన్ రిటైలర్ అయిన షీన్, రిలయన్స్ లైసెన్సింగ్ ఒప్పందం ద్వారా భారత్‌కు తిరిగి వచ్చింది. షీన్‌కు సంబంధించిన వినియోగదారుల డేటా ఇప్పుడు భారత్‌లోనే స్టోర్ అవుతుందని, చైనాస్ మాతృ సంస్థకు యాక్సెస్ లేదని భారత్ ప్రభుత్వం స్పష్టం చేసింది. నిషేధం ఎదుర్కొంటున్నప్పటికీ, నేక యాప్‌లు క్లోన్ వెర్షన్‌లు తెరపైకి వస్తున్నాయి. వాటిని పూర్తిగా బ్యాన్ చేయడం కష్టంగా మారుతోంది.



# రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు డౌన్

**ముంబై, ఫిబ్రవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరోరోజులుగా నష్టపోతున్నాయి. ఈ క్రమంలో దిగ్గజ హెవీ వెయిట్ స్టాక్





అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా మంగళవారం సెషన్లలో ఈ స్టాక్ రూ.1234.85 పాయింట్ల వద్ద ముగిసింది. బుధవారం నష్టాల్లోనే ప్రారంభమై, ఇంట్రాడేలో 3శాతానికిపైగా తగ్గి రూ.1193.35 వద్ద యేడాది కనిష్ట విలువను నమోదు చేసింది. కాగా బుధవారం ఒక్కరోజే ఏకంగా 72 లక్షలకు పైగా రిలయన్స్ షేర్లు చేతులు మారినట్లు తెలిసింది. ఎనర్జీ నుంచి టెలికం వరకు పలు రంగాల్లో విస్తరించిన ఈ దిగ్గజ కంపెనీ స్టాక్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రస్తుతం మాత్రం 2శాతానికి పైగా నష్టంతో రూ.1209 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ.16.36 లక్షల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1608.80 కాగా, కనిష్ట ధర రూ.1193.35 నమోదు అయ్యింది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ దాదాపు ఆరు శాతానికి పడిపోయింది. నెల రోజులు, ఆరు నెలలు, యేడాది వ్యవధిలో ఇలా పడిపోతూనే వస్తోంది. దీంతో ఈ స్టాక్‌లో పెట్టుబడి పెట్టిన వారు కూడా భారీగా నష్టపోతున్నారని నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.